నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®
TELUGU DAILY

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం





నేటిధాత్రి TELUGU DAILY

రిపోర్టర్లు కావలెను

గత "20 సంవత్సరముల" నుండి అత్యంత ప్రజాధరణ పొందుతున్న "నేటిధాత్రి" దినపత్రికలో పనిచేయుటకు

"ఆంధ్రప్రదేశ్" లోని అని జిల్లాలకు

"స్టాఫ్ రిపోర్టర్లు" మరియు "మండల రిపోర్టర్లు" కావలెను

ఆసక్తి కలిగిన వారు సంప్రదించవలసిన నెంబర్లు 9908658888 8297779999



ఆదివారం 28-07-2024 పేజీలు : 14 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 100 రూ॥ 6.00









# లక్ష మాఫీ నిజమే!నా?





## ప్రతి పక్షాల ఆరోపణలో వాస్తవముందా! అక్కడక్కడా సమస్యలు సహజం!

# రేవంత్ సర్కార్ లక్ష ఏకకాలం మాఫీ నిజంగా భేష్


చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888


- పదేళ్లలో జరగనిది ఇప్పుడు జరిగింది!
- గతంలో నాలుగు దఫాలలో మిత్తికే సగం పోయింది!
- రుణమాఫీలో ఒక అడుగు పడడం శుభపరిణామమం.
- నిజానికి లక్షలోపు రుణమున్న రైతులే ఎక్కువ.
- మెజారిటీ రైతులకు రుణ భారం తీరింది.
- ఆగష్టు 15 నాటికి పూర్తి మాఫీపై రైతులకు పెరిగిన నమ్మకం.
- ఒక్క దెబ్బతో కాంగ్రెస్ గ్రాఫ్ మళ్లీ పెరిగింది.
- కానే కాదు అన్నటు వంటి వాళ్ల నోరు మూయించినట్లైంది.
- మిగతా రుణమాఫీ పెద్ద కష్టం కాదు.
- రైతులకు కొత్త రుణాలకు ఇబ్బంది లేదు.
- ఏక కాలంలో రుణమాఫీ ఒక సంచలనం.
- గతంలో ఏ రాష్ట్రంలో జరగని రైతు సంక్షేమం.
- పార్టీ పెద్దల నుంచి ప్రశంసలు.

హైదరాబాద్,నేటిధాత్రి:

ఒక అపూర్వ ఘట్టం రాష్ట్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖితమైంది. రైతు రుణమాఫీకి ఒక అడుగు ముందుకు పడింది. ఏక కాలంలో పదానికి అర్థం చెప్పారు. ముందుగా ఒక లక్ష రుణం వున్న రైతులను విముక్తి చేశారు. ఆగష్టు 15 వరకు రెండు లక్షల వరకు రుణం వున్న రైతులను విముక్తి చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. అంతే కాకుండా గతంలో ఎప్పుడూ లేని విధంగా వ్యవసాయ రంగానికి ఏకంగా రూ.72వేల కోట్లు కేటాయించారు. ఇది దేశ చరిత్రలోనే ఒక పెద్ద కేటాయింపులు. పైగా ఏక కాలంలో రైతు రుణమాఫీ అన్నది కూడా చారిత్రత నిర్ణయం. ఎన్నికల సమయంలో చెప్పిన మాటను ఏడాదిలోగా పూర్తి చేయడం అన్నది కూడా గొప్ప విషయమే. ఎన్నికలు ముగిసిన వెంటనే అన్న మాట చెప్పినా, ప్రభుత్వానికి వెసులుబాటు ఎంతైనా అవసరం. అందుకే కాస్త ఆలస్యమైంది. అయినా రైతు రుణం తీరింది. వ్యవసాయం అంటేనే ప్రకృతితో జూదం అన్నారు పెద్దలు. ఆరుగాలం శ్రమించే రైతుకు సాగుకాలంలో ఏ ఒక్క రోజు ప్రకృతి సహకరించపోయినా పంట చేతికి రాదు. రైతు కష్టం కన్నీటి పాలు. అడుగడుగునా గుదిబండలు..ఎల్ల వేళలాల సుడిగుండాలు అన్నట్లు సాగుబాటు మొదలై రోజు నుంచి పంట చేతికొచ్చేదాకా నమ్మకం లేని వృత్తి సాగు. అలాంటి వ్యవసాయాన్ని నమ్ముకొని నాలుగు గింజలు పండించుకొని తినే రైతుకు ప్రతి క్షణం ఒక యుద్ధమే. ప్రతి నిమిషం ఒక నిర్వేదమే. ప్రతి అడుగు ఖర్చుతో సావాసమే. దుక్కి దున్నిన నాటి నుంచి సాగు ఖరీదు లెక్కేసుకుంటూ సొమ్ము ఖర్చు పెట్టుకోవాల్సిందే. లాభం మాట దేవుడెరుగు పెట్టుబడి కూడా చేతికి వస్తుందా? లేదా? అన్న దిగులుతోనే ఆరు నెలలు గడుపుతాడు. అందుకు అడుగడుగునా అప్పు చేస్తాడు. పంట ఎంత చేతికొస్తుందో కూడ తెలియకుండా భూమి నమ్ముకొని కలలు గంటుంటాడు. ఈ ఏడైనా పంట రాకపోతుందా? అన్న ఆశతో బతుకుతుంటాడు. ఈసారి పంటతోనైనా బాధలు తీరుతాయా? ఆశలు రెక్కలు కట్టుకుంటాడు. అందుకే నిరంతరం ఓడుతున్నా, భూమిని నమ్ముకొని గెలుస్తానని వ్యవసాయం చేస్తుంటాడు. పడి లేచిన కెరటం లాగా ప్రకృతిని కన్నెర్రను కూడా కన్నీళ్లలో దిగమింగుకుంటాడు.

### పంట చేతికి వచ్చినా, రాకపోయినా ప్రకృతిని నమ్ముకొని సాగు చేస్తుంటాడు.

ఆ నమ్మకంతోనే జీవితాంతం బతుకుతుంటాడు. తన భవిష్యత్తును మట్టిలోనే చూసుకుంటాడు. ఈ ప్రయాణంలో అప్పులు చేస్తాడు. పస్తులుంటాడు. పరుల ముందు పలుచనౌతుంటాడు. అయినా ఎవరినీ లెక్క చేయడు. భూమిని నమ్ముకోవడం వదిలేయడు. అప్పులెన్నైనా చేస్తాడు. నేల తల్లి సాక్షిగా తల తాకట్టు పెడుతుంటాడు. ఇదీ రైతు కథ. వ్యథ. కాని ఆ రైతుకు రుణం అంటే తల మీద పెద్ద భారం. ఆ భారం పంటల ద్వారా వస్తుందని పదే పదే విశ్వసిస్తుంటాడు. పంటలు పండించి అప్పులు తీర్చాలనుకుంటాడు. కాని సమయం సహకరించకపోయినా, ప్రకృతి సహాకారం అందకపోయినా, చెమట చుక్కలతో సాగు చేసైనా సరే నేను రైతును అని కష్టం చేస్తాడు. తన కష్టాలన్నీ దిగమింగుకొని పొలం చూసుకొని మురిసిపోతుంటాడు. అలాంటి రైతుకు మెడ మీద వెళాడుతున్న రుణ భారం దిగిపోతే ఎంతో సంతోషం. అదే ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం చేసింది. రైతు తల మీద బండెడు బారమైన రుణాని మాఫీ చేసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వారిని విముక్తి చేశారు. రైతు కళ్లలో ఆనందం చూస్తున్నారు. దశాబ్ద కాలంగా ఎదురుచూసిన తరుణం వచ్చి, బ్యాంకు రుణం తీరిన రైతు కళ్లలో ఆనందం అంతా ఇంతా కాదు. ఇంత కాలం రుణమెలా తీరేది అని కలత నిద్రలో కాలం గడిపిన రైతు,కంటి నిండా కునుకు తీసే రోజు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెచ్చారు. రుణమాఫీ చేసి వారి సంతోషం, ఆనందం రెండూ ఒకేసారి ఇచ్చారు. గత శాసన సభ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ రైతులకు ఏక కాలంలో 2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రజలుకు హామీ ఇచ్చారు. ఆ హామీ ఇప్పుడు నిలబెట్టుకున్నారు. రైతులను రుణవిముక్తి చేశారు.

### అయితే ఇంత పెద్ద కార్యక్రమంలో కొన్ని లోపాలుండొచ్చు.

సమస్యలు ఎదురుకావొచ్చు. ఏదైనా బ్యాంకు తిరకాసుల మూలంగా అక్కడక్కడ కొందరికి రుణమాఫీ జరగలేదన్న వార్తలు కూడ వస్తున్నాయి. అవి కూడా పూర్తయ్యే రోజు తప్పకుండా వస్తుంది. రైతు రుణమాఫీ జరిగిన రోజు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్వేగానికి గురయ్యారు. తన జీవితంలో ఇంత కంటే గొప్ప తరుణం మరొకటి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి గెలిపించిన రైతులను రుణ విముక్తి చేయడంలో



లక్షల వరకు చేస్తామని కూడా హామీ ఇచ్చింది. అది అక్షరాల రుజువైంది. కాని ప్రతిపక్షాలకు అర్థం కాని విషయమేమిటంటే ఏక కాలంలో రుణమాఫీ అంటే ఏమిటో తెలియకుండాపోయింది. తెలంగాణలో వున్న రైతులందరికీ రెండు లక్షల రూపాయల రుణం వుండదు. పది వేల నుంచి మొదలు, రెండు లక్షల వరకు వుంటుంది. అందులో మొదటి దఫాలో లక్ష రూపాయల వరకు రుణమాఫీ జరిగింది. అంటే లక్ష లోపు బ్యాంకు రుణం వున్న రైతులందరకీ ఏక కాలంలో రుణ మాఫీ జరిగింది. ఈ మాత్రం అర్థం కాని వాళ్లు రాజకీయాలు చేయడం వల్లనే ప్రజలు నష్టపోతున్నారు. ఏక కాలంలో రుణమాఫీ అంటే మొత్తం రైతులందరికీ అన్నదే కాదు, రుణం వున్న రైతులందరీకీ అన్నది అర్థం చేసుకోవాలి. ఇప్పుడు లక్ష రూపాయల అప్పు వున్న రైతులకు విడతల వారిగా రుణ మాఫీ జరిగితే అది ఏక కాలంలో జరిగినట్లు కాదు. కాని ఒకేసారి లక్ష రుణమాఫీ జరిగిన

## ముఖ్యమంత్రి రేవంత్ కు ప్రజల నుంచి ధన్యవాదాలు.

ఎంత సంతోషాన్ని చ్చిందన్నారు. అలాగే ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు కూడా తర్వలో పూర్తి చేస్తామన్న భరోసాని ప్రజలకు కల్పించారు. రైతు రుణమాఫీ జరిగింది. నిజానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏక కాలంలో రుణమాఫీ రూ. 2లక్షల వరకు పూర్తి చేస్తామని రైతులకు మాట ఇచ్చారు. అయితే ఏక కాలంలో ప్రభుత్వం రుణమాఫీ మాట తప్పిందన్న అర్థం లేని ఆరోపణలు చేస్తున్నారు. ప్రతిపక్షాలు ఇంకా రైతులను తప్పుదోవ పట్టించే కుట్రలు ఇంకా చేస్తూనే వున్నారు. నిజానికి పదేళ్లలో కేసిఆర్‌కు సాద్యం కాని రుణమాఫీ ఎలా రేవంత్‌రెడ్డికి ఎలా సాధ్యమైందన్న దానిని గురించి లోతైన విశ్లేషణలు చేయకుంగా, రుణమాఫీ మీద బిఆర్‌ఎస్ కోడి గుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం చేస్తోంది. దాంతో బిఆర్‌ఎస్ మరింత ప్రజల్లో పలుచనౌతోంది. ఎందుకంటే ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఏక కాలంలో రుణమాఫీ చేస్తామని ప్రకటించింది. అది కూడా రెండు తర్వాత అది ఏక కాలంలో అన్నది కూడా తెలియకపోవడం బిఆర్‌ఎస్ పార్టీ అవగాహన లేమికి నిదర్శనమని కాంగ్రెస్ విమర్శిస్తోంది.

### లక్ష రూపాయల రుణం వున్నవారికి పూర్తి స్థాయిలో రుణమాఫీ జరిగిందన్నది బీఆర్‌ఎస్ నాయకులు తెలుసుకోవాల్సిన విషయం.

అది పక్కన పెట్టి లేని పోని రాజకీయాలు చేద్దామనుకుంటే రైతుల చేత మరోసారి బిఆర్‌ఎస్ పార్టీ కర్రు కాల్చి వాత పెట్టించుకునే పరిస్థితే ఎదురౌతుంది. మొత్తం మీద రైతు విముక్తి పంద్రాగష్టులోపు పూర్తి కానున్నది. శాసన సభ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఎంతో ప్రధానమైనందే ఈ రుణమాఫీ. డిసెంబర్ 3న అధికారంలోకి



వస్తాం..రుణమాఫీ చేస్తామని ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి 84 సభల్లో చెప్పారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు నెలల్లోనే పార్లమెంటు ఎన్నికలు రావడం వల్ల రుణమాఫీ సాధ్యం కాలేదు. దాంతో పార్లమెంటు ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగష్టు 15 నాటికి ఖచ్చితంగా రుణమాఫీ చేసి తీరుతామని ప్రజలకు మరోసారి హామీ ఇచ్చారు. అప్పటి నుంచి బిఆర్‌ఎస్ రుణమాఫీ కాదన్నట్లు చెబుతూ వచ్చారు. కాని బిఆర్‌ఎస్ పదేళ్లలో చేయలేని పనిని ఖచ్చితంగా చేసి తీరాలని సిఎం. రేవంత్‌రెడ్డి బలంగాకోరుకున్నారు. అన్నట్లుగానే ఆగష్టు 15 వరకు పూర్తి చేస్తామన్న మాటకు కట్టుబడి తొలి విడత రుణమాఫికీ శ్రీకారం చుట్టారు. తెలంగాణలో సుమారు 40లక్షల మందికి పైగా లక్షలోపు రుణాలున్న రైతు కుటుంబాలున్నాయి. వారందరకీ ఏక కాలంలో రుణమాఫీ చేయడం అన్నది గొప్ప కార్యక్రమం. రైతులను రుణ విముక్తి చేయడం జరిగింది. దీన్ని కూడా రాజకీయం చేయాలని బిఆర్‌ఎస్ చూసింది. కాని కాంగ్రెస్ పార్టీ నుంచి వస్తున్న జడి వానను బిఆర్‌ఎస్ తట్టుకోలేకపోయింది. పదేళ్ల పాటు అదికారంలో వుండి రైతు రుణ మాఫీ చేయలేని వాళ్లకు మాట్లాడే అర్హత లేదని కాంగ్రెస్ ఎదురుదాడి ప్రారంభించింది.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

నేటి ధాత్రి ®
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY
నిఖార్సయిన వార్తల నిజరూపం

ఆదివారం 28-07-2024 పేజీలు : 14 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 20 సంచిక : 100 రూ|| 6.00

## మాట ఇస్తున్నా.. నాలుగేళ్లలో పూర్తి చేస్తాం

### పాతబస్తీ మెట్రో నిర్మాణాన్ని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది: రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,నేటిధాత్రి:**
పాతబస్తీ మెట్రో నిర్మాణాన్ని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పాత బస్తీలో మెట్రో నిర్మాణంపై ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ చేసిన వ్యాఖ్యలపై సీఎం మాట్లాడుతూ...పాతబస్తీ అంటే ఓల్డ్ సిటీ కాదని.. అది ఒరిజినల్ సిటీ అని పేర్కొన్నారు. జైపాల్ రెడ్డి కేంద్ర అర్బన్ డెవలప్‌మెంట్ మంత్రిగా వయబుల్ గ్యాప్ ఫండ్ తీసుకువచ్చి హైదరాబాద్ మెట్రో నిర్మాణానికి కృషి చేశారని తెలిపారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఓల్డ్ సిటీకి మెట్రో రైల్ అందుబాటులోకి తీసుకురాలేదన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పాతబస్తీ మెట్రోకు శంఖుస్థాపన చేశామన్నారు. రెండో దశలో

7 లో

# బడ్జెట్‌పై అసెంబ్లీలో వాడివేడి చర్చ





- పదేళ్లలతో దోపిడీ చేయని రంగం లేదు
- గొర్రెల స్కాం, కేసీఆర్ కిట్లు, బతుకమ్మ చీరల్లో స్కాం
- గొర్రెల పంపిణీ పథకంలో రూ.700 కోట్ల అవినీతి
- అబద్దాలతో సభను ఇంకా తప్పుదోవ పట్టించలేరు

## అవినీతికి పరాకాష్టగా కేసీఆర్ పాలన

### అసెంబ్లీలో ఘాటుగా సమాధానం ఇచ్చిన సీఎం రేవంత్

**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్‌పై రసవత్తర చర్చ నడిచింది. అధికార, విపక్ష సభ్యుల మధ్య పరస్పర ఆరోపణలు, విమర్శలు చోటుచేసుకున్నాయి. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు మొదలు.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాలసీల్లో జరిగిన అవకతవకలపై చర్చ వాడీవేడీగా జరిగింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు ఒకవైపు.. సీఎం, మంత్రులు ఒకవైపు సవాళ్లు, ప్రతిసవాళ్లు, వివరణలతో సభ దద్దరిల్లింది. బడ్జెట్‌పై చర్చ ప్రారంభమైన తరువాత అధికార పక్షం నుంచి ముఖ్యమంత్రి, మంత్రులు తమ ప్రభుత్వ ఘనతను వివరిస్తుండగా.. విపక్షం నుంచి హరీష్ రావు తనదైన శైలిలో ప్రభుత్వంలోని లోపాలను, తప్పుల ను ఎత్తి చూపారు. సభలో బడ్జెట్‌పై ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రసంగిస్తూ.. గత పదేళ్లలో రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారన్నారు. ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేని పరిస్థితికి తెచ్చారన్నారు. అస్తవ్యస్థంగా ఉన్న ఆర్థిక వ్యవస్థను ఇప్పుడిప్పుడే దారికి తెస్తున్నామని అన్నారు. రాష్ట్రాన్ని బాగు చేసే బడ్జెట్‌ను ప్రవేశపెట్టామని.. బీఆర్ఎస్ నేతలకు కంటగింపుగా ఉంద న్నారు. తమలాగా వివిధ మార్గాల్లో నిధులు మళ్లించడం లేదని

6 లో

## గత పదేళ్లలో రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారు



- హరీష్ రావు వ్యాఖ్యలకు ఘాటుగా స్పందన
- అడుగడుగునా తిప్పికొట్టిన అమాత్యులు
- కేసీఆర్ వచ్చివుంటే సాక్ష్యాలతో సమాధానం ఇచ్చేవారు

6 లో

- హరీష్ రావుకు డిప్యూటీ సీఎం భట్టి గట్టిగా కౌంటర్



భట్టి బడ్జెట్ ఒక రాజకీయ ప్రసంగం

- ఆదాయాం చూపకుండా కేటాయింపులు
- ఎక్సైజ్ ఆదాయం గతం కన్నా మిన్నగా చూపారు

## ఆధారాలు చూపించండి

- అభూత కల్పనలతో మసిపూసి మారేడుగాయ
- బడ్జెట్ ప్రసంగంలో హరీష్ రావు విమర్శలు

6 లో

**హైదరాబాద్,నేటిధాత్రి:**
మల్లు భట్టివిక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఒక రాజకీయ ప్రసంగంలా ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. ఆదాయాం చూపకుండా కేటాయింపులు చేశారు. ఎక్సైజ్ ఆదాయం గతం కన్నా

## బీఆర్ఎస్ హయాంలో 5వేల మందికి డబుల్ పెన్షన్లు

### ఆధారాలతో బయటపెడతానన్న మంత్రి సీతక్క



**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణ అసెంబ్లీలో మాటల యుద్ధం నడిచింది. బడ్జెట్ పై ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఇందుకు ధీటుగా ప్రభుత్వంలోని ఎమ్మెల్యేలు, మంత్రులు అంతే ధీటుగా సమాధానమిచ్చారు. ఈ క్రమంలోనే మంత్రి సీతక్క బీఆర్ఎస్ హయాంలో ఎన్నో అవినీతి అక్రమాలు జరిగాయని వాటన్నిటిని సరిచేస్తూ వస్తున్నామని చెప్పారు. పించన్ల విషయంలో ఎన్నో అవకతవకలు జరిగాయని తెలిపారు. 5 వేల మందికి డబుల్ పెన్షన్లు ఇచ్చారని చెప్పారు. అలాంటి వారి జాబితాను కూడా ప్రకటిస్తామని అన్నారు. ఆనాడు దివాళా తీయించి, అక్రమాలు చేసిన వారు ఇప్పుడు మాట్లాడుతున్న తీరు దారుణం అంటూ విమర్శలు గుప్పించారు. ఈ వ్యాఖ్యలకు హరీశ్ రావు స్పందిస్తూ తాము సరిగ్గా

7 లో



## దళిత ముఖ్యమంత్రి హామీ ఏమయ్యింది

- చీల్చి చెండాడుతానన్న ఆయన ఎక్కడ
- హరీష్ రావుకు కోమటిరెడ్డి కౌంటర్

7 లో

**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్ పై చర్చ సందర్భంగా కాంగ్రెస్ , బీఆర్ఎస్ నేతల మధ్య మాటలయుద్ధం నడుస్తోంది. మంత్రి కోమటిరెడ్డి, మాజీ మంత్రి హరీశ్

## రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రతాపం చూసి.. కాళోజీ నా గొడవ ఎంత ఘోషించిందో : హరీశ్‌రావు



**హైదరాబాద్ ,నేటిధాత్రి:**
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రతాపం చూసి పాపం కాళోజీ ఆత్మ ఎంత తల్లడిల్లిందో.. నా గొడవ ఎంత ఘోషించిందో అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. శాసనసభలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా

### అధ్యక్షా ఆయనకు హాఫ్ నాలెడ్జ్

#### మంత్రి కోమటిరెడ్డిపై హరీశ్ రావు ఫైర్

**హైదరాబాద్,నేటిధాత్రి:**
మంత్రి కోమటిరెడ్డి హాఫ్ నాలెడ్జ్‌తో మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. గతంలో డబ్బులిచ్చి టీపీసీసీ తెచ్చుకున్నారని అనలేదా అని ప్రశ్నించారు. బస్సులు సరిపోక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. బస్సులు లేని

6 లో

## విమర్శలో నిజం లేదు

- వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.2లక్షల కోట్లు
- బడ్జెట్‌లో అన్ని రంగాలకు ప్రాధాన్యం
- తెలంగాణకు కేటాయింపులు లేవనడం అసంబద్ధం
- ఆదాయ,వ్యవయాలకు పొంతనలేని తెలంగాణ బడ్జెట్
- నీతి యాఓగ్ భేటీకి వెళ్లకపోవడం రేవంత్ తప్పు
- మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్



**కరీంనగర్,నేటిధాత్రి:**
కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు కేటాయింపులు లేవన్న విమర్శలో నిజం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. మహిళలు, యువత, రైతు బడ్జెట్ అని అన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.రెండు లక్షల కోట్లు, యూత్ ఎంప్లాయిమెంట్, స్కిల్ డెవలప్‌మెంట్ కోసం లక్షా నలభైఎనిమిది వేల కోట్లు, మహిళల అభివృద్ధికి మూడు కోట్లు, గ్రామీణ అభివృద్ధి కోసం రెండు లక్షల ఆరవై ఆరువేల కోట్లు కేంద్ర బడ్జెట్లో కేటాయించినట్లు తెలిపారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు కేటాయింపులు జరిగాయన్నారు. రాబోయే ఐదేళ్లలో 20లక్షల మంది యువతీయువకులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని బడ్జెట్‌లో స్పష్టం చేసింది. ఉన్నత విద్యను చదివే విద్యార్థులు పది లక్షల వరకు రుణసహాయాన్ని అందించనుందన్నారు. మూడు కోట్ల మహిళా బడ్జెట్లో లక్షల మంది తెలంగాణ మహిళల కు ఉపాధి కలిగే అవకాశం ఉందన్నారు. 20లక్షల వరకు గల ముద్ర రుణాలు తెలంగాణ రాష్ట్రానికి కూడా వర్తిస్థాయన్నారు. ప్రధానమంత్రి అవాస్ యోజన కింద గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో నిర్మించే మూడు కోట్ల ఇళ్లలో తెలంగాణకు లక్షల ఇళ్లు వస్తాయని ఆయన తెలిపారు. కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర బడ్జెట్, కాంగ్రెస్ 6 గ్యారంటీలు గాడిద గుడ్డు అని ఎద్దేవా చేశారు. 6 గ్యారంటీలను అమలు చేయలేక కేంద్రాన్ని బద్నాం చేసేందుకు కుట్ర చేస్తోందన్నారు. నీతి ఆయోగ్ సమావేశానికి సీఎం రేవంత్‌రెడ్డి దుమ్మా కొట్టడం దుర్మార్గమన్నారు. కేసీఆర్ బాటలోనే రేవంత్‌రెడ్డి నడస్తున్నట్లుంది. సీఎం తీరు తెలంగాణకు పెద్ద నష్టం. భారత్‌ను నంబర్ వన్‌గా తీర్చిదిద్దడం, కేంద్ర రాష్ట్ర

6 లో



## నగర మౌలిక సదుపాయాలకు రూ.10 వేల కోట్లు

### నగరానికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేసిందేమిటి : మంత్రి పొన్నం ప్రభాకర్

7 లో



## భద్రాచలం వద్ద గోదావరి ఉధృతి

### రెండో ప్రమాద హెచ్చరిక జారీ

7 లో

## రేవంత్ పాలనలో 500 హత్యలు.. 1800 రేప్‌లు..

### కాంగ్రెస్ సర్కార్‌పై నిప్పులు చెరిగిన హరీశ్‌రావు

**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణలో లా అండ్ ఆర్డర్ ఘోరంగా దెబ్బతిన్నదని కాంగ్రెస్ సర్కార్‌పై మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. రేవంత్ పాలనలో ఈ 8 నెలల కాలంలో హత్యలు, అత్యాచారాలు పెరిగిపోయాయని మండిపడ్డారు. శాసనసభలో బడ్జెట్‌పై సాధారణ చర్చ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 8 నెలల్లో

7 లో

## టీజీ ఎడ్‌సెట్, టీజీ పీఈసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల



**హైదరాబాద్ ,నేటిధాత్రి:**
టీజీ ఎడ్‌సెట్, టీజీ పీఈసెట్ కౌన్సెలింగ్‌కు సంబంధించి ఉన్నత విద్యామండలి షెడ్యూల్ విడుదల చేసింది. టీజీ ఎడ్‌సెట్ ద్వారా బీఈడీ కాలేజీల్లో, పీఈసెట్ ద్వారా ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీల్లో ప్రవేశాలు కల్పించనున్నారు. ఎడ్‌సెట్, పీఈసెట్ కోర్సుల్లో ప్రవేశాలకు ఈ నెల 31 నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది.

### ఎడ్‌సెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్..

అర్హులైన అభ్యర్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిమిత్తం ఆగస్టు 8వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఈ తేదీల్లోనే అభ్యర్థుల సర్టిఫికెట్లను వెరిఫికేషన్

6 లో

నేటిధాత్రి

జిల్లాల అనుబంధం

28-07-2024 ఆదివారం

# హజ్రత్ సయ్యద్ ఉమర్ షావలి ఉత్సవాలకు ఏర్పాట్లు

## దర్గా కమిటీ చైర్మన్ మహమూద్

**జమ్మికుంట, నేటిధాత్రి :**
జమ్మికుంట మండల ప్రజలకు మడిపల్లి లోని హజ్రత్ సయ్యద్ ఉమర్ షావలి దర్గా కమిటీ చైర్మన్ మహమూద్ దర్గా నందు గంధం,ఉర్స్ ఉత్సవాలు 3 రోజుల పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. 28.7.2024 రోజున గుసుల్ షరీఫ్ మరియు గౌసేఆదం దస్తగిరి జెండా ఆవిష్కరణ 29.7.2024 రోజున గంధం 30.7.2024 రోజున దీపారాధన మరియు ఉర్సు ఉత్సవాలు జరుగును కావున భక్తులందరూ పాల్గొని ఉత్సవాలను



విజయవంతం చేయాలని దర్గా కమిటీ చైర్మన్ మహమూద్ తెలిపారు.

# 5 సంవత్సరాలకు ఒక్కసారి వచ్చే విధంగా రిజర్వేషన్లు ఖరారు చేయాలి

## - పుర్ర ప్రభాకర్...

**కొల్చారం (మెదక్), నేటిధాత్రి :** రాష్ట్ర ముఖ్యమంత్రికి ఎమ్మార్పీఎస్ తరఫున ఒకటే గుర్తు చేస్తున్నాం, రాష్ట్రవ్యాప్తంగా స్థానిక ఎన్నికలపై దృష్టి సాధించారు దినికి మేము వర్షం వ్యక్తం చేస్తున్నాం, గత రిజర్వేషన్లు కాకుండా భారత రాజ్యాంగం పరంగా మన దేశం ప్రజాస్వామ్య దేశం రాజ్యాంగంలో ప్రతి 5 సంవత్సరాలకు ఒక్కసారి రిజర్వేషన్లు మార్పు ఉంటుంది. కానీ ప్రత్యేకంగా మన రాష్ట్రంలో ఒక్కరకం కాకుండా 10 సంవత్సరాలు ఒక రిజర్వేషన్లు ఉంచడం కొనసాగించడంపై సరికాదని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్ అన్నారు. కొన్ని గ్రామాల్లో పూర్తిగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఓసీలకు, కూడా అందని రిజర్వేషన్లు ఉన్నాయి. అందుకని ప్రతి 5 సంవత్సరాలకు ఒక్కసారి రిజర్వేషన్ల మార్పు కచ్చితంగా ఉండాల్సిందే జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ల మార్పు ఎంతైనా అవసరం, పాత విధానం కొనసాగకుండా, చూడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కోరుతున్నామన్నారు.



లేనియెడల ఎమ్మార్పీఎస్ తరపున అందుకోసం ఉద్యమించక తప్పదని గుర్తు చేస్తున్నామన్నారు.

# కుండపోతగా కురుస్తున్న వర్షాలు

## పొంగిపొర్లుతున్న వాగులు వంకలు

**జైపూర్, నేటిధాత్రి:**
జైపూర్ మండలంలో పలు గ్రామాలలో కుండపోతగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. శుక్రవారం రాత్రి నుండి శనివారం ఉదయం వరకు కురిసిన భారీ వర్షంతో కిష్టాపూర్ కుందారం మధ్యగల పెద్దవాగు పొంగిపొర్లింది. ఈ కారణంగా కుందారం మీదుగా కిష్టాపూర్ ,వేలాల ,పౌనూర్, గోపాల్ పూర్, శివారం గ్రామాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.వాగు ఉధృతి తగ్గేవరకు వాగుకి ఇరువైపులా వాహనాలతో సహా ప్రయాణికులు నిలిచిపోయారు. జిల్లా కేంద్రానికి, మండల కేంద్రానికి ,కుందారం బ్యాంకు వెళ్లడానికి ప్రధాన రహదారి ఇది ఒక్కటే కావడంతో వాగును తప్పనిసరి ప్రయాణికులు దాటి వెళ్ళాలి. హై లెవెల్



వంతెన నిర్మాణం చేపట్టాలని పలు గ్రామాల ప్రయాణికులు కోరినారు.
ఈ సందర్భంగా శివారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పెద్దవాగు దగ్గర ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యను చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ దృష్టికి తీసుకెళ్లి మొదటి ప్రాధాన్యతలో హై లెవెల్ వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేసేలా కృషి చేస్తామన్నారు.

# ఎస్ఐ ఆర్. అశోక్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**గణపురం, నేటిధాత్రి :**
గణపురం మండల కేంద్రంలో ఇటీవలే నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన రేఖ అశోక్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసిన కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు పోషల మహేష్ గౌడ్ గణపురం గ్రామ మాజీ అధ్యక్షులు దూడపాక దుర్గయ్య.

# మృతి చెందిన స్నేహితుడు కుటుంబానికి ఆర్థిక సహాయం

**భూపాలపల్లి, నేటిధాత్రి :**
రేగొండ మండల పరిధిలో ఇటీవల ఈ కాలంలో కోలేపాక సంపత్( 35)వృత్తి రీత్యా ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్న అతడి ఆరోగ్య పరిస్థితి బాలేదు.గత కొద్ది రోజులుగా ఊపిరితిత్తుల వ్యాధి (శ్వాసకోశ సంబంధిత వ్యాధితో) బాధపడుతూ ఇటీవలి కాలంలో మరణించారు. మృతుడు సంపత్ 2006- 2008 సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల పరకాలలో చదువుకున్నారు. అతడి మరణ వార్త విన్న తమ మిత్రులు 2006- 2008 ప్రభుత్వ జూనియర్ కళాశాల( ఆర్ట్స్ గ్రూప్) లోని 25 మంది మిత్రులు కలిసి మృతుడు సంపత్ కుటుంబానికి 18 వేల రూపాయల



ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మాతో కలిసి చదువుకున్న మిత్రుడు సంపత్ మరణం మమ్మల్ని ఎంతగానో బాధింప చేసిందని రామంచ కిషోర్,విజయ్,వెంకటేష్, అశోక్,తిరుపతి,జీవన్, వినయ్,శ్రావణ్,రాజేష్, నాగరాజ్,అభిలాష్, చందు,భాస్కర్, గంగాధర్,రాజేష్,సుమన్,శేఖర్,మహేష్, అనిల్,ప్రకాష్,అక్రమ్,మరియు ఇతర మిత్రులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతుడు కుటుంబానికి ఆసరాగా ఉంటాము అని తెలియజేశారు.

# నవత విద్యాలయంలో ఘనంగా పోచమ్మ బోనాల పండుగ

**చందుర్తి, నేటిధాత్రి:**
చందుర్తి మండల కేంద్రంలోని నవత ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు శనివారం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు బోనాలు వండి అమ్మవారి వేషాధారణలో బోనాలను ఊరేగింపుగా తీసుకొని పోచమ్మ ఆలయంలో అమ్మవారికి సమర్పించారు. పోచమ్మ బోనాల సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, పోతరాజుల విన్యాసాలు చూపర్లను ఆకట్టుకున్నాయి. పాఠశాలల్లో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం



ద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలు, పండగలు వాటి విశిష్టతల పట్ల విద్యార్థిని విద్యార్థులకు చిన్ననాటి నుండే అవగాహన కలుగుతుందని పాఠశాల కరస్పాండెంట్ పత్తిపాక నాగరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# పాకాల సరస్సులో 25 అడుగులకు చేరిన నీటిమట్టం



**నర్సంపేట, నేటిధాత్రి :**
ఆసియా ఖండంలోనే పేరు ప్రఖ్యాతగాంచిన పాకాల సరస్సు వరంగల్ జిల్లా ఖానాపురం మండలంలో ఉన్నది. గత పది రోజులు కురుస్తున్న వర్షాల వలన పాకాల సరస్సులోకి పలు ప్రాంతాల నుండి వరద నీరు చేయడంతో సరస్సు నీటిమట్టం 25 అడుగులకు చేరుకున్నది.

# రాష్ట్ర బడ్జెట్లో మైనార్టీలకు 3300 కోట్లు కేటాయించడం హర్షణీయం

## మాజీ మండల కో ఆప్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు రాజ్ మహమ్మద్.

**చిట్యాల, నేటిధాత్రి :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ము 2024 2025 సంవత్సరానికి ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ జన రంజకంగా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసి ఉపయోగపడే విధంగా ఉందనిమాజీ రాష్ట్ర మండల కో ఆప్షన్ ఫోరం అధ్యక్షులు మహమ్మద్ రాజ్ మహమ్మద్ శనివారం రోజున చిట్యాల మండల కేంద్రంలో తెలియజేశారు, కేంద్రంలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి మొండి చేయి చూపెట్టినప్పటికీ సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయుటకు 2 91 191 కోట్ల బడ్జెట్ను ప్రవేశపెట్టి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను అందరికీ అందే విధంగా అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తెలియజేశారు ముఖ్యంగా మైనార్టీ వర్గాల ప్రజలకు గత ప్రభుత్వం లో ప్రకటన వరకే సంక్షేమ పథకాలు పెట్టి అమలు పరచలేదు కానీ ఈ బడ్జెట్లో 3300 కోట్లు మైనారిటీ సంక్షేమ పథకానికి కేటాయించడం మైనార్టీ వర్గాల ప్రజలు సంతోషం వెలిబుస్తున్నారని తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఐటీ శాఖ మాత్యులు శ్రీధర్ బాబు కి భూపాలపల్లి



నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావుకి మైనార్టీ సమాజం తరపున జనరంజకంగా ఉన్న బడ్జెట్ ని ప్రవేశపెట్టినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అధిక వడ్డీలకు అప్పులు ఇచ్చిన వ్యక్తి పై కేసు నమోదు

## సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి

**సిరిసిల్ల, (నేటిధాత్రి):**
ఇంటి పత్రాలు, ఖాళీ బాండ్ పేపర్స్ తాకట్టు పెట్టుకొని అధిక వడ్డీలకు అప్పులు ఇచ్చి వారి ఆస్తులు అక్రమంగా స్వాధీన పర్చుకుంటున్న వ్యక్తిపై కేసు నమోదు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ..సిరిసిల్ల పట్టణం నెహ్రూ నగర్ కి చెందిన దుబాల మొండయ్య అనే వ్యక్తి అవసరం ఉన్న వారికి అధిక వడ్డీలతో అప్పులు ఇచ్చి వారి వద్ద ఖాళీ బాండ్ పేపర్ల పైన వారియొక్క ,ఇంటి పత్రాలను తాకట్టు పెట్టుకొని అట్టి అప్పులు కట్టని యెడల వారి యొక్క ఆస్తులను స్వాదీనపర్చుకొవడం లేదా ఇచ్చిన మొత్తం కన్నా ఎక్కువ విలువ గల ఆస్తులు తన పేరు మీద కానీ ఇతరులకు అమ్మినట్టు రిజిస్ట్రేషన్ చేసుకుట్టు అమాయకపు ప్రజలను మోసం చేస్తున్నా దుబాల మొండయ్య అనే పిర్యాదులు వస్తున్న నేపథ్యంలో శనివారము సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్టు సిరిసిల్ల డిఎస్పీ తెలిపారు. దుబాల మొండయ్య చేతిలో మోసపోయిన బాధితులు చాలా



వరకు ఉన్నారని,అట్టి బాధితులు సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిఎస్పీ తెలిపారు.

# 30న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి



**నర్సంపేట, నేటిధాత్రి :**
గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని ఈనెల 30న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య కార్మికుల పిలుపునిచ్చారు.
నర్సంపేట మండలంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకుడు కుమ్మరి రాజు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన చాగంటి వెంకటయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు అనేక సంవత్సరాలుగా వివిధ పంచాయతీలలో పనిచేస్తూ కనీస వేతనం, ఉద్యోగ భద్రత, పర్మినెంట్, పీఎఫ్ఈఎస్ సౌకర్యాలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వం జీవో నెంబర్ 51 మల్టీ పర్పస్ వర్కర్ విధానం తీసుకొచ్చి కట్టు బానిసలుగా సమయపాలన లేకుండా ఉదయం నుండి రాత్రి వరకు వెట్టి చాకిరి చేయిస్తూ ఇబ్బందుల పాలు చేస్తున్నారని ఆరోపించారు.

**మండల నూతన కమిటీ ఎన్నిక....**

మండల అధ్యక్షులుగా కుమ్మరి రాజు, ఉపాధ్యక్షులు వేల్పుల రవి,దౌడు పద్మ, ప్రధాన కార్యదర్శి బోళ్ల పరుశరాములు, సహాయ కార్యదర్శి చెలువేరు రాధా, ప్రచార కార్యదర్శి పామూరు రవి, కోశాధికారి కుమ్మరి కుంట్ల సదానందం,కమిటీ సభ్యులు మేకల రాజు, బానోతు శంకర్, చిన్నపెల్లి లత, గజ్జి రామారావు, అమ్మదాల రాంబాబు, గర్వందుల రఘులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటయ్య ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సౌరబ్, రాజు, దార్ల రాము, కుమ్మరి పెద్దరాజు, బానోతు రాజేందర్, చిన్నపెల్లి లత తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో పండ్లు, బ్రెడ్ పంపిణీ

**భద్రాచలం, నేటిధాత్రి :**
స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు రోటరీ క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో రోటరీ మండేటరీ ప్రోగ్రాం సందర్భంగా రోటరీ క్లబ్ భద్రాచలం అధ్యక్షుడు దార బాలాజీ రావు అధ్యక్షతన ప్రోగ్రాం చైర్మన్ డా ముదిగొండ రామకృష్ణ ఆధ్వర్యంలో 100 మంది గర్భిణీ స్త్రీలకు మరియు బాలింతలకు పండ్లు మరియు బ్రెడ్ పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యమంలో లో సెక్రటరీ విద్యాసాగర్,కోశాధికారి శ్రీనివాస్, ప్రెసిడెంట్ ఎలెక్ట్ పలివెల రవికుమార్,




పాస్ట్ ప్రెసిడెంట్స్ పి.శ్రీ మహాలక్ష్మీ, యశోద రాంబాబు,రఫీ, మధు,జకరయ్య, నాగేశ్వరరావు మునికేసవ్,సభ్యులు వైస్ ప్రెసిడెంట్ అజీమ్, విక్టోరియా,రాజశేఖర్, చలపతి, పాషా,ప్రసన్నకుమార్, సీతారామ రెడ్డి, సాంబశివరావు,శేషుకుమార్, రామకృష్ణ, వెంకటేశ్వరరావు,బాలు మహేంద్ర, మల్లికార్జునరావు,డా సంతోష్ మరియు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేటలో అటకెక్కిన పారిశుద్ధ్యం పనులు

## నిమ్మకు నీరెత్తినట్లుగా ప్రజలకు మౌలిక వసతులు కల్పించని అధికారులు.





**నర్సంపేట (టౌన్), నేటిధాత్రి :** నర్సంపేట పట్టణంలో పారిశుద్ధ్యం అటుకెక్కింది.గత పది రోజులుగా కురుస్తున్న వర్షాలకు మదన్నపేటరోడ్డు బురదమ యంగా మారింది. పట్టణ పోలీస్ స్టేషన్ ఎదురు నుండి ఆ రోడ్డు గుండా నల్లబెల్లి మండలానికి ప్రధాన రహదారి కావడంతో నిత్యం పల్లెల నుండి ప్రజలు వారి అవసరాల కోసం వస్తుంటారు. పట్టణంలో రోడ్లు అందంగా ఉంటాయ నుకున్న గ్రామాల ప్రజలకు వారి గ్రామాల అంతర్గత మట్టి రోడ్లోనూ తలపించే విధంగా బురదమయంగా మారిపో యింది. ఇప్పుడు ఆ రోడ్డు ఆకారం మారి వరి నాటు వేయడ నికి సిద్ధంగా ఉన్న పొలంగా మారిపోయిందని 13వ వార్డుకు చెంది న భాజపా నాయకుడు బాల్నే జగన్ ఆరోపించారు. ఈ రోడ్డుపై రాత్రి సమయంలో ప్రయాణం చేస్తున్న క్రమంలో సుమారు 10 మంది ప్రయాణికులు ప్రమాదానికి గురయ్యారని తెలిపా రు. అలాగే అదే 13వ వార్డ్‌లో దోమలు, పందులు, కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని ఆరోపించారు. నల్లాల ద్వారా కలుషిత వాటర్ రావడం ద్వారా అవి త్రాగిన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు.ఈ వర్ష కాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మున్సిపాలిటీ అధికారులు, కౌన్సిలర్ ప్రత్యేక చరచూపి సమస్యలను పరిష్కరించాలని జగన్ కోరారు.

# డిగ్రీ కాలేజిలో సాహిత్య అకాడమీ సదస్సు

**లక్షెట్టిపేట (మంచిర్యాల) నేటిధాత్రి:**
ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం సాహిత్య అకాడమీ, కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యలో పాట సామాజిక చైతన్యం సాహిత్య సదస్సుఘనంగా జరిగింది. ఇందులో సాహిత్య అకాడెమీ తెలుగు భాష సలహా దారులు ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎస్. రఘు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాహిత్య అకాడమీ గ్రామీణ ప్రాంతంలో సాహిత్యాన్ని వ్యాప్తి చేయడం పరిరక్షించడం ద్వారా సమాజంలో మానవ విలువలను కాపాడే బాధ్యత చేపట్టిందని తెలిపారు. ప్రముఖ సాహిత్య కారులు గాజోజు నాగభూషణం, గోపగాని రవీందర్, శైలజలు పాల్గొని పాట సమాజంపై సాహిత్యంపై వేసిన ప్రభావాన్ని విద్యార్థులకు వివరించారు. పాటలు కదిలించే చైతన్య సొంతమని పేర్కొన్నారు తెలంగాణ ఉ




ద్యమానికి పాట ఊపిరి ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సభాధ్యక్షులు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా మాట్లాడుతూ లక్షెట్టిపేట నేలపై సాహితీ చైతన్యం ఎక్కువగా ఉంటుందని పాట ప్రజా జీవనంలో పెనవేసుకున్న బలమైన ప్రక్రియ అని పేర్కొన్నారు. ఉత్తమ పాటలు రాయడం పాడటం ద్వారా విద్యార్థులూ ఉపాధి అవకాశాలు పొందవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ గంగయ్య తెలుగు విభాగం అధ్యక్షురాలు డా గౌలి శ్రీలత కో ఆర్డినేటర్ డా. తన్నీరు సురేష్, అధ్యాపకుల డా హరీష్, కుమార స్వామి, శ్రీనివాస్, సంధ్యారాణి, కవిత ,వినయ్, ఇందు బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రోమార్ ఫర్టిలైజరు షాపును ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

**వనపర్తి, నేటిధాత్రి :**
రైతులు ఆధునిక పద్ధతులలో లాభసాటి సేద్యంచ్చేసేందుకు ప్రతి రైతుకూ వ్యవసాయ విస్తీర్ణాధికారి సూచనలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం ఉదయం వనపర్తి పట్టణంలోని పాత మార్కెట్ గంజిలో గ్రోమోర్ ఫర్టీలైజర్ షాపును జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ రెడ్డితో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు స్టాకును పరిశీలించారు. అప్పుడే ఎరువులు కొనుగోలు చేయడానికి వచ్చిన పానగల్ మండలం కొత్తపేట గ్రామ రైతులతో కలెక్టర్ మాట్లాడారు. ఎంత పొలం ఉంది, ఏ పంట వేస్తున్నారు, ఏ రకమైన మందులు వాడుతున్నారు, ఎకరాకు ఎంత మోతాదులో రసాయనిక ఎరువులు వాడుతున్నారు అని రైతుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అందుకు సమాధానాలను ఇచ్చిన రైతులకు ఇవన్నీ మీకు ఎవరు



చెప్పారు? మీ వ్యవసాయ విస్తీర్ణాధికారి మీకు సలహాలు సూచనలు ఇచ్చారా? అని ప్రశ్నించారు. ప్రతి క్లస్టర్లో వ్యవసాయ విస్తీర్ణాధికారు లు రైతులకు అందుబాటులో ఉండి సలహాలు సూచనలు చేయాలని, ఇదే విషయమై మండల వ్యవసాయ అధికారులు మండల స్థాయి సమావేశాలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం షాపుల్లో ఎరువుల నిల్వలు, రిజిస్టర్ పరిశీలించారు. రిజిస్టర్ లో ఉన్న నిల్వలు ఈ పాస్ యాప్‌లో ఉన్న నిల్వలతో సరిపోల్చి చూశారు. అనంతరం పానగల్ మండలం అన్నారం గ్రామం చేరుకొని ఎక్కడ రైతులతో వ్యవసాయ విస్తీర్ణాధీకారి క్రాప్ బుకింగ్ చేస్తున్న ప్రక్రియను పరిశీలించారు. బాలయ్య రైతు తన 4 ఎకరాల పొలంలో వరి సాగుచేయడాన్ని క్రాప్ బుకింగ్ విధానాన్ని పరిశీలించారు.

# ప్రైవేటీకరణ వల్ల సింగరేణి మనుగడకు ప్రమాదం

- ఓసి త్రీ సిమ్2 ప్రైవేటు పరం చేస్తే ఊరుకోం
- ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి రమేష్

**భూపాలపల్లి, నేటిధాత్రి :**
భూపాలపల్లి ఏరియాలోని కేటీకే ఓసి త్రీ యూజి 2 సీం ప్రైవేటీకరణ చేయడంతో సింగరేణి మనుగడకు ప్రమాదం పొంచి ఉందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్ అన్నారు. శనివారం భూపాలపల్లి ఏరియాలోని కేటీకే ఓ సి త్రీ యూజి గనిలోని 2 సీం ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ కేటికే ఓసి త్రీ యూజీ గనిలో అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మధుగాని.విజేందర్ అధ్యక్షతన జరిగిన గేట్ మీటింగ్లో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఏరియా బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల.రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్రాంచి కార్యదర్శి మాట్లాడుతూ కేటీకే ఓసి 3 యూజి గనిలోని 2 సీం ప్రైవేటీకరణ చేయడాన్ని కార్మిక వర్గం వ్యతిరేకించాలని కోరారు,2సీం ప్రైవేట్ సంస్థకు ఇచ్చుటకై అప్రూవల్ నోట్ కొత్తగూడెం కార్పోరేట్ ఆఫీస్ లో సిద్ధంగా ఉన్నదని దీనివల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోవడం జరుగుతుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు నష్టం వాటిల్లేలాగా ప్రైవేటీకరణ చేస్తున్న తరుణంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో పోరాటాలు జరుగుతున్న కూడా వాటిని పట్టించుకోకుండా సింగరేణి యాజమాన్యం 2సీం ప్రైవేట్ పరంచేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రైవేట్ పరం



నిర్ణయాల వల్ల కార్మికులకు, సింగరేణి సంస్థకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉన్నదన్నారు.కావునా దీన్ని విరమించుకోకపోతే సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాటాలు మరింత ఉధృతం చేయడం జరుగుతుందని రమేష్ హెచ్చరించారు .జరుగుతుందని, కావున ప్రైవేటీకరణ నిర్ణయాన్ని రద్దు చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం గని మేనేజర్ శ్రీ.భాను ప్రసాద్‌కు మెమోరండం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ సుధాకర్ రెడ్డి, బ్రాంచ్ కమిటీ సభ్యులు పి.శ్రీనివాస్,పిట్ కార్యదర్శి ఎల్.శంకర్,పిట్ కమిటీ గౌరవ అధ్యక్షులు సంగే. శ్రీనివాస్,మైన్స్ కమిటీ సభ్యులు,సేఫ్టీ కమిటీ సభ్యులు,టెంపుల్,క్యాంటీన్ కమిటీ సభ్యులు,షిఫ్ట్ ఇంఛార్జిలు,అసిస్టెంట్ షిఫ్ట్ ఇంఛార్జిలు,కార్యకర్తలు, కార్మిక సోదరులు పాల్గొన్నారు.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
28-07-2024 ఆదివారం

# పెళ్లిళ్లకు అద్దెకు ఆర్టీసీ బస్సులు..

**నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి.**



**నర్సంపేట, నేటిధాత్రి :**
ఆగస్టు నెలలో పెళ్లి ముహూర్తాలు అధికంగా ఉన్న నేపథ్యంలో ఆర్టీసీ బస్సులు అద్దెకు ఇచ్చేందుకు నర్సంపేట డిపో సిద్ధంగా ఉందని డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు సురక్షితమైన ప్రయాణం అతి తక్కువ ఖర్చుతో పెళ్లిళ్లకు, శుభాకార్యలకు, తీర్థయాత్రలకు ఆర్డినరీ, ఎక్స్ ప్రెస్, సూపర్ లగ్జరి బస్సులను అద్దెకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినయోగ పరుచుకోవాలని డిఎం కోరారు. పూర్తి వివరాలకు 9959226052, 8919313229 నెంబర్లు సంప్రదించగలరని డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి పేర్కొన్నారు.

# సమయపాలన పాటించని పోస్ట్(ఉ)మ్యాన్

**ఏదైనా సమాచారం కోసం ఎన్ని సార్లు ఫోన్ చేసిన స్పందించని వైనం**

**పరకాల, నేటిధాత్రి :**
హన్మకొండ జిల్లా పరకాల నియోజకవర్గ పరిధిలోని ఓ గ్రామ పోస్ట్(ఉ)మ్యాన్ సమయపాలాన పాటించడం లేదని తగిన సమయంలో గ్రామానికి రావడంలేదని తాను ఏ సమయానికి వస్తుందో సమాచారం తెలుసుకోవడానికి ఫోన్ చేస్తే ఎత్తడంలేదని తను పెన్షన్ ఏ సమయానికి ఇస్తుందో అసలు ఇస్తుందో ఇవ్వట్లేదో తెలియడం లేదని ఒకవేళ గ్రామానికి వస్తే ఎక్కడ ఉంటుందో సమాచారం ఉండటం లేదని వృద్దులు వికలాంగులు తనకోసం కళ్ళకి వత్తులేసుకొని ఎదురుచూస్తున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. గతంలో కూడా అర్హత లేని వారు తమ గ్రామానికి వచ్చి పెన్షన్ ఇచ్చేవారని పెన్షన్ ఇస్తున్న సమయంలో వారు మద్యం సేవించి డబ్బులు ఇచ్చేవరని 16 రూపాయలు కూడా తనే ఉంచుకుంటున్నరని తమ బాధను వ్యక్తం చేస్తున్నారు. తమకు సమయపాలన ఉండి తమకు స్పందించే వారినే తమ పోస్ట్ మ్యాన్ గా నియమించాలని లేదా తనపై



చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పూర్తి వివరాలు త్వరలో మీ ముందుకు..



# రైతు పాలిట మృత్యుదండెంగా 'విద్యుత్ తీగలు'

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్య ధోరణి

**శాయంపేట, నేటిధాత్రి:**
హనుమకొండ జిల్లా శాయంపేట మండలం ఆరేపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 280 భూమిలో 4 ఎకరాల భూమి కలదు రైతు పంట భూమిలో చేతికందె ఎత్తులో కరెంటు తీగలు వేలాడు ఉండడంతో రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. దాంతో రైతుల ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉంది పంట చేనులో నుంచి వెళ్లే విద్యుత్ వైర్లు చేతికంది ఎత్తులో ఉన్నందున ప్రక్కన ఉంటున్న రైతు నిత్యం భయ భ్రాంతులకు గురవుతున్నామని ఆందోళనచెందుతున్నాడు. పొలాల్లో విద్యుత్ ఘాతంతో రైతులు తరచూ ప్రాణాలు కోల్పోతున్న చర్యలు చేపట్టాల్సిన సంబంధించిన అధికారులు యంత్రాంగం నిర్లక్ష్యమే కారణం పలుమార్లు ఈసమస్యను పరిష్కరించాలని విద్యుత్ అధికారులకు తెలియజేసిన పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం రైతుకు శాపంగానే కనబడుతుంది విద్యుత్ అధికారులలో చలనం రావడం లేదు. విద్యుత్ అధికారులకు గత రెండు సంవత్సరాలుగా చెబుతున్న పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఉన్నదా అధికారులు జోక్యం చేసుకొని విద్యుత్ తీగలు వేలాడుతున్న సమస్యను పరిష్కరించాలని రైతులు కోరడమైనది.

**ప్రాణాలు అరచేతిలో పెట్టు కొని పంటలుపండిస్తున్నాం..**

**శాయంపేట రైతు నడిగోట్టు చంద్రమౌళి..**



శాయంపేట మండలం ఆరేపల్లి గ్రామంలో కాలువ దగ్గర నాకు నాలుగు ఎకరాల భూమి ఉంది చేతి ఎత్తితే అందేలా కరెంటు తీగలు ఉన్నాయి పంటలు వేస్తే ఎత్తు పెరిగి కరెంటు తీగలు తాగడం వల్ల కూలీలకు కరెంట్ షాక్ కొడుతుంది విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా కూడా పట్టించుకోవడం లేదు. పొలాల్లో వేలాడుతున్న విద్యుత్తు వైర్లను త్వరగా మరమ్మత్తు పనులు చేపట్టాలి మరణ మృదంగం వినిపిస్తున్న నేపథ్యంలో ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఉన్నతాధి కారులు జోక్యం చేసుకొని విద్యుత్ తీగలు వేలాడుతున్న సమస్యను పరిష్కరించాలని రైతు కోరుతున్నారు.

# గీత కార్మికుల సంక్షేమం విస్మరించిన తెలంగాణ బడ్జెట్

- తెలంగాణ బడ్జెట్ లో గౌడన్నలకు అన్యాయం.
- మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్



**నర్సంపేట, నేటిధాత్రి :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ గీత కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిందని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు. నర్సంపేట మండలం సర్వాపురం గ్రామంలోని గౌడ కులస్తుల ఆరాధ్య దైవం రేణుక ఎల్లమ్మ ఆలయం ఆవరణలో జిల్లా కమిటీ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క కల్లుగీత వృత్తిదారులకు 68 కోట్లు, నీరా ప్రాజెక్టు కోసం 25 కేటాయించిందన్నారు. గీత కార్మికుల సంక్షేమ కోసం 500 కోట్లు అవసరం కాగా 68 కోట్లు ఎలా సరిపోతాయని ఆయన ప్రశ్నించారు. ప్రతి జిల్లాలో నీరా కేఫ్ లు ఏర్పాటు చేస్తే 100 కోట్లు అవసరం కాగా 25 కోట్లు మాత్రమే ప్రభుత్వం కేటాయించిందని పేర్కొన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం హయాంలో కార్పొరేషన్ ఏర్పాటు చేసి, దాని ద్వారా గీత కార్మికులకు రుణాలు మంజూరు చేసిందని గుర్తుకు చేశారు. అలాంటి సౌకర్యం గత పదేళ్లుగా లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ బహిరంగ సభలో 1000 మంది గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. మిగతా కార్మికులందరికి ఉచితంగా సేఫ్టీ మోకులు అందించాలని ఆయన కోరారు. అదే విదంగా గతంలో పెండింగ్ లో ఉన్న 7 కోట్ల 90 లక్షలు మంజూరు చేసున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని ఆ నిధుల హామీని వెంటనే అమలాయ్యేల చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తాటి, ఈత చెట్ల పెంపకం, నీరా పరిశ్రమ అభివృద్ధి కోసం బడ్జెట్ సవరించి 5 వేల కోట్ల రూపాయలు కేటాయించాలని, తాటి, ఈత చెట్లపై నుంచి పడి చనిపోయిన, శాశ్వత వికలాంగులయినా వారికి ఇచ్చే ఎక్స్ గ్రేషియా 5 నుండి 10 లక్షలకు పెంచాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోడిశాల సదానందం గౌడ్, జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర నాయకులు గంప రాజేశ్వర్ గౌడ్, మాచర్ల ఐలుమల్లు గౌడ్, రామగోని సుధాకర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు జూలూరి హరిప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోడిగె మల్లేశం గౌడ్, కోశాధికారి మర్ద గణేష్ గౌడ్, మండల అధ్యక్షులు జనగాం మల్లికార్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నిట్ వరంగల్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్



**వరంగల్ జిల్లా, నేటిధాత్రి :**
దేశ ప్రతిష్టాత్మక సాంకేతిక విద్యా సంస్థ నిట్ వరంగల్ ఆధ్వర్యంలో ఉన్నత్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం మడిపల్లి మెడికల్ క్యాంప్ నిర్వహించినట్లు నిట్ వరంగల్ ఉన్నత్ భారత్ అభియాన్ సమన్వయకులు ప్రొఫెసర్ ఎం.హీరాలాల్ తెలిపారు. దేశ సంక్షేమంలో భాగంగా పేద ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందేలా ఉన్నత్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఎన్ఐటి వరంగల్ పరిశోధక విద్యార్థి వినోద్ లోక్ నాయక్ ఆద్వర్యంలో ప్రత్యేకంగా తీసుకున్న ఈ కార్యక్రమంలో ఏడుగురు డాక్టర్ల బృందం 426 మందిని పరీక్షించి ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మెడిసిన్లు అందించినట్లు ప్రొఫెసర్ ఎం. హీరాలల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిట్ వరంగల్ డాక్టర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాధా రుక్మిణి, డాక్టర్ కార్తీక్, ప్రొఫెసర్ సుబ్బారెడ్డి, ప్రో సుమంత్, డాక్టర్ రంగిలాల్, డాక్టర్ రహిలా తస్వీర్, డాక్టర్ సుమన్, సూపర్ వైసర్లు యాకస్వామి, వరమ్మ, సరోజ, నిట్ సిబ్బంది సుధాకర్, ఆశ వర్కర్లు కవిత, మహేశ్వరి, లక్ష్మి, స్రవంతి, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి



**నర్సంపేట, నేటిధాత్రి :**
నర్సంపేట మున్సిపాలిటీలో పనిచేస్తున్న శానిటేషన్ మరియు ఇతర విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులకు రెండు నెలలుగా వేతనాలు అందక చాలా ఇబ్బందులు పడుతున్నారని బిఆర్టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. 180 మంది కార్మికులు దళిత బలహీన వర్గాలకు చెందిన కార్మికులు ఉన్నారని నెల జీతం మీదనే ఆధారపడి కుటుంబాలు జీవనం గడుపుతున్నారని ఇలాంటి పరిస్థితులలో నెలల తరబడి వేతనాలు రాక బయట అప్పులు చేసి ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాల కోసం మున్సిపల్ అధికారులను అడుగుతే ఎస్టిఓకు చెక్కులు రాశామని ప్రభుత్వమే డబ్బులు చెల్లించాలని అంటున్నారన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ట్రెజరీ ద్వారా మున్సిపల్ కార్మికులకు వేతనాలు అందే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి ఆరు నెలలకు కార్మికులకు ఇచ్చే సబ్బులు, నూనె, గ్లౌజులు, సేఫ్టీ పరికరాలు ఇవ్వాలని అన్నారు. వర్షాకాలం ప్రారంభమై వర్షాలు తీవ్రంగా పడుతున్నందున కార్మికులకు రైన్ కోట్లు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం సమ్మయ్య, అధ్యక్షుడు బొచ్చు భాస్కర్, ఉపాధ్యక్షుడు అలువాల రాజు, దాడువాయి యూనియన్ రాష్ట్ర నాయకులు పెరమాండ్ల రవి, బిఆర్టియు డివిజన్ నాయకులు తడిగొప్పుల రణదీష్, రమేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శ్రీ వేద పాఠశాలలో మినీ బోనాలు



**శాయంపేట, నేటిధాత్రి:**
శాయంపేట మండలం పెద్దకోడపాక గ్రామంలోని శ్రీవేద పాఠశాలలో మినీ బోనాల పండుగను శనివారం రోజు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు బోనాలను అలంకరించుకొని నెత్తిపై ఎత్తుకొని ఆటపాటలతో నృత్యాలు చేస్తూ సంబరాలు నిర్వహించుకున్నారు. ఈసందర్భం గా పాఠశాలప్రధానోపాధ్యా యుడు విజయ్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి నిలియంగా బోనాలు నిర్వహించుకుంటమని బోనాల ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలిసే విధంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయునులు వేద , ప్రియాంక, సల్మా, కీర్తి రెడ్డి, విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్మిక వర్గ హక్కులకై , చట్టాల సవరణ వ్యతిరేకంగా రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

**ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీరా వెంకట్.**



**హనుమకొండ జిల్లా, నేటిధాత్రి:**
ఆగష్టు 4వ తారీకు వరంగల్‌లో కార్మిక వర్గ హక్కులకై కార్మిక చట్టాల సవరణ వ్యతిరేకంగా రాష్ట్ర సదస్సు నిర్వహించబడుతుంది. ఇట్టి సదస్సును కార్మికులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా లబ్బాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీరా వెంకట్ పిలుపునిచ్చారు. సమాన పనికి సమాన వేతనం మోడీ ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలనీ ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో పని చేస్తున్నా ప్రతి కార్మికునికి కనీస వేతనం 25,000 రూ,, చెల్లించాలని అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేసి ఇప్పుడు ఉన్న కార్మికులందరిని పర్మినెంట్ చేయాలి. ఆటో డ్రైవర్లకు ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేసి వాళ్ళని ఆదుకోవాలని ఇంకా మన దేశంలో 44 కోట్ల అసంఘాటీత కార్మికులు తెలంగాణ లో కోటి 50 లక్షల మంది కార్మికుల కోసం అసంఘాటీత రంగాన్ని సమగ్రమైన చట్టం తీసుకురావాలని ఆగష్టు 4వ తారీకు జరిగింది సదస్సును విజయవంతం చేయాలనీ కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాసరి రమేష్ , ఉమ ,విజయ ,జ్యోతి మమత ,సంద్య ,వినోద ,నాగ మని, మమత, ఇందిర ,శోభ తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరం కురుస్తున్న వర్షాలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలి



**హసన్ పర్తి, నేటిధాత్రి :**
హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలంలో ముచ్చర్ల గ్రామంలో హసన్ పర్తి ఇన్స్పెక్టర్ సురేష్, ఎస్సై దేవేందర్ మరియు వారి సిబ్బంది జాగ్రత్తలు మరియు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో హసన్ పర్తి ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ గత 15 రోజులుగా కురుస్తున్న నిరంతర వర్షాల వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని, చెరువులు, కాలువల వద్ద జాగ్రత్తలు వహించాలని, విద్యుత్ కనెక్షన్ల దగ్గర మరియు విద్యుత్ వాడే విషయంలో జాగ్రత్తలు పాటించాలని, మట్టి గోడలు, పురాతన ఇండ్లలో నివసించేవారు జాగ్రత్తలు పాటించాలని, వర్షం సమయంలో వాహనదారులు జాగ్రత్తలు పాటించాలని మొదలైన విషయాలపై అవగాహన కార్యక్రమం చేయడం జరిగింది.

# బాలాజీ పాఠశాలలో ఘనంగా బోనాల సంబరాలు



**నర్సంపేట (టౌన్), నేటిధాత్రి :**
శనివారం రోజున బోనాల సంబరాలు నర్సంపేట పట్టణంలోని స్థానిక బాలాజీ విద్యా సంస్థల్లో భాగమైన అక్షరద స్కూల్, ద్వారకపేట్ రోడ్‌లో గల బిట్స్ స్కూల్ బోనాల సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశా లలోని చిన్నారులు సంప్రదాయ దుస్తులు ధరించి చూడముచ్చటగా ఉన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకు న్నది. చిన్నారులు అమ్మవారి వేష ధారణ, పోతురాజుల విన్యాసాలు. విద్యార్థులు, ఉపాధ్యాయినిలు బోనాల ఎత్తుకొని అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకు న్నారు. విద్యార్థులు ఆటపాటలతో పాఠశాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి గౌడ్ మాట్లాడుతూ ఆషాడ మాసంలో వచ్చే ఈ బోనాల పండుగ వాతావరణంలో వున్న వర్షాధారానికి ఎక్కువ రోగాలు, అంటూ వ్యాధులు సంభవించేవి. వాటి నివారణ కోసం అమ్మ వారికి పసుపు కుంకుమ, వేపాకులు మన మొదలైనవి ఔషధ గుణాలు అన్ని అమ్మవారికి ఇవ్వడం వల్ల ఏటువంటి రోగాలు రావని భావిస్తూ అందరికీ శుభం కలగాలని ఆరోగ్యంగా వుండాలి అని కోరారు. ఈకార్యక్రమంలో బాలాజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, ట్రెజరర్ డాక్టర్ వనజ, సెక్రటరీ డాక్టర్ రాజేశ్వర్ రెడ్డి, సిఏఓ సురేష్, అధ్యాపక బృదం విద్యార్థులు, తల్లితండ్రులు ఈ కార్యక్రమములో పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా సమగ్ర అభివృద్ధిని విస్మరించిన రాష్ట్ర బడ్జెట్

- సమతుల్యత శాస్త్రీయత వికేంద్రీకరణ లోపించిన రాష్ట్ర బడ్జెట్
- ఎన్నికల హామీలు అమలయ్యేవిధంగా బడ్జెట్ సవరించాలి
- యంసీపీఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్.



**నర్సంపేట, నేటిధాత్రి :**
ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలయ్యే విధంగా రాష్ట్ర బడ్జెట్ ను సవరించి ఇచ్చిన మాటలను నిలుపుకోవాలని లేకపోతే తగిన గుణపాఠం తప్పదని యంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బడ్జెట్ లో చారిత్రాత్మక వరంగల్ జిల్లా అభివృద్ధికి ఎలాంటి నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. అలాగే ఉపాధి పరిశ్రమల రూపకల్పనలకు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు, నిరుద్యోగులు, మహిళలు, కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు అనుగుణంగా బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం అన్యాయమని తెలిపారు. గత నియంతృత్వ పాలన నుంచి విముక్తయ్యి ప్రజాపాలన ఏర్పాటు చేస్తామని చెపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలో కేసిఆర్ కు , రేవంత్ రెడ్డి పాలనకు ఏ మాత్రం తేడాలేదని అందుకు ప్రత్యక్ష నిదర్శనం ఈ రాష్ట్రం బడ్జెట్ అని పేర్కొన్నారు.
ఈ బడ్జెట్లో సమతుల్యత, శాస్త్రీయత, వికేంద్రీకరణ లోపించిందని, అంకెల్లో గారడి, మాటల్లో గొప్ప, చేతల్లో దిబ్బగా ఉందన్నారు. రాష్ట్ర జనాభాలో 54-60 శాతం ఉన్న బిసిలకు ఈ బడ్జెట్‌లో కెటాయించిన నిధులు రూ. 9200 కోట్లు అంటే బిసి సమాజం పట్ల కాంగ్రెస్ పాలకులకు ఉన్న ప్రేమ ఎంతో ఈ బడ్జెట్ బట్టబయలయ్యిందని ఆరోపించారు. తక్షణమే కుల గణన చేపట్టాలని కోరుతే పైకి ఓట్ల కోసం హామీ ఇచ్చి ఆచరణలో జనగణనలో కులగణన కోసం నిధులు కెటాయించి ఎప్పటి నుంచి మొదలుపెట్టుతారో చెప్పకుండా కప్పదాటు చర్యలకు పాల్పడటం కాంగ్రెస్ పాలకులకు క్షంతవ్యంకాదని హెచ్చరించారు.
ఈ బడ్జెట్ లో హైదరాబాద్ నగరం మీద కెటాయించిన నిదుల దామాషా ప్రకారం యావత్ రాష్ట్రంలోని మిగిలిన కార్పొరేషన్ లకు నిధులు కెటాయించక పోవటం, గ్రామీణ అభివృద్ధికి నిదుల కెటాయింపు లేకుండా ఏ రకంగా అభివృద్ధి వికేంద్రీకరణ జరుగుతుందో శాసనసభలో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. జనాబా ర్లో సగభాగంగా ఉన్న మహిళా శిశు సంక్షేమ అభివృద్ధికి కేవలం 2736 కోట్ల నిధులు కెటాయించటం శాస్త్రీయత అనిపించుకొంటుందా అని ప్రశ్నించారు. ఒకవైపు అనేక రకాల జబ్బులు పెరిగి కరోనాతో ఆరోగ్య సమస్యలకు గురైన తెలంగాణ సమాజం ప్రైవేటు హాస్పిటల్ దోపిడీకి గురైవుతుంటె, మరోవైపు ఆరోగ్య శ్రీ నిధులు 10 లక్షలకు పెంచామని గొప్పలు చెపుతూ చేతల్లో వైద్య ఆరోగ్య రంగానికి ఈ బడ్జెట్ లో 11, 468 కోట్ల రూపాయలు కెటాయించటం సమతుల్యత ఎలా అవుతుంది అని అన్నారు. బడ్జెట్ విద్యారంగానికి 30శాతం నిధులు కెటాయించి అభివృద్ధికి ప్రోత్సాహం ఇవ్వాల్సిన రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వాల మాదిరిగానే సవితి ప్రేమ చూపించిందని ఆరోపించారు. రాష్ట్ర భవిష్యత్తును నిర్దేశించే వెన్నెముక అయిన యువజన సంక్షేమానికి మొత్తంగా ఈ బడ్జెట్ మొండి చేయి చూపించింది అని, ఉద్యోగం, ఉపాధి, నిరుద్యోగ భృతి అటకెక్కిందని ఇక ఈ ప్రభుత్వం ఎవరి కోసం పని చేస్తుందని అన్నారు. ఖమ్మంలో సభ పెట్టి చేయూత కింద నెలకు రూ. 4 వేలు, 6 వేల పెన్షన్ పెంచుతామని హామీలు ఇచ్చి ఓట్లు అయిపోగానే ఆ వాగ్దానాలు బుట్టదాఖలు చేశారని ఈ బడ్జెట్ లో ఆ నిధులేవని ప్రశ్నించారు. మహిళలకు నెలకు రూ 2500, ఆటో డ్రైవర్లకు సంవత్సరం నకు రూ 12 000 ఓట్లు కొల్లగొట్టడానకేనా అని మొత్తం రూ2,91,191 కోట్ల బడ్జెట్ కాంట్రాక్టర్ల జేబులు నింపే బడ్జెట్ తప్ప పేద ప్రజల బడ్జెట్ కాదని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం బడ్జెట్ ను సవరించి ఇచ్చిన హామీలు అమలుపరిచే విధంగా సమతుల్యత పాటించాలని రమేష్ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అవినీతికి పరాకాష్టగా కేసీఆర్ పాలన



**హైదరాబాద్,నేటిధాత్రి:**

అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా హరీష్ రావు వ్యాఖ్యలకు సిఎం రేవంత్ రెడ్డి ఘాటుగా స్పందించారు. గత బిఆర్ఎస్ సర్కార్ పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పదేళ్లలో బీఆర్ఎస్ అన్ని రంగాల్లో అవినీతి చేసిందని అసెంబ్లీలో మండిపడ్డారు. గొర్రెల స్కాం, కేసీఆర్ కిట్లు, ఆఖరుకు ఆడ బిడ్డలకు ఇచ్చే బతుకమ్మ చీరల్లోనే స్కాం చేశారని విమర్శించారు. ఇంత జరిగినా సభలో మాజీ మంత్రి హరీశ్... ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని కౌంటర్ ఇచ్చారు. ఇలా తప్పుడు లెక్కలు చెప్తేనే ఎంపీ ఎన్నికల్లో ప్రజలు గుండుసున్నా ఇచ్చారని ఎద్దేవా చేశారు. రంగారెడ్డి జిల్లాలో భూములను కొల్లగొట్టి..చేవెళ్ల ప్రాజెక్టును నిర్వీర్యం చేసి..సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు.

భారాస ప్రభుత్వ హయాంలో గొర్రెల పంపిణీ పథకంలో రూ.700 కోట్ల అవినీతి జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. అప్పుల లెక్కలు చెప్పిన హరీశ్‌రావు అమ్మకాల లెక్కలు చెప్పట్లేదు. భారాస హయాంలో రూ.లక్షల కోట్ల విలువైన ఓఆర్ఆర్‌ను రూ.7 వేల కోట్లకు అమ్మారు. పదేళ్లలో పాలమూరు జిల్లా ప్రాజెక్టులు పూర్తి చేయలేదు. కేసీఆర్ పాలనలో రంగారెడ్డి జిల్లాలో భూములు అమ్ముకున్నారు. బతుకమ్మ చీరలు అని చెప్పి సూరత్ నుంచి కిలోల లెక్క తీసుకువచ్చి పంపిణీ చేశారు. బతుకమ్మ చీరలు, గొర్రెల పంపిణీపై విచారణకు సిద్ధంగా ఉన్నారా అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. హరీశ్ నోరు తెరిస్తే అబద్దాలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. నిండు సభలో అబద్దాలు మాట్లాడితే సహించమోన్నారు. మోటార్లకు మీటర్లు పెడుతామని 2017లో అప్పటి ప్రభుత్వం ఒప్పుకుంది నిజం కాదా..అని ప్రశ్నించారు. ఆధారాలతో సహా డాక్యుమెంట్లను హరీశ్ కు ఇస్తున్నామని చెప్పారు. అబద్దాలను రికార్డ్‌ల నుంచి తొలగించకుంటే కొత్త సభ్యులు నిజమనుకుంటారని అన్నారు. బీఆర్ఎస్ నేతలు ప్రజల్ని మభ్యపెట్టాలని చూస్తున్నారని మండి పడ్డారు. సభలో సభ్యులు తప్పు మాట్లాడితే సరిదిద్దాల్సిన బాధ్యత సభానాయకుడిగా తనపై ఉందన్నారు రేవంత్.. ప్రతిపక్షానికి తగిన సమయం ఇచ్చామన్నారు. మంత్రి కోమటిరెడ్డి అన్నట్లు హాఫ్ నాలెడ్జ్ ..కెసిఆర్‌ది ఫుల్ నాలెడ్జ్ అంటూ చేయిచూపుతూ ఎద్దేవా చేశారు. హరీష్ రావు సభను సభ్యులు తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. మోటార్లకు మీటర్ల విషయంలో వాళ్లేదో కేంద్రంతో నిలబడి కొట్లాడినట్లు మాట్లాడుతున్నరు. ఇది అబద్ధం... వారి తప్పులను కప్పి పుచ్చుకోవడానికి సభలో బుకాయించడం సరికాదు. ఈ విషయంలో రికార్డులను సవరించాల్సిన అవసరం ఉంది. మీటర్ల విషయంలో గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను సభ ముందు ప్రవేశపెడుతున్నా. ఆరు నెలల్లో డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ వద్ద మీటర్లు బిగిస్తామని 4 జనవరి 2017న ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పందంపై అధికారులు అజయ్ మిశ్రా, రఘుమా రెడ్డి, ఏ.గోపాల్ రావు సంతకం పెట్టారు. మోదీ ప్రభుత్వంతో ఆనాడు ఆరు నెలల్లోగా డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్స్‌కు మీటర్లు బిగిస్తామని కేసీఆర్ ఒప్పందం కుదుర్చుకున్నారు. సభలో నోరు

తెరిస్తే అబద్దాలు మాట్లాడుతున్న హరీష్ రావు.. వారి హయాంలో జరిగిన ఒప్పందాలను చదువుకుని మాట్లాడాలని సూచించారు. అబద్దాలతో హరీష్ రావు ఊకదంపుడు ఉపన్యాసం ఇస్తున్నారన్నారు. ప్రజలను మభ్య పెట్టాలని చూస్తే వారు నమ్మడానికి సిద్ధంగా లేరని చెప్పారు. 'ప్రజలు శిక్షించినా వాళ్ల ఆలోచన మారలేదు.. అదే ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారు. లక్షల కోట్ల విలువైన ఔటర్ రింగ్ రోడ్డును రూ.7వేల కోట్లకే తెగనమ్మారు. గొర్రెల స్కీం పేరుతో కోట్ల రూపాయలు దండుకున్నారు. గొప్ప పథకం అని చెప్పిన బతుకమ్మ చీరల్లోనూ అవినీతికి పాల్పడ్డారు. ఆడబిడ్డల సెంటిమెంట్ నూ దోపిడీకి ఉపయోగించు కున్నారు. కురుమ, యాదవుల సోదరులను అమాయకులను చేసి కోట్లాది రూపాయలు దోచుకున్నారు. కాళేశ్వరం ఖర్చు విషయంలోనూ గతంలో ఒకటి చెప్పి...ఇప్పుడు రూ.94వేల కోట్లు అని చెబుతున్నారు. అని ఫైర్ అయ్యారు. తెలంగాణ వ్యాప్తంగా బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎన్ని భూములు అమ్మిందో లెక్కలు తీద్దామా అని సవాల్ చేశారు. 'మీరు ఎన్ని వేల కోట్ల విలువైన భూములు అమ్మారో లెక్క తీద్దాం. అప్పుల లెక్కలు చెబుతున్నారు... కానీ అమ్ముకున్న లెక్కలు చెప్పడంలేదు. పదేళ్లయినా పాలమూరుకు చేసిందేం లేదు. 20లక్షల కోట్లకు పైగా ఖర్చుపెట్టినా పాలమూరు ప్రాజెక్టులు పూర్తి కాకపోవడానికి కారణం వీళ్లు కాదా? రంగారెడ్డి జిల్లాను ఎడారిగా మార్చారు. గోదావరి జలాలు సముద్రంలో కలుస్తున్నా... రంగారెడ్డి జిల్లాపై నిర్లక్ష్యం వహించారు. రంగారెడ్డి జిల్లా ఆస్తులు అమ్ముకున్నారు కానీ జిల్లాకు సాగు నీరు ఇవ్వలేదు. ప్రజలు బీఆరెస్ కు గుండుసున్నా ఇచ్చినా బుద్ధి మారకుండా ఇలా మాట్లాడటం సరైంది కాదు. అని రేవంత్ సూచించారు. బీఆర్ఎస్ నిజాయితీ పాలన అందించి ఉంటే... బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్స్, గొర్రెల పంపిణీ పై విచారణకు సిద్ధంగా ఉన్నారో లేదో చెప్పాలని రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. ఇకపోతే తెలంగాణలో లా అండ్ ఆర్డర్ దెబ్బతిందని హరీశ్ రావు అన్నారు. 8 నెలల్లో లక్షకు పైగా కేసులు నమోదయ్యాయని చెప్పారు. నిరుద్యోగ భృతికి బడ్జెట్ లో కేటాయింపులు లేవన్నారు. హైదరాబాద్ సహా రాష్ట్రంలో మర్డర్లు, రేప్ లు జరిగాయని..లా అండ్ ఆర్డర్ ను కాపాడాలని కోరారు హరీశ్ రావు. ఈ క్రమంలో మంత్రి శ్రీధర్బాబు లేచి ఘాటుగా స్పందంచారు. పట్టపగలు పెద్దపల్లి జిల్లాలో లాయర్ దంపతులను చంపితే దిక్కు లేదని , మీరా శాంతిభద్రతల గురించి మాట్లాడేదని అన్నారు.

# గత పదేళ్లలో రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారు

- ♦హరీష్ రావు వ్యాఖ్యలకు ఘాటుగా స్పందన
- ♦అడుగడుగునా తిప్పికొట్టిన అమాత్యులు
- ♦కేసీఆర్ వచ్చివుంటే సాక్ష్యాలతో సమాధానం ఇచ్చేవారం
- ♦హరీష్ రావుకు డిప్యూటీ సీఎం భట్టి గట్టిగా కౌంటర్



**హైదరాబాద్,నేటిధాత్రి:**

తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్‌పై రసవత్తర చర్చ నడిచింది. అధికార, విపక్ష సభ్యుల మధ్య పరస్పర ఆరోపణలు, విమర్శలు చోటుచేసుకున్నాయి. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు మొదలు.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాలసీల్లో జరిగిన అవకతవకలపై చర్చ వాడీవేడీగా జరిగింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు ఒకవైపు.. సీఎం, మంత్రులు ఒకవైపు సవాళ్లు, ప్రతిసవాళ్లు, వివరణలతో సభ దద్దరిల్లింది. బడ్జెట్‌పై చర్చ ప్రారంభమైన తరువాత అధికార పక్షం నుంచి ముఖ్యమంత్రి, మంత్రులు తమ ప్రభుత్వ ఘనతను వివరిస్తుండగా.. విపక్షం నుంచి హరీష్ రావు తనదైన శైలిలో ప్రభుత్వంలోని లోపాలను, తప్పుల ను ఎత్తి చూపారు. సభలో బడ్జెట్‌పై ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రసంగిస్తూ.. గత పదేళ్లలో రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారన్నారు. ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేని పరిస్థితికి తెచ్చారన్నారు. అస్తవ్యస్థంగా ఉన్న ఆర్థిక వ్యవస్థను ఇప్పుడిప్పుడే దారికి తెస్తున్నామని అన్నారు. రాష్ట్రాన్ని బాగు చేసే బడ్జెట్‌ను ప్రవేశపెట్టామని.. బీఆర్ఎస్ నేతలకు కంటగింపుగా ఉందన్నారు. తమలాగా వివిధ మార్గాల్లో నిధులు మళ్లించడం లేదని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారని విమర్శించారు. ఇవాళ ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ సభకు వస్తారని భావించామన్నారు. ఆయన వస్తే అన్నింటికీ సమాధానం చెబుదాం అనుకున్నా మని.. కానీ, ఆయన సభకు రాలేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎక్సైజ్ శాఖ ఆదాయాన్ని ఒకే కుటుంబం చేతిలో పెట్టారని ఆరోపించారు. ఇది అబద్దాల బ్జడెట్. రూ. 18,228 కోట్లు ఆదాయం స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ద్వారా ఎలా వస్తుందని బిఆర్ఎస్ నేత హరీష్ రావు ప్రశ్నించారు. ఎలా ఆదాయం పెంచుతారో చెప్పాలి? ఎక్సైజ్ శాఖను చూస్తే కాంగ్రెస్ సిగ్గుతో తలదించుకోవాలి. 2023-24లో ఎక్సైజ్ ప్రతిపాదిత ఆదాయం రూ. 19,884 కోట్లు. ఇప్పుడు రూ. 25,617 కోట్లు పెట్టారు. పోయిన సంవత్సరం కంటే రూ. 7,773 కోట్లు అదనపు ఆదాయం వస్తుందని ప్రభుత్వం చెబుతోంది. ఎక్సైజ్ శాఖ ద్వారా రూ. 42 వేల కోట్లు రావాలంటే గల్లీకో బెల్ట్ షాప్ పెట్టాలి. కాంగ్రెస్ అధికారంలో ఉంటే ఒక మాట, ప్రతిపక్షంలో ఉంటే మరో మాట చెబుతోంది. ప్రజలను పీల్చి పిప్పి చేసి ఆదాయం రాబడతమని మంత్రి జూపల్లి ఒప్పుకు న్నారు.' అంటూ ఎక్సైజ్ విధానంపై తనదైన శైలిలో కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.గత ఏడాదే వైన్ షాపులు వేలం వేశామని హరీష్ రావు అంటున్నారు. ఈ సంవత్సరం పెట్టాల్సిన యాక్షన్ గత ఏడాదే ఎందుకు పెట్టారు. ఎంత దొరికితే అంత దోచుకోవడమే మీ ఆలోచన. టానిక్ లాంటి షాపులకు అనుమతి ఇచ్చి ఆదాయాన్ని ఒకే కుటుంబ సభ్యుల చేతికి మళ్లించారు. మేము అలా కానివ్వం అని హరీష్ రావుకు మంత్రి భట్టి కౌంటర్ ఇచ్చారు. 'ఎన్నికలప్పుడు బెల్ట్ షాపులు ఎత్తేస్తమని చెప్పారు. మరి బెల్ట్ షాపులు ఎత్తేసి ఎలా ఆదాయం పెంచుకుంటారో చెప్పాలి? నాన్ టాక్స్ రెవెన్యూ గత ఏడాది రూ. 23 వేల కోట్లు వచ్చింది. ఈసారి రూ. 35 వేల కోట్లు వస్తుందని బ్జడెట్‌లో పెట్టారు. రైతు రుణాల కోసం మేము భూములు అమ్మామని ఆనాడు రేవంత్, భట్టి, శ్రీధర్ బాబు రచ్చ చేశారు. ఇప్పుడు రూ. 10 వేల కోట్లు భూములు అమ్మి ఆదాయం సమకూర్చుంటామని చెప్పారు. ఇది వారి ద్వంద వైఖరి కాదా? రూ. 14 వేల కోట్లు

అడిషనల్ రెవెన్యూ మొబులైజేషన్ అన్నారు. ఆ బ్రహ్మ పదార్థం ఏంటో? అదెలా వస్తుందో? చెప్పాలి. రుణమాఫీకి బడ్జెట్‌లో రూ. 25 వేల కోట్లు మాత్రమే పెట్టారు. మరి మిగిలిన రూ. 5 వేల కోట్ల పరిస్థితి ఏంటి? డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని చెప్పి ప్రభుత్వం ఆలస్యం చేసింది. మీరు ఆలస్యం చేయడం వల్ల వచ్చిన వడ్డీని రైతులు ఎందుకు కట్టాలి? నర్సాపూర్ నియోజక వర్గం కొత్తపేట గ్రామంలో సాధి ఆంజనేయులు అనే రైతుకు రూ. 90,575 అప్పు ఉంది. ఆయనకు డిసెంబర్ 9 తర్వాత నుంచి ఇప్పటి వరకు అయిన వడ్డీ కడితేనే రుణమాఫీ చేశారు. రూ. 72 వేల కోట్ల అప్పులు మేము అధికారంలోకి వచ్చేనాటికి ఉన్నాయి. మేము పదేళ్లలో చేసింది రూ. 4.26 లక్షల కోట్లు. కానీ, మేము రూ. 7 లక్షల కోట్లు అప్పులు చేశామని భట్టి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కరోనా, కేంద్ర విధాన నిర్ణయాల వల్ల రూ. 42 వేల కోట్ల అప్పులు అనివార్యంగా చేయాల్సి వచ్చింది. అవి కూడా తీసేస్తే మేము నికరంగా చేసిన అప్పు రూ. 3,86,890 మాత్రమేనని అని హరీష్ రావు వివరించారు. ప్రభుత్వాలు మారుతూ ఉంటాయి. ఏ ప్రభుత్వ మైనా సంక్షేమ పథకాలు బాగా అమలు చేస్తే.. అవి ప్రజల్లో ఎప్పటికీ నిలిచి ఉంటాయి. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి తీసుకొచ్చిన ఫీజ్ రీయింబర్స్‌మెంట్స్, ఆరోగ్య శ్రీ, 108 సేవలను మార్చకుండా అమలు చేశాము' అని హరీష్ రావు వివరించారు. ఈ క్రమంలో అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, హరీష్ రావు మధ్య సంవాదం నడిచింది. ఈ సందర్భంగా ప్రభుత్వానికి హరీష్ రావు సవాల్ విసిరారు. భట్టి విక్రమార్క వస్తే.. రాష్ట్రంలో కరెంట్ ఎలా ఉందో అసెంబ్లీ ఎదురుగా గన్‌పార్క్ వద్ద నిలబడి.. దారిలో వెళ్లే ప్రజలను అడుగుదామని అన్నారు. కరెంట్ సరఫరా పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో బాగుందా? 8 నెలల కాంగ్రెస్ పాలనలో బాగుందా? అని ప్రజలనే అడుగుదామన్నారు. తమ పార్టీలో ఉండి వెళ్లిన కేకే ఇంటికి ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి వెళ్లినప్పుడు కరెంట్ పోయిందని గుర్తు చేశారు. ఇదే అంశాన్ని అన్ని పత్రికలు ప్రధాన శీర్షికలో ప్రచురించాయని పేర్కొన్నారు. ఇదే క్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు చురకలంటించారు. సభలో పదే పదే అడ్డుతగలకుండా ఉండే బాగుంటుందని హితవు చెప్పారు. జూపల్లిని ఉద్దేశించి నీ లిక్కర్ కత, మద్యం లెక్కలు అన్నీ చెప్తానంటూ సెటైర్లు వేశారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా మాట్లాడిన హరీష్ రావు.. ప్రతిపక్ష నేతలు మాట్లాడేటప్పుడు తమను టీవీలో చూపించాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో రాహుల్ గాంధీని చూపించడం లేదని కోడ్ చేశారు హరీష్ రావు. ఇక్కడ తమపైనా అలాగే వివక్ష చూపిస్తున్నారని అన్నారు. హరీష్ రావు ఆరోపణలకు స్పీకర్, మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. రాహుల్ గాంధీ కంటే పదిరెట్లు ఇక్కడ చూపిస్తామన్నారు. రాహుల్ గాంధీ బాటలోనే తాము నడుస్తామన్నారు. ప్రతిపక్ష నాయకులను టీవీలో చూపిస్తున్నామని చెప్పారు. కాగా, మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యలకు హరీష్ రావు కౌంటర్ ఇచ్చారు. రాహుల్ బాటలో నడవటం కాదు.. ఆయన చెప్పినట్లు ఎమ్మెల్యేలను డిస్‌క్వాలిఫై చేయాలని డిమాండ్ చేశారు. దీంతోపాటు.. సభలో తాను మాట్లాడటానికి సమయం ఇవ్వాలని హరీష్ రావు కోరారు.బడ్జెట్ కంటే ప్రధానమైనది సభకు ఏం ఉందన్నారు. బడ్జెట్‌పై ప్రసంగానికి సమయం ఇవ్వం అంటే ఎలా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తాము చేసిన అప్పులు మాత్రమే చెబుతున్నారని.. తాము పెంచిన ఆస్తుల గురించి ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. ఇవన్నీ చెప్పడానికి తనకు సమయం కావాలని హరీష్ రావు కోరారు.'బీఆర్ఎస్‌కు 38 మంది ఎమ్మెల్యేలు ఉ న్నారు.. ఆ సంఖ్య ప్రకారం మీకొచ్చే సమయాన్ని దృష్టిలో పెట్టుకుని మాట్లాడాలి' అని హరీష్ రావుకు స్పీకర్ సూచించారు. శ్రీధర్ బాబు సైతం హరీష్ రావు వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. తాము ఎవరికీ భయపడమన్నారు. ఇప్పటికే హరీష్ రావు గంట మాట్లాడారన్నారు. ఆయన సమయం అయిపోయిందన్నారు. సభా సమయాన్ని దృష్టిలో పెట్టుకొని మాట్లాడాలని సూచించారు.

# విమర్శలో నిజం లేదు



**కరీంనగర్,నేటిధాత్రి:**

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు కేటాయింపులు లేవన్న విమర్శలో నిజం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. మహిళలు, యువత, రైతు బడ్జెట్ అని అన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.రెండు లక్షల కోట్లు, యూత్ ఎంప్లాయిమెంట్, స్కిల్ డెవలప్‌మెంట్ కోసం లక్షా నలభైఎనిమిది వేల కోట్లు, మహిళల అభివృద్ధికి మూడు కోట్లు, గ్రామీణ అభివృద్ధి కోసం రెండు లక్షల ఆరవై ఆరువేల కోట్లు కేంద్ర బడ్జెట్లో కేటాయించినట్లు తెలిపారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు కేటాయింపులు జరిగాయన్నారు. రాబోయే ఐదేళ్లలో 20లక్షల మంది యువతీయువకులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని బడ్జెట్‌లో స్పష్టం చేసింది. ఉన్నత విద్యను చదివే విద్యార్థులు పది లక్షల వరకు రుణసహాయాన్ని అందించనుందన్నారు. మూడు కోట్ల మహిళా బడ్జెట్లో లక్షల మంది తెలంగాణ మహిళల కు ఉపాధి కలిగే అవకాశం ఉందన్నారు. 20లక్షల వరకు గల ముద్ర రుణాలు తెలంగాణ రాష్ట్రానికి కూడా వర్తిస్థాయన్నారు. ప్రధానమంత్రి అవాస్ యోజన కింద గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో నిర్మించే మూడు కోట్ల ఇళ్లలో తెలంగాణకు లక్షల ఇళ్లు వస్తాయని ఆయన తెలిపారు.కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర బడ్జెట్, కాంగ్రెస్ 6 గ్యారంటీలు గాడిద గుడ్డు అని ఎద్దేవా చేశారు. 6 గ్యారంటీలను అమలు చేయలేక కేంద్రాన్ని బద్నాం చేసేందుకు కుట్ర చేస్తోందన్నారు. నీతి ఆయోగ్ సమావేశానికి సీఎం రేవంత్‌రెడ్డి డుమ్మా కొట్టడం దుర్మార్గమన్నారు. కేసీఆర్ బాటలోనే రేవంత్‌రెడ్డి నడస్తున్నట్లుంది. సీఎం తీరు తెలంగాణకు పెద్ద నష్టం. భారత్‌ను నంబర్ వన్‌గా తీర్చిదిద్దడం, కేంద్ర రాష్ట్ర సంబంధాలను బలోపేతం చేయడం నీతి ఆయోగ్ సమావేశం లక్ష్యం. ముఖ్యమంత్రికి ముఖం చెల్లకనే నీతి ఆయోగ్ సమావేశానికి వెళ్లలేదు. కాంగ్రెస్, భారాస నేతలు అవకాశవాదులు. అసెంబ్లీలో రెండు పార్టీలు కలిసే భాజపాకు వ్యతిరేకంగా తీర్మానం చేసింది నిజం కాదా? అవకాశమొస్తే కాంగ్రెస్‌లో భారాస

విలీనమవడం ఖాయం అని ఎద్దేవా చేశారు. బ్రోకర్లకు కమిషన్లు ఇచ్చి మర్చంట్ బ్యాంకర్స్ ద్వారా అధిక వడ్డీలకు వేల కోట్లు అప్పు తెచ్చే కుట్రకు కాంగ్రెస్ ప్రభుత్వం తెరతీసిందని మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. అధిక వడ్డీలకు అప్పు తీసుకువస్తే రాష్ట్ర ప్రజలపై మోయలేని భారం పడబోతుందన్నారు. ఈ అంశంపై అసెంబ్లీలో చర్చ జరపాల్సిందేనని చెప్పారు. కాళేశ్వరంపై ఆ రెండు పార్టీలు కలిసి డ్రామాలాడుతున్నాయి. మూసీ రివర్ ఫ్రంట్‌పై కేంద్రాన్ని నిధులు అడిగిన రాష్ట్ర ప్రభుత్వం.. బడ్జెట్లో ఎందుకు భారీ నిధులు కేటాయించలేదో సమాధానం చెప్పలేదని బండి సంజయ్ విమర్శించారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పైనా బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. ఇచ్చిన హామీలకు సంబంధించి బడ్జెట్ ఎలాంటి కేటాయింపులు చేపట్టలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌లో ఆదాయానికి, వ్యయానికి పొంతనే లేదన్నారు. కాంగ్రెస్ 420 హామీలకు బడ్జెట్‌లో కేటాయింపులు లేవన్నారు. రుణమాఫీకి 30 వేల కోట్లు అవసరమని చెప్పి.. కేవలం 15 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. రైతు భరోసా ఇప్పటి వరకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రధాని ఫోటో పెట్టి తీరాల్సిందే అని స్పష్టం చేశారు. రాష్ట్రానికి సహకరించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని మరోసారి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను మీరు చేయవద్దని బండి సంజయ్ హితవుపలికారు. కాళేశ్వరంకు పోయిన వాళ్ళందరూ నాస్తికులే అని.. అందుకే గుడి యొక్క సాంప్రదాయాలను పాటించలేదని బీఆర్ఎస్ నేతలపై కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు చేశారు. గర్భగుడి లోపలికి వెళ్లేముందు ఎలా ఉండాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తెలీదా అని ప్రశ్నించారు. గర్భగుడిలోకి వెళ్లే భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించి వెళ్లాలని గుడి వద్ద బోర్డు ఉంటుందన్నారు. దీన్ని ధిక్కరించి బీఆర్ఎస్ నేతలను గుడిలోకి వెళ్లారని విమర్శించారు. టెంపుల్ ముందు బోర్డు కనపడలేదా..కళ్ళు దొబ్బినాయా కేటీఆర్ అంటూ మండిపడ్డారు. అసలు కేసీఆర్ కొడుకు కేటీఆర్ దేవుడిని నమ్ముతారా.. ఆయన అతి పెద్ద నాస్తికుడు అంటూ వ్యాఖ్యలు చేశారు. గుడికి వెళ్లిన వారిలో సంగం మంది నాస్తికులే కాబట్టి అక్కడి సాంప్రదాయాలను పాటించలేదని మండిపడ్డారు. ఇది పూర్తి హిందూ ధర్మాన్ని అవమానించినట్లే అని అన్నారు. తాము ఉన్నామని చెప్పుకోవ డానికి బీఆర్ఎస్ ఇన్ని పాట్లు పడుతోందన్నారు. కాళేశ్వరం సందర్శించి ఏం సాధించారని ప్రశ్నించారు. తప్పు జరలేదు అన్న విషయాన్ని కూడా చెప్పలేకపోయారన్నారు. కొండను తవ్వి ఎలుకను కూడా పట్టుకోలేకపోయారని ఎద్దేవా చేశారు. అక్కడకు వెళ్లి కేవలం దేవుడిని అవమానించడం తప్ప సాధించింది ఏమీ లేదన్నారు. హిందూ సమాజానికి బీఆర్ఎస్ క్షమాపణలు చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఎన్డీఎస్ఏకు పోలవరంపై లేని శ్రద్ధ కాళేశ్వరంపై ఎందుకన్న కేటీఆర్ వ్యాఖ్యలపై బండి మండిపాడ్డారు. కాళేశ్వరంలో తప్పు జరిగిందని కేటీఆర్ ఒప్పుకున్నట్టేనా అని ప్రశ్నించారు. పోలవరానికి కాళేశ్వరంకు లింక్ ఎందుకు అని అడిగారు. పోలవరంలో తప్పు జరిగితే.. ఫిర్యాదు చెయ్యి కేటీఆర్ అని అన్నారు. కాళేశ్వరంలో కేసీఆర్ లక్ష కోట్లు తిన్నారని దుయ్యబట్టారు. అవకాశం ఉంటే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో బీఆర్ఎస్ కలిసినా ఆశ్చర్యపోనవసరం లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ గురించి ప్రజల్లో చర్చ లేదన్నారు. ఎమ్మెల్యేలు ఒక్కొక్కరుగా బీఆర్ఎస్‌ను వీడుతున్నారన్నారు. తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ఒక్కటయ్యారని... బీజేపీ ఎమ్మెల్యేలు హీరోలుగా ఫైట్ చేశారన్నారు. వికసిత్ భారత్ అజెండాగా నీగి ఆయోగ్ సమావేశం ఈరోజు జరగబోతోందని తెలిపారు. 2047 భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చడమే లక్ష్యంగా ఈ సమావేశం జరుగుతోంది. అన్ని రాష్ట్రాలు ఇందులో పాల్గొని సలహాలు ఇవ్వాలని అన్నారు. ఇందులో పాల్గొనేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇబ్బంది ఏంటని

ప్రశ్నించారు. అసెంబ్లీ వేదికగా కేంద్రాన్ని దూషించారు కాబట్టే.. తిరిగి మొహం చెల్లక నీతి ఆయోగ్ సమావేశానికి కాంగ్రెస్ హాజరు కావడంలేదని అన్నారు. ఇది ముమ్మాటికి తెలంగాణ రాష్ట్రాన్ని నష్టాన్ని చేకూరుస్తుందని కేంద్రమంత్రి వెల్లడించారు.. కొంత మంది మంత్రుల భాషను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. విమర్శలు చేయాలి తప్ప వ్యంగ్య వ్యాఖ్యలు సరికాదని.. గత ప్రభుత్వం మాదరిగా ఇప్పటి ప్రభుత్వంలోని మంత్రులు కూడా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి బీజేపీపై విమర్శలు గుప్పిస్తారన్నారు. కేంద్ర సహకారాన్ని కేసీఆర్ తీసుకోలేదని.. అందుకు రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని కొత్త అసెంబ్లీ సాక్షిగా మంత్రులే దుయ్యబట్టారని తెలిపారు. గత పదేళ్లుగా కేసీఆర్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ మాట్లాడలేదన్నారు. గత పదేళ్లలో తెలంగాణకు కేంద్రం పదిలక్షల నిధులను కేటాయించిందని వెల్లడించారు. గత ఏడాది తెలంగాణ పర్యాటనలో భాగంగా పలు జిల్లాలో అనేక అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు చేశారన్నారు. కమిషన్లకు కక్కుర్తి పడి కేంద్రం నుంచి కాకుండా పక్క రాష్ట్రాల నుంచి ఎక్కువ ధరకు కేసీఆర్ కరెంట్‌ను కొనుగోలు చేశారని మండిపడ్డారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ కూడా కేంద్రానికి సహకారం అందిస్తారా? లేక గత ప్రభుత్వం మాదిరిగానే ఎక్కువ ధరకు విద్యుత్‌ను కొనుగోలు చేస్తారా అని ప్రశ్నించారు. కేసీఆర్ కొడుకు కేటీఆర్ అహంకారం ఏమాత్రం తగ్గలేదన్నారు. గతంలో షాడో సీఎంగా ఉన్న నువ్వు.. వరంగల్ టెక్స్‌టైల్ పార్క్‌ను ఏర్పాటు చేసినప్పుడు సిరిసిల్లలో టెక్స్‌టైల్ పార్క్ పెట్టాలని కేంద్రాన్ని గతంలో ఎందుకు అడగలేదని ప్రశ్నించారు. నిన్నటి రాష్ట్ర బడ్జెట్‌లో సిరిసిల్ల రాష్ట్ర పరిశ్రమపై ఎందుకు ప్రస్తావించలేదని నిలదీశారు. తెలంగాణకు కేంద్రం ఎంతో చేసినప్పటికీ నిన్నటి అసెంబ్లీలో కేంద్రానికి వ్యతిరేకంగా శాసనసభ తీర్మానం చేయడం దుర్మార్గమన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమా?.. లేక కోట్లాటలా అని ప్రశ్నించారు. కేసీఆర్ పంధాన్నే నేడు కాంగ్రెస్ సర్కార్ పాటిస్తోందని విరుచుకుపడ్డారు.

# ఆధారాలు చూపించండి



**హైదరాబాద్,నేటిధాత్రి:**

మల్లు భట్టివిక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఒక రాజకీయ ప్రసంగంలా ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. ఆదాయాం చూపకుండా కేటాయింపులు చేశారు. ఎక్సైజ్ ఆదాయం గతం కన్నా మిన్నగా చూపారు. అభూత కల్పనలతో మసిపూసి మారేడుగాయ చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన బాగాలేదని మాటలు చెబితే సరిపోతుందా అని ప్రశ్నించారు. రూ.4.5 లక్షలు లేని జీఎస్‌డీపీని రూ.14 లక్షలకు తీసుకెళ్లింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. అసెంబ్లీలో బడ్జెట్‌పై సాధారణ చర్చను ఆయన ప్రారంభించారు. గత ప్రభుత్వ పాలన బాగాలేదని ఆధారాలు చూపించాలని డిమాండ్ చేశారు. పదేండ్ల పాలనలో ఉన్న సమాచారాన్ని తొలగించారు. కంప్యూటర్ నుంచి తొలగిస్తారేమో కానీ, ప్రజల మెదడు నుంచి తొలగించలేరని పేర్కొన్నారు. అక్షరాలను తొలగిస్తారేమో కానీ, అనుభవాల్ని తొలగించలేరన్నారు. బీఆర్ఎస్ శ్రమను, కాంగ్రెస్ ఎనిమిది నెలల డ్రామాలను ప్రజలు చూస్తున్నారని చెప్పారు. రాష్ట్ర బడ్జెట్ మొత్తం అవాస్తవాలతో నిండి ఉంది. ట్యాక్స్ రెవెన్యూ ఎక్కువ వస్తుందని బడ్జెట్లో పెట్టారు. పన్నేతర ఆదాయంలో రూ.35 వేల కోట్లు వస్తుందని చూపించారు. ఎలా వస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు. విధానాల రూపకల్పన కంటే బీఆర్ఎస్‌ను తిట్టడంపైనే ఎక్కువ దృష్టిపెట్టారన్నారు. గతంలో రుణమాఫీ కోసం భూములు అమ్మితే భట్టివిక్రమార్క, శ్రీధర్‌బాబు విమర్శించారు. ఇప్పుడు రూ.10 వేల కోట్ల విలువ చేసే భూములు అమ్మి నిధులు సమీకరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మీ మాటపై గౌరవం ఉంటే భూములు అమ్ముకునే ప్రతిపాదన ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సాధ్యంకాని తరహాలో ఆదాయం ఎక్కువ చూపించారని, తప్పనిసరి ఖర్చులను తక్కువ చేసి చూపించారన్నారు. ఏకకాలంలో రుణమాఫీ అన్నారు. బడ్జెట్లో రూ.26 వేల కోట్లు మాత్రమే వస్తున్నది. ఆలస్యం అయిందని రైతుల నుంచి వడ్డీ వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం ఆలస్యం చేసి వడ్డీ భారాన్ని రైతులపై మోపుతున్నదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో 200 వందల పింఛన్ ఇస్తే బీఆర్ఎస్ పాలనలో రూ.2వేలకు పెంచామని తెలిపారు. అధికారంలోకి రాకముందు రూ.4 వేలు పింఛన్ ఇస్తామన్నారు. ఆ 4 వేల పింఛన్ ఇంకా నాలుక మీదనే ఉందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర బడ్జెట్ అవాస్తవాలతో నిండి ఉంది. ట్యాక్స్ రెవెన్యూ ఎక్కువ వస్తుందని బడ్జెట్లో పెట్టారు. విధానాల రూపకల్పన కంటే మమ్మల్ని తిట్టడంపైనే ఎక్కువ దృష్టి పెట్టారు. నాన్ ట్యాక్స్ రెవెన్యూలో రూ.35 వేల కోట్లు వస్తుందని బ్జడెట్‌లో చూపారు. తప్పనిసరి ఖర్చులను తక్కువ చేసి చూపారు. ఏకకాలంలో రుణమాఫీ అన్నారు. బ్జడెట్‌లో రూ.26 వేల కోట్లు మాత్రమే వస్తోంది. ఆలస్యం అయిందని వడ్డీ రైతుల నుంచి వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం ఆలస్యం చేసి వడ్డీ భారాన్ని రైతులపై మోపుతోందని హరీశ్‌రావు విమర్శించారు. మంత్రి కోమటిరెడ్డి హాఫ్ నాలెడ్జ్‌తో మాట్లాడుతున్నారని హరీశ్ రావు అన్నారు. గతంలో డబ్బులిచ్చి టీపీసీసీ తెచ్చుకున్నారని అనలేదా అని ప్రశ్నించారు. బస్సులు సరిపోక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. బస్సులు లేని 15 వందల గ్రామాలకు బస్సులు నడపాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. మహాలక్ష్మీ పథకాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మద్దతు ధర సన్నాలకు మాత్రమేనని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని విమర్శించారు. రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు. తెలంగాణలో 90 శాతం దొడ్డు వడ్లు పండిస్తారని, దొడ్డు రకానికి బోనస్ ఇవ్వాలన్నారు. గృహజ్యోతి పథకంలో ఇబ్బందులున్నాయని, యువ వికాసం పథకంపై బ్జడెట్‌లో అసలు చర్చే లేదన్నారు. చేయూత గురించి ప్రభుత్వం మాటైనా మాట్లాడటం లేదని విమర్శించారు.

# టీజీ ఎడ్‌సెట్, టీజీ పీఈసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్ ,నేటిధాత్రి:**

టీజీ ఎడ్‌సెట్, టీజీ పీఈసెట్ కౌన్సెలింగ్‌కు సంబంధించి ఉన్నత విద్యామండలి షెడ్యూల్ విడుదల చేసింది. టీజీ ఎడ్‌సెట్ ద్వారా బీఈడీ కాలేజీల్లో, పీఈసెట్ ద్వారా ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీల్లో ప్రవేశాలు కల్పించనున్నారు. ఎడ్‌సెట్, పీఈసెట్ కోర్సుల్లో ప్రవేశాలకు ఈ నెల 31 నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది.




## ఎడ్‌సెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్..

అర్హులైన అభ్యర్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిమిత్తం ఆగస్టు 8వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఈ తేదీల్లోనే అభ్యర్థుల సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయనున్నారు. 12 నుంచి 16వ తేదీ మధ్యలో ఎన్‌సీసీ, సీఏపీ, పీహెచ్, స్పోర్ట్స్ అభ్యర్థుల సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయనున్నారు. 21న అర్హత గల అభ్యర్థుల జాబితాను విడుదల చేయనున్నారు. 22 నుంచి 23వ తేదీ వరకు అర్హులు వెబ్ ఆప్షన్స్ ఇచ్చుకోవచ్చు. 24న వెబ్ ఆప్షన్స్‌ను ఎడిట్ చేసుకునేందుకు అవకాశం కల్పించారు. 30వ తేదీన ఫస్ట్ ఫేజ్ సీట్ల కేటాయింపు జాబితా విడుదల చేయనున్నారు. సీట్లు పొందిన అభ్యర్థులు 31 నుంచి సెప్టెంబర్ 4వ తేదీ వరకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఆయా కాలేజీల్లో రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. ఆగస్టు 31 నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయి.

## పీఈసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్..

అర్హులైన అభ్యర్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిమిత్తం ఆగస్టు 7వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఈ తేదీల్లోనే అభ్యర్థుల సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయనున్నారు. 13 నుంచి 14వ తేదీ మధ్యలో ఎన్‌సీసీ, సీఏపీ, పీహెచ్, స్పోర్ట్స్ అభ్యర్థుల సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయనున్నారు. 14న అర్హత గల అభ్యర్థుల జాబితాను విడుదల చేయనున్నారు. 16 నుంచి 17వ తేదీ వరకు అర్హులు వెబ్ ఆప్షన్స్ ఇచ్చుకోవచ్చు. 18న వెబ్ ఆప్షన్స్‌ను ఎడిట్ చేసుకునేందుకు అవకాశం కల్పించారు. 20వ తేదీన ఫస్ట్ ఫేజ్ సీట్ల కేటాయింపు జాబితా విడుదల చేయనున్నారు. సీట్లు పొందిన అభ్యర్థులు 21 నుంచి 24వ తేదీ వరకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఆయా కాలేజీల్లో రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. ఆగస్టు 27 నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయి.

# అధ్యక్షా ఆయనకు హాఫ్ నాలెడ్జ్

## మంత్రి కోమటిరెడ్డిపై హరీశ్ రావు ఫైర్



**హైదరాబాద్,నేటిధాత్రి:**

మంత్రి కోమటిరెడ్డి హాఫ్ నాలెడ్జ్‌తో మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. గతంలో డబ్బులిచ్చి టీపీసీసీ తెచ్చుకున్నారని అనలేదా అని ప్రశ్నించారు. బస్సులు సరిపోక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. బస్సులు లేని 15 వందల గ్రామాలకు బస్సులు నడపాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో బడ్జెట్‌పై సాధారణ చర్చను హరీశ్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా బడ్జెట్ ప్రసంగం ఒక రాజకీయ ప్రసంగంలా ఉందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన బాగాలేదని మాటలు చెబితే సరిపోతుందా? ప్రశ్నించారు. రూ.4.5 లక్షలు లేని జీఎస్‌డీపీని రూ.14 లక్షలకు తీసుకెళ్లింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. అసెంబ్లీలో బడ్జెట్‌పై సాధారణ చర్చను ఆయన ప్రారంభించారు. గత ప్రభుత్వ పాలన బాగాలేదని ఆధారాలు చూపించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి కలుగజేసుకుని బీఆర్ఎస్ పాలనలో ఒక్క హామీ నెరవేర్చలేదని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు వచ్చి పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. 24 గంటల కరెంట్ ఎక్కడిచ్చారో చెప్పాలన్నారు. దీనికి హరీశ్ రావు మంత్రి కోమటిరెడ్డికి కౌంటర్ ఇచ్చారు. కోమటిరెడ్డి హాఫ్ నాలెడ్జ్‌తో మాట్లాడుతున్నారని విమర్శించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. మహాలక్ష్మీ పథకాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మద్దతు ధర సన్నాలకు మాత్రమేనని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని విమర్శించారు. రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు. తెలంగాణలో 90 శాతం దొడ్డు వడ్లు పండిస్తారని, దొడ్డు రకానికి బోనస్ ఇవ్వాలన్నారు. గృహజ్యోతి పథకంలో ఇబ్బందులున్నాయని, యువ వికాసం పథకంపై బడ్జెట్‌లో అసలు చర్చే లేదన్నారు. చేయూత గురించి ప్రభుత్వం మాటైనా మాట్లాడటం లేదని విమర్శించారు.

# మాట ఇస్తున్నా.. నాలుగేళ్లలో పూర్తి చేస్తాం

## పాతబస్తీ మెట్రో నిర్మాణాన్ని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది: రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,నేటిధాత్రి:**
పాతబస్తీ మెట్రో నిర్మాణాన్ని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పాత బస్తీలో మెట్రో నిర్మాణంపై ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ చేసిన వ్యాఖ్యలపై సీఎం మాట్లాడుతూ...పాతబస్తీ అంటే ఓల్డ్ సిటీ కాదని.. అది ఒరిజినల్ సిటీ అని పేర్కొన్నారు. జైపాల్ రెడ్డి కేంద్ర అర్బన్ డెవలప్‌మెంట్ మంత్రిగా వయబుల్ గ్యాప్ ఫండ్ తీసుకువచ్చి హైదరాబాద్ మెట్రో నిర్మాణానికి కృషి చేశారని తెలిపారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఓల్డ్ సిటీకి మెట్రో రైల్ అందుబాటులోకి తీసుకురాలేదన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పాతబస్తీ మెట్రోకు శంఖుస్థాపన చేశామన్నారు. రెండో దశలో 78 కి.మీ మెట్రో ప్రాజెక్టు కోసం కేంద్రానికి నివేదిక సమర్పించామన్నారు. నాలుగేళ్లలో ఓల్డ్ సిటీ మెట్రో పనులు పూర్తి చేసే బాధ్యత తమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

అక్బరుద్దీన్‌కు మాట ఇస్తున్నా....

"అక్బరుద్దీన్ ఆరోపణల్లో వాస్తవం లేదు.. ఎన్నికల ప్రచారంలో చిన్నపిల్లలను ప్రచారంలో వినియోగించారని అమిత్ షా, కిషన్ రెడ్డిపై ఫిర్యాదు చేసేందే కాంగ్రెస్. ఎవరు ఔనన్నా కాదన్నా మోదీ దేశానికి ప్రధానమంత్రి... ఆయన రాష్ట్రాలన్నింటికి పెద్దన్నలాంటి వారు. గుజరాత్, బీహార్‌లా తెలంగాణకు నిధులు ఇవ్వాలని ఆయన్ను కోరాం. వివక్ష చూపకుండా పెద్దన్నలా వ్యవహరించి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేసాం. ఈ మాటలు నేను ఎక్కడో చెవిలో చెప్పలేదు. ఆదిలాబాద్ సభలో అందరి ముందే చెప్పా. రాజకీయ ప్రయోజనం కోసం కాదు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే మోదీని పెద్దన్నలా వ్యవహరించాలని చెప్పా. ఓల్డ్ సిటీని ఇస్తాంబుల్ చేస్తామని మేం మాటలతో కాలయపన చేయం. అక్బరుద్దీన్‌కు నేను మాట ఇస్తున్నా. 2029 ఎన్నికల నాటికి మెట్రో రైల్‌లో ఓల్డ్ సిటీలో తిరుగుతాం.. మేం ఏం చెప్పామో అది చేసి తీరుతాం. కేంద్రం నిధులు ఇచ్చినా. ఇవ్వకపోయినా ఓల్డ్ సిటీ మెట్రో పూర్తిచేస్తాం" అని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

మెట్రో నిర్మాణంపై ఎల్ అండ్ టీతో చర్చలు జరుగుతున్నాయన్నారు. హైటెక్ సిటీ నుంచి ఎయిర్‌పోర్ట్ వరకు నిర్మాణానికి టెండర్లు గత ప్రభుత్వం పిలిచిందన్నారు. పాతబస్తీలో మెట్రో నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎయిర్‌పోర్ట్ వరకు 33 కి.మీ. నిర్మాణానికి టెండర్లు వేశామని.. స్థిరాస్తి సంస్థలకు మేలు చేసేందుకే..ఆ మార్గంలో మెట్రో అని తనపై విమర్శలు చేస్తున్నారన్నారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ నుంచి ఎయిర్‌పోర్టుకు మంచి రోడ్లు ఉన్నాయన్నారు. ఎల్బీనగర్ నుంచి ఎయిర్‌పోర్టుకు కాంగ్రెస్ ప్రభుత్వం మెట్రో నిర్మించనుందన్నారు. పాతబస్తీ ప్రజలకు మేలు కలిగేలా చాంద్రాయణగుట్ట మీదుగా మెట్రో నిర్మాణం ఉంటుందన్నారు. రెండో దశ మెట్రో నిర్మాణానికి నిధులు కోరితే.. కేంద్రం రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు. రెండో దశ మెట్రో నిర్మాణానికి భూసేకరణను ఇప్పటికే మొదలుపెటామన్నారు. పాతబస్తీ, ఎయిర్‌పోర్ట్‌కు మెట్రోను కచ్చితంగా నిర్మించి తీరుతామని రేవంత్ వెల్లడించారు.

# కరెంట్ కోతలపై శాసనసభలో భట్టికి హరీశ్‌రావు సవాల్..



**హైదరాబాద్,నేటిధాత్రి:**
రాష్ట్రంలో కొనసాగుతున్న కరెంట్ కోతలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు కడిగి పారేశారు. భట్టి విక్రమార్క, నేను ఇద్దరం కలిసి అసెంబ్లీ ముందట ఉన్న గన్‌పార్క్ వద్దకు వెళ్దాం.. బీఆర్ఎస్ పాలనలో కరెంట్ కోతలు లేకుండా మంచిగా ఉన్నదా? ఇప్పుడు మంచిగా ఉందా అని ప్రజలను అడుగుదాం.. దీని సిద్ధమా అని హరీశ్‌రావు శాసనసభలోనే సవాల్ విసిరారు. హరీశ్‌రావు సవాల్‌పై అధికారం పక్షం స్పందించకుండా రేవంత్ సర్కార్ తోక ముడిచింది. రాష్ట్ర శాసనసభలో బడ్జెట్‌పై సాధారణ చర్చ సందర్భంగా హరీశ్‌రావు ప్రభుత్వాన్ని పలు అంశాల పట్ల నిలదీశారు.

ఏ ప్రభుత్వమైతే ఇతరులను ఎక్కువగా నిందిస్తుందో, ఆ ప్రభుత్వం తన అసమర్థతను, వైఫల్యాలను బయటపెట్టుకుంటుందని హరీశ్‌రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ గురించి వ్యాఖ్యానించడానికి ఈ మాటలు సరిగ్గా సరిపోతాయి. బడ్జెట్ ప్రసంగమంతా బీఆర్ఎస్‌ను తిట్టిపోయడం కోసమే తయారు చేసినట్లుంది. రాజకీయ కరపత్రం లాగా ఉంది. బడ్జెట్ ప్రసంగానికి ఉండాల్సిన గంభీరత గానీ, దార్శనికత గానీ ఏమాత్రం లేదు. ఫార్ములేషన్ ఆఫ్ పాలసీ కన్నా, హ్యుమిలియేషన్ ఆఫ్ అపోజిషన్మీదనే ఎక్కువ దృష్టి కేంద్రీకరించారు. నేను సూటిగా ఒక మాట అడుగుతున్నా. ఎన్ని రోజులు మా పేరు చెప్పి బతుకుతరు. మీరు చేసింది ఏందో, చెయ్యబోయేదిఏందో గది చెప్పరాదు. 8 నెలలు గడుస్తున్నయి అధ్యక్షా. మన రాష్ట్రంలో దశ, దిశ లేని పాలన నడుస్తున్నది. ఈ రోజు వరకు ఒక్క పాలసీని సమగ్రంగా రూపొందించలేదు, ప్రజలకు వెల్లడించలేదు. ఎంతసేపు ఉత్త రాజకీయ రొద, కాయగొరుకుడు మాటలు. ఏమి లేని విస్తరాకుకుఎగురుడు ఎక్కువ అనే సామెత గుర్తుకువస్తుంది. విజన్లేదు, విషయం లేదు, ఇప్పటివరకు సాధించిన ఒక విజయం లేదు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

### ఇంత కన్ఫ్యూజనా? ఇంత కుట్రనా?

ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క స్వీపింగ్ కామెంట్స్ చేయడంలో సిద్ధ హస్తులని ఈ బడ్జెట్ నిరూపిస్తుంది. ఒకవైపు బీఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్ళలో అన్ని రంగాలలో పూర్తిగా వైఫల్యం చెందింది అని రాశారు. మరోవైపు ఇదే బడ్జెట్‌లో రాష్ట్ర తలసరి ఆదాయం రూ. 3,47,229 అని పేర్కొన్నారు. ఇంత సెల్ఫ్ కాంట్రడిక్షనా? ఇంత కన్ఫ్యూజనా? ఇంత కుట్రనా? 2014 లో తలసరి ఆదాయంలో తెలంగాణ 11వ స్థానంలో ఉండేది. గోవా, సిక్కిం మినహా దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిపాం. తలసరి ఆదాయం ఇంత గొప్పగా మా పాలనలో పెరిగిందా? ఎనిమిది నెలల మీ పాలనలో పెరిగిందా? గుండెల మీద చెయ్యి వేసుకొని చెప్తరా భట్టి గారూ? అని హరీశ్‌రావు నిలదీశారు.

### చెయ్యి పార్టీ వాళ్లు చెవిలో పుష్పగుచ్చాలు పెడుతరని భట్టి ప్రసంగం విన్నంక అర్థమైంది

నాలుగున్నర లక్షలు లేని జీఎస్డీపీని పద్నాలుగున్నర లక్షల పైకి తీసకపోయింది బీఆర్ఎస్ పాలనా? మీ కాంగ్రెస్ పాలనా? 2014లో దేశ జీడీపిలో తెలంగాణ కాంట్రిబ్యూషన్ 4.1 శాతం. పదేళ్లలో 5 శాతానికి పోయింది. ఇది పదేండ్ల మా శ్రమ ఫలితమా? ఎనిమిది నెలల మీ డ్రామా ఫలితమా? 2013-14లో కోటి 7లక్షలున్న పంటల ఉత్పత్తిని, 4కోట్ల టన్నులకు తీసుకుపోయింది మా పరిపాలనా? మీ పరిపాలనా? మేము వ్యవసాయానికి ఏం చెయ్యకుండనే నాలుగు రెట్లు ఎక్కువ పంట పండిందా? చెయ్యి పార్టీ వాళ్లు చెవిలో పుష్పగుచ్చాలు పెడుతరని భట్టి ప్రసంగం విన్నంక అర్థమైంది. రెండేండ్ల వ్యవధిలో అన్ని రంగాలకు 24 గంటల కరెంట్ ఇచ్చే స్థాయికి తీసుకుపోయామని హరీశ్‌రావు తెలిపారు.

### పది నిమిషాలల్ల మొత్తం ఖుల్లంఖుల్ల అయితది

ఐదు దశాబ్దాల కాంగ్రెస్ పరిపాలనలో తెలంగాణ స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం తిప్పితిప్పికొడితే 7778 మెగావాట్లు. పురోభివృద్ధి లేదని మీరు చెప్పిన ఒకే ఒక్క దశాబ్దంలో తెలంగాణ స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 19,483 మెగవాట్లకు పెరిగింది. మీరు చేసినదానికి మూడింతలు చేసినం. ఈ మధ్య అదనంగా 1400 మెగావాట్లు ఎన్టీపీసీ నుంచి వచ్చింది. మీ ఇందిరమ్మ రాజ్యంలో తలసరి విద్యుత్ వినియోగం ఎంతుండేదో తెలుసా కేవలం 1196 యూనిట్లు. అనుకున్నంత పురోభివృద్ధి సాధించలేదని గౌరవ ఆర్థిక మంత్రి పేర్కొన్న బీఆర్ఎస్ పరిపాలనలో తలసరి విద్యుత్ వినియోగం 2349 యూనిట్లకు పెరిగింది. గిదంత కాదు భట్టి గారు. గింత చర్చ, ఇన్ని సాక్ష్యాలు కూడా అవసరం లేదు. ఈరోజు పరిస్థితి గురించే మాట్లాడుకుందాం. స్పీకర్‌ను రిక్వెస్ట్ చేసి టీ బ్రేక్ తీసుకొని మీరు, నేను ఇదే అసెంబ్లీ ముందట ఉన్న గన్ పార్క్ చౌరస్తల ఓ పది నిమిషాలు నిలవడి వచ్చి పోయెటోళ్లను అడుగుదాం. కరెంట్ సరఫరా బీఆర్ఎస్ పరిపాలనల మంచిగున్నదా? కాంగ్రెస్ పరిపాలనల మంచిగున్నదా అని? పది నిమిషాలల్ల మొత్తం ఖుల్లంఖుల్ల అయితది. మాట్లాడితే అర్థం పరమార్థం ఉండాలె కదా అధ్యక్షా. కరెంట్ గురించి రేవంత్ రెడ్డి అప్పుడు టిడిపి ఎమ్మెల్యేగా ఉండి ఏమన్నారు. తన తండ్రి చనిపోతే ఊళ్లో దహన సంస్కారాలు చేసిన తర్వాత కరెంట్ లేక నీళ్లు లేక నెత్తిమీద నీళ్లు చల్లుకున్నా అని నాడు రేవంత్ అన్నరు. అలా ఉంది నాటి కరెంట్ పరిస్థితి. సీఎం, మంత్రుల మీటింగ్ లకు పోలీసులతో పాటు, కరెంటు వాళ్లు జనరేటర్లు పెట్టుకొని రెడీగా ఉంటున్నారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# రేవంత్ పాలనలో 500 హత్యలు.. 1800 రేప్‌లు..

# కాంగ్రెస్ సర్కార్‌పై నిప్పులు చెరిగిన హరీశ్‌రావు



**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణలో లా అండ్ ఆర్డర్ ఘోరంగా దెబ్బతిన్నదని కాంగ్రెస్ సర్కార్‌పై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. రేవంత్ పాలనలో ఈ 8 నెలల కాలంలో హత్యలు, అత్యాచారాలు పెరిగిపోయాయని మండిపడ్డారు. శాసనసభలో బడ్జెట్‌పై సాధారణ చర్చ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 8 నెలల్లో హత్యలు 500, డకాయిటీస్ 60, దోపిడీలు 400, దొంగతనం కేసులు 10 వేలు, రేప్ కేసులు 1800 నమోదైనట్లు హరీశ్‌రావు తెలిపారు. పోయిన ఒక్క నెలలోనే హైదారాబాద్ నగరంలో 28 మర్డర్లు జరిగాయని సభ దృష్టికి తీసుకొచ్చారు. రేవంత్ రెడ్డి తన వద్దే హోం శాఖ పెట్టుకుని ఏం చేస్తున్నారని హరీశ్‌రావు నిలదీశారు.

దేశంలోనే ఎక్కడ లేని విధంగా 10 లక్షల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి శాంతి భద్రతల నిర్వహణ సమర్థవంతంగా చేశామని హరీశ్‌రావు గుర్తు చేశారు. గంగా జమునా తెహజీబ్‌ను మత సామరస్యాన్ని కాపాడినం. కరువులు, కర్ఫ్యూలు లేని పరిపాలన అందించినం. మీరు రివ్యూలకోసం చాలా సౌకర్యంగా కూర్చుంటున్న పోలీస్ కమాండ్ కంట్రోల్ భవనం, సచివాలయ భవనం కూడా మా హయంలోనే నిర్మించామన్న సంగతి మరిచిపోకండి. మీరు వద్దన్నా ఆ భవనాలు మీకు గుర్తుచేస్తాయి. ముఖ్యమంత్రి గురువు సారీ సహచరుడైన చంద్రబాబు నాయుడు కూడా ఈ మధ్యనే హైదరాబాద్‌లో జరిగిన సభలో కేసీఆర్ హయాంలో హైదరాబాద్ చాలా అభివృద్ధి జరిగింది అని ప్రకటించారు. ప్రత్యర్థులు కూడా ప్రశంసించేలా మేము హైదరాబాద్‌ను అన్ని కోణాలలో అభివృద్ధి చేశాం. కుట్ర పూరితంగా మీరు కాదన్న మాత్రాన కళ్ళ ముందు కనిపిస్తున్న అభివృద్ధి అదృశ్యమై పోదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రతాపం చూసి..

# కాళోజీ నా గొడవ ఎంత ఘోషించిందో : హరీశ్‌రావు

**హైదరాబాద్ ,నేటిధాత్రి:**
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రతాపం చూసి పాపం కాళోజీ ఆత్మ ఎంత తల్లడిల్లిందో.. నా గొడవ ఎంత ఘోషించిందో అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. శాసనసభలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలోని మొదటి పేజీ చాప్టర్1, మొదటి లైన్లో చెప్పిందేమిటంటే 'పూర్తి స్థాయి ప్రజాస్వామిక పరిపాలన' అందిస్తామన్నరు. పూర్తి ప్రజాస్వామిక పాలన అంటే ప్రజల భావ ప్రకటనా స్వేచ్ఛకు, నిరసన తెలియజేసే హక్కుకు హామీపడతామనే కదా అధ్యక్షా? కానీ వాస్తవంలో జరుగుతున్నది ఏమిటి అధ్యక్షా..! అని రేవంత్ ప్రభుత్వాన్ని హరీశ్‌రావు నిలదీశారు.

చదువుల తల్లి నిలయమైన సిటీ సెంట్రల్ లైబ్రరీలో పరీక్షలకోసం విద్యార్థులు చదువుకుంటూ ఉంటే, అక్రమంగా పోలీసులు చొరబడి గేట్లకు తాళాలేసి విద్యార్థులను నిర్బంధించి, లాఠీలతో వీరంగం వేసి వీపులు చిట్ల గొట్టారు. ఈ సంఘటన చూసి సరస్వతీ దేవి కూడా కన్నీరు పెట్టుకొని ఉంటది. ఆ లైబ్రరీలో ఉన్న పుస్తకాల రచయితల ఆత్మలు ఘోషించి ఉంటాయి అధ్యక్షా. అందులో చంద్రబాబు నాయుడికి రేవంత్ రెడ్డి బహూకరించిన కాళోజీ నా గొడవ పుస్తకం కూడా ఉండే ఉంటది. రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రతాపం చూసి పాపం కాళోజీ ఆత్మ ఎంత తల్లడిల్లిందో. కాళోజీ నా గొడవ ఎంత ఘోషించిందో. ఒక నిరుద్యోగ విద్యార్థి సోషల్ మీడియాలో కాళోజీ కవిత పెట్టిండు. ఏమనంటే అధ్యక్షా.. "ఓటిచ్చునప్పుడే ఉండాలి బుద్ధి, ఎన్నుకొని తలబాదుకున్ననేమగును" ఇగ ఇంత కంటే నేను చెప్ప అధ్యక్షా అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

ఆదిలాబాద్‌లో రైతులు ఎరువులు అడిగినందుకు లాఠీచార్జే సమాధానం. నడిరోడ్డు మీద నిరుద్యోగులపై లాఠీలు ఝుళిపించడమేనా మీరు చెప్పిన పూర్తి స్థాయి ప్రజాస్వామ్యం. ఆర్ట్స్ కాలేజీలో జరుగుతున్న లాఠీచార్జిని చిత్రీకరిస్తున్న జర్నలిస్టును అసభ్య పదజాలంతో బూతులూ తిట్టి, కొట్టడమేనా కాంగ్రెస్ మార్కు ప్రజాస్వామ్యమా ? ఇందిరమ్మ పాలననా ? అంగన్‌వాడీలు, ఆశావర్కర్లు తమ డిమాండ్ల సాధన కోసం రోడ్డెక్కితే అణచివేతనే. ప్రతిపక్ష కార్యకర్తలపై ప్రతీకార దాడులు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు %-% నిలదీసిన వారిపై దాడులు. చివరికి సోషల్ మీడియాలో పోస్టులు పెడితే కూడా బెదిరింపూలూ, కేసులు. జైళ్లు. మొత్తం మీద కాంగ్రెస్ తెచ్చిన మార్పు ఎట్లా ఉందంటే విద్యార్థి నులకు ఇస్తామన్న స్కూటీలా లేదు. పోలీసులు విచ్చలవిడిగా ప్రయోగిస్తున్న లాఠీలా ఉంది. ఇదేనా మీరు చెప్పిన పూర్తి స్థాయి ప్రజాస్వామిక సుపరిపాలనా ముఖచిత్రం..? ప్రజల గొంతులు నొక్కేస్తూ, వీపులు వాయగొడుతూ ప్రజాపాలనఅని చెప్పుకోవడం మీకే చెల్లింది. ఎంతైనా ఎమర్జెన్సీ ప్రయోగించిన ఇందిరమ్మ రాజ్యం ఎట్లాఉండాలనోగట్లే ఉన్నది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

# దళిత ముఖ్యమంత్రి హామీ ఏమయ్యింది

▸▸ చీల్చి చెండాడుతానన్న ఆయన ఎక్కడ ▸▸ హరీష్ రావుకు కోమటిరెడ్డి కౌంటర్



**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్ పై చర్చ సందర్భంగా కాంగ్రెస్ , బీఆర్ఎస్ నేతల మధ్య మాటలయుద్ధం నడుస్తోంది. మంత్రి కోమటిరెడ్డి, మాజీ మంత్రి హరీశ్ ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకున్నారు. కోమటిరెడ్డిని హాఫ్ నాలెడ్జ్ అని హరీశ్ రావు అన్నారు. తెలంగాణ ప్రజలకు కోమటిరెడ్డి క్షమాపణ చెప్పాలన్నారు. దీనిపై సీరియస్ అయిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి...అసలు హరీశ్ కు నాలేడ్జే లేదని కౌంటర్ ఇచ్చారు. ఆకారాం పెరిగింది కానీ తెలివి లేదన్నారు. హరీశ్ క్షమాపణ చెప్పాలని అన్నారు. 24 గంటల కరెంట్ ఎక్కడ ఇచ్చారో హరీశ్ చెప్పాలని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. నల్లగొండ జిల్లాలో ఓ సబ్‌స్టేషన్ పరిశీలనకు వెళ్లి లాగ్ పరిశీలిస్తే బండారం బయటపడిందని అన్నారు.

దీంతో సబ్‌స్టేషన్లలో ఆనాటి ప్రబుత్వం లాగ్ బుక్కులను లాగేసుకుందని అన్నారు. బీఆర్ఎస్ నేతలు పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. దళితుడిని సీఎంను చేస్తానన్న కేసీఆర్ ఎందుకు చేయలేదన్నారు. డబుల్ ఇల్ల సంగతేంటని ప్రశ్నించారు. హరీశ్ మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందన్నారు. కేసీఆర్ రాలేకనే హరీశ్ ను సభకు పంపించారని చెప్పారు. సభలో ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతానన్న కేసీఆర్ సభకు రాలేదన్నారు. కేంద్ర బడ్జెట్ పై కేసీఆర్ ఎందుకు స్పందించలేదన్నారు. అబద్దాలు, గారడీలంటేనే బీఆర్ఎస్ అని చెప్పారు. హరీష్ రావు బ్జడెట్ పై కాకుండా రాజకీయాలు సభలో మాట్లాడుతున్నారని అన్నారు. ఉద్యమంలో కేసీఆర్ దళితున్ని సీఎం చేస్తా అన్నారు. దళితున్ని సీఎం చేయకపోతే తలనరుక్కుంటా అన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. బడ్జెట్‌పై చీల్చి చెండాడుతా అన్నారు కేసీఆర్.. ఈరోజు ఏం చీల్చుతారో అని నేను అసెంబ్లీకి వచ్చాను కానీ కేసీఆర్ రాలేదన్నారు. కేసీఆర్‌కు సభకు రావాలంటే భయం.. అందుకే వీళ్లను పంపాడన్నారు. గతంలో హరీష్ రావు ఒక డమ్మీ మంత్రి అన్నారు. కేసీఆర్ సభకు రాలేక హరీష్ రావును పంపారని అన్నారు. బీఆర్ఎస్ నేతలు వచ్చి పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 24 గంటల కరెంట్ ఎక్కడిచ్చారో చెప్పాలని ప్రశ్నించారు.

# బీఆర్ఎస్ హయాంలో 5వేల మందికి డబుల్ పెన్షన్లు

## ఆధారాలతో బయటపెడతానన్న మంత్రి సీతక్క

**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణ అసెంబ్లీలో మాటల యుద్ధం నడిచింది. బడ్జెట్ పై ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఇందుకు ధీటుగా ప్రభుత్వంలోని ఎమ్మెల్యేలు, మంత్రులు అంతే ధీటుగా సమాధానమిచ్చారు. ఈ క్రమంలోనే మంత్రి సీతక్క బీఆర్ఎస్ హయాంలో ఎన్నో అవినీతి అక్రమాలు జరిగాయని వాటన్నిటిని సరిచేస్తూ వస్తున్నామని చెప్పారు. పింఛన్ల విషయంలో ఎన్నో అవకతవకలు జరిగాయని తెలిపారు. 5 వేల మందికి డబుల్ పెన్షన్లు ఇచ్చారని చెప్పారు. అలాంటి వారి జాబితాను కూడా ప్రకటిస్తామని అన్నారు. ఆనాడు దివాళా తీయించి, అక్రమాలు చేసిన వారు ఇప్పుడు మాట్లాడుతున్న తీరు దారుణం అంటూ విమర్శలు గుప్పించారు. ఈ వ్యాఖ్యలకు హరీశ్ రావు స్పందిస్తూ తాము సరిగ్గా చేయలేదు కాబట్టే ప్రజలు తమను ప్రతిపక్షంలో కూర్చోబెట్టారని చెప్పారు.

# మేడిగడ్డపై దుష్ప్రచారం తగదు

## మాజీమంత్రి జగదీశ్ రెడ్డి విమర్శలు



**హైదరాబాద్,నేటిధాత్రి:**
వ్యవసాయంపై ఒక్క మంత్రికి కూడా అవగాహన లేదని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి విమర్శించారు. ఆంధ్రా బాసుల మోచేతి నీళ్లు తాగిన వీళ్లకు తెలంగాణ గురించి ఏం తెలుసని ఎద్దేవా చేశారు. కృష్ణా, గోదావరి నదులు ఆంధ్రా కోసమే పుట్టినట్లు గతంలో పాలకులు వ్యవహరించారని అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. నీళు ఎలా లిఫ్ట్ చేయాలో తెలిసే కేసీఆర్ కన్నెపల్లి వద్ద పంప్ హౌస్ నిర్మించారన్నారు. మేడిగడ్డకు ఏదో జరిగిందని ప్రభుత్వం చెబుతున్నది. ఇప్పుడు మేడిగడ్డ వద్ద 10 లక్షల క్యూసెక్కుల నీళ్లు వృథాగా పోతున్నాయని చెప్పారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, సింగూరు ప్రాజెక్టులు నీళ్లు లేక ఎండిపో తున్నాయని చెప్పారు. కోదాడ, సూర్యపేట నియోజకవర్గాల్లో రైతులు నీళ్ల కోసం ఎదురుచూ స్తున్నారని వెల్లడించారు. ఎన్‌డీఎస్ఏ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం సాకులు చెబుతున్నదని విమర్శించారు. ప్రభుత్వానికి నీళ్లు ఇచ్చే ఉద్దేశం లేదన్నారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి కాళేశ్వరంపై నాటకాలు ఆడుతున్నాయన్నారు. ఎన్‌డీఎస్ఏ హైదరాబాద్ రాకుండా ఢిల్లీ నుంచే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పినట్లు రిపోర్ట్ ఇచ్చిందని విమర్శించారు.

# నగర మౌలిక సదుపాయాలకు రూ.10 వేల కోట్లు

## నగరానికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేసిందేమిటి మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణ బడ్జెట్‌లో హైదరాబాద్ నగర మౌలిక సదుపాయాలకు రూ.10 వేల కోట్లు కేటాయించినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. నగర అభివృద్ధికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిధులు కేటాయించినట్లు చెప్పారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హైదరాబాద్ నగరం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారని చెప్పారు. గతంలో టూరిజం మంత్రిగా ఉన్న ఆయన నగరానికి ఒక్క రూపాయి తీసుకురాలేదని విమర్శించారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి కిషన్‌రెడ్డి ఎన్ని నిధులు తెస్తారో చెప్పాలి. ఎంపీలుగా ప్రాతినిధ్యం వహిస్తున్న నగరానికి రూపాయి తీసుకురాలేని వాళ్లకు కేంద్ర మంత్రులుగా ఉండే అర్హత లేదు. కేంద్రం తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చింది. కేంద్రం నిధులు ఇవ్వలేదని మేం అంటుంటే.. భాజపా వాళ్లు మా దిష్టిబొమ్మలు తగులబెడుతున్నారు. కిషన్‌రెడ్డి అఖిలపక్షాన్ని మోదీ వద్దకు తీసుకువెళ్తే రావడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. విభజన హామీలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత భాజపా ప్రభుత్వంపై ఉంది. హైదరాబాద్ నగరానికి కేంద్రం ఏం ఇస్తుందో కిషన్‌రెడ్డి చెప్పాలి. బలహీన వర్గాల రిజర్వేషన్లకు ఇబ్బందులు లేకుండానే గ్రామ పంచాయతీ ఎన్నికలకు వెళ్తాం. కేంద్ర బ్జడెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయం నేపథ్యంలో నీతి ఆయోగ్ సమావేశానికి వెళ్లకుండా నిరసన తెలుపుతున్నాం. కాంగ్రెస్ హయాంలోనే ఎల్లంపల్లి పూర్తి అయింది. తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు కట్టకపోవడంతో మనకు నష్టం జరిగింది. విహారయాత్రలకు వెళ్లినట్లు కాళేశ్వరం ప్రాజెక్టుకు భారాస నేతలు వెళ్లారు. రైతులను కాపాడే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# భద్రాచలం వద్ద గోదావరి ఉధృతి

## రెండో ప్రమాద హెచ్చరిక జారీ



**భద్రాచలం,నేటిధాత్రి:**
భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం క్రమంగా పెరుగుతోంది. శనివారం మధ్యాహ్నం 12 గంటలకు 52.1 అడుగుకు చేరుకుంది. ప్రస్తుతం రెండో ప్రమాద హెచ్చరిక అమల్లో ఉంది. 53 అడుగులకు చేరుకుంటే మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు. భద్రాచలం నుంచి చుట్టుపక్కల ప్రాంతాలకు రవాణా స్తంభించింది. దుమ్ముగూడెం వెళ్లే రహదారిలో ప్రధాన రహదారులు నీట మునగడంతో రాకపోకలు నిలిచిపోయాయి. స్థానిక ఏఎంసీ కాలనీ చుట్టుపక్కల బ్యాక్ వాటర్ చేరుకోవడంతో బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించారు. ప్రమాద స్థాయిలో వరద ప్రవాహం ఉండడంతో క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ జితేష్ ప్రకటించారు. ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఇప్పటికే సూచించారు. లోతట్టు ప్రాంత వాసులను సురక్షిత సురక్షిత ప్రాంతాలకు తరలించేలా చర్యలు చేపట్టారు. కాగా, గోదవారి ఉధృతితో దుమ్ముగూడెం, పర్ణశాల వద్ద గోదావరి నీటిమట్టం 25 అడుగులు దాటింది. దీంతో భద్రాచలం, దుమ్ముగూడెం మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. సున్నంబట్టి రోడ్డుపైకి గోదావరి నీరు చేరడంతో స్థానికులు తీవ్ర ఇంబ్బందులు ఎదుర్కొంటున్నారు. భద్రాచలంలోని ఏఎంసీ కాలనీ శివారులో ఇండ్లలోకి వరద నీరు చేరింది.

# నిరంకుశ పాలనతో రాష్ట్రాలు కుదేలు

## ప్రజాగ్రహంలో కొట్టుకుపోయిన నేతలు

## ఆత్మవిమర్శతో పాలన చేస్తేనే అభివృద్ధి



**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
అధికారం శాశ్వతమని ఏ రాజకీయ పార్టీ అయినా అనుకుంటే పొరపాటు. వివిధ రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు ఆర్థిక క్రమశిక్షణతో పాటు,రాజకీయ క్రమశిక్షణ కూడా పాటించకుంటే మట్టికరచి పోతాయని గతంలో అనేక సందర్భాల్లో చూశాం. ఇటీవలి ఎన్నికల్లో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇదే జరిగింది. నిరంకుశంగా పాలించి, అప్పులను మిగిల్చిన నేతల్లో పాశ్చాత్తాపం కానరావడం లేదు. వీరి పాలన దేశానికి ఓ హెచ్చరిక కావాలి. ప్రజలు క్షేత్రంగా చేసుకుని పాలన చేయాలి. ప్రజాగ్రహంలో ఎన్టీఆర్ లాంటి వారు కూడా కొట్టుకు పోయారు. ఎపిలో జగన్ ప్రభుత్వం విపక్షాలను అణచివేయడం, కేసులు పెట్టడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నందుకు యమూల్యం చెల్లించుకుంది. తాను పుట్టి పెరిగిన పార్టీలను అణగ దొక్కడంలో కెసిఆర్ ఎలాంటి వెనకడుగు వేయలేదని రాష్ట్ర రాజకీయాలను చూస్తే అర్థం చేసుకోవచ్చు. కాంగ్రెస్, టిడిపిలు తెలంగాణలో ఉనికి లేకుండా పోవాలని కెసిఆర్ వేసిన ఎత్తుగడలు ఫలించలేదు. ఇప్పుడు ఆయనకే ఉనికిలేకుండా పోయింది. ఇక తెలంగాణలో తొలుత తెలుగుదేశం పార్టీని, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీని కోలుకోకుండా దెబ్బతీసిన కేసీఆర్, ఇప్పుడు ఇంతటి విపత్కర ఎదుర్కోవాల్సి వస్తుందిన ఊహించి ఉండక పోవచ్చు. విపక్షాలు పుంజుకోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. ఓ రకంగా అది కెసిఆర్ వైఫల్యంగానే చూడాలి. ప్రజల్లో నిరసనలు నివురుగప్పితే నాయకుడనేవాడు ఏ పార్టీలో అయినా పుట్టుకుని వస్తారని గమనించాలి. ఈ కారణంగా కేసీఆర్‌కు ప్రత్యామ్నాయం కావాలనుకున్న వారికి కాంగ్రెస్ పార్టీ కనిపించింది. రేవంత్ రెడ్డిని ప్రత్యమ్నాయ నేతగా చూసి ఎన్నకున్నారు. అయినా కెసిఆర్ ఆయన కుటుంబ పార్టీలో మార్పు కానరావడం లేదు. ఎపిలో కూడా అరాచక పాలన సాగించిన జగన్ ఇప్పుడు టిడిపి ప్రభుత్వం అరాచకం చేస్తోదని గగ్గోలు పెడుతున్నారు. ప్రజలు ఓటుతో పక్కకు తప్పించడంతో కళ్లు బైర్లు కమ్మాయి. ప్రజాస్వామ్యం గురించి ఇప్పుడు జగన్ పలవరిస్తున్నారు. బెంగాల్లో కమ్యూని స్టులు ఇదే ధోరణిలో 30ఏళ్లపాటు రాజ్యమేలారు. తమకు తిరుగు లేదన్న ధోరణిలో వారు ప్రజల ఆశలను, ఆకాంక్షలను పట్టించు కోలేదు. తమ నిరంకుశ పాలనకు ప్రజాస్వామ్యం, అభివృద్ధి ముసుగేసారు. కానీ అక్కడా మమతా బెనర్జీ లాంటి వారు పుట్టుకుని వచ్చారు. కమ్యూనిస్టులను కూకటి వేళ్లతో పెకిలించారు. అయితే ఆమె కూడా అదే ధోరణిలో నిరంకుశ పాలన సాగించడంతో ఇప్పుడు మమతా బెనర్జీ పునాదులు కూడా కదులు తున్నాయి. కర్నాటకలో బిజెపి పాలనలను ఈసడించుకున్న ప్రజలు అక్కడ కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో కూడా మోడీకి ప్రజలు గట్టి దెబ్బనే కొట్టారు. గతంలో 320 సీట్ల వరకు సంపాదించిన బిజెపి 240 సీట్లకు పరిమితం అయ్యింది. ఎన్‌డిఎ మిత్రపక్షాల ఊతకర్రతో ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. అప్పుల కుప్ప చేసి పథకాలను ప్రకటించి ప్రజలను ఓట్ల రూపంలో మలచుకోవడంలో అధికార పార్టీ నేతలు ఆరితేరారు. దీంతో రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నాయి. ఈ అప్పులు ఇప్పుడు తీర్చే శక్తి కూడా రాష్ట్రాలకు లేకుండా పోతున్నది. అందుకే ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి. కెసిఆర్ లేదా జగన్ తన ఇష్టం వచ్చినట్లుగా ముందుకు సాగుతూ ప్రజలను విశ్వాసంలోకి తీసుకోకుండా, కేవలం తన సొంత నిర్ణయాలతో మభ్యపెట్టే ప్రయత్నాలు చేసి దివాళా తీయించారు. వరదలు వస్తే గట్టిగా వారి పక్షాన నిలబడి ఆదుకునే ప్రయత్నాలు సాగడం లేదు. అన్నింటికీ మసిపూసి మారేడుకాయ చేసే ప్రయత్నాలు మంచిది కాదు. ప్రజల్లో గూడు కట్టుకుంటున్న అసంతృప్తిని పసిగట్టడంలో ఇద్దరు నేతలు విఫలమవుతున్నారు. బిఆర్ఎస్ పార్టీలో ప్రజాస్వామ్యాన్ని మచ్చుకు కూడా కనిపించకుండా అంతా తామే అన్నట్టుగా కెసిఆర్, కెటిఆర్ వ్యవహారాలు నడిపారు. ప్రగతిభవన్ ఛాయలకు ఎవరు రాకుండా చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎంపిలకు కూడా పర్మిషన్ ఉండాల్సిందే. అధికారం అంతా ఒక కుటుంబం వద్దనే కేంద్రీకృతమై ఉందన్న ఆరోపణలనిఉ నిర్లక్ష్యం చేశారు. పెరిగాయి. క్షేత్రస్థాయిలో ప్రజల మనోభావాలను తెలుసుకునే ప్రయత్నం చేయకుండా మీడియాను దూరం పెట్టారు. కేసీఆర్, జగగన్‌లు చిన్నపాటి విమర్శలను కూడా స్వీకరించలేని స్థితికి చేరుకున్నారు. ఫలితంగా ప్రజల మనోభావాలను తెలియ జేయడానికి పార్టీలో కూడా ఎవరూ సాహసించలేని పరిస్థితి ఏర్పడింది. ప్రజలు ఇది గమనించి వారినే దూరం పెట్టారు. ప్రజాస్వామ్యంలో నిరంకుశ విధానాలను ఎవరు అవలంబించినా పతనం తప్పదని రుజువు చేశారు. ఈ క్రమంలో ఆయా రాష్ట్రాల్లో ఉచిత హామీలను పక్కన పెట్టి పాలన సాగించాలి.

# అబ్దుల్ కలాం సేవలు చిరస్మరణీయం




**చేర్యాల, నేటిధాత్రి :**
ఏపీజే అబ్దుల్ కలాం భారత దేశానికి చేసిన సేవలు చిరస్థాయిగా ఉంటాయని నాగపూరి గ్రామ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెలికట్టే ఐలయ్య, మల్లికార్జున్ అన్నారు. భారత మాజీ రాష్ట్రపతి, భారత రత్న ఏపీజే అబ్దుల్ కలాం 9వ వర్ధంతి వేడుకలు శనివారం నాగపూరి గ్రామ పంచాయతీ ఆవరణలో ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశానికి అబ్దుల్ కలాం చేసిన సేవలు చిరస్మరణీయంగా ఉంటాయన్నారు. శాస్త్రవేత్తగా, రాష్ట్రపతి గా అబ్దుల్ కలాం ఎనలేని సేవలు అందించారన్నారు. అబ్దుల్ కలాం ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు.భారతదేశం ఖ్యాతిని ప్రపంచ నలుమూలల కు వ్యాపింపజేశరన్నారు. అనంతరం అబ్దుల్ కలాం చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు,అబ్దుల్ కలాం సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు తుమ్మ మల్లయ్య, ప్రధాన కార్యదర్శి బండమీది కర్ణాకర్,ఉపాధ్యక్షులు గుడేపు మహేష్ ప్రతినిధులు తలారి శ్రీనివాస్, నాగపురి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు అభిమన్యు రెడ్డి ఆర్థిక సాయం



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**
జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండలంలోని కుచ్చర్కల్ గ్రామానికి చెందిన సాలె సీతయ్య(75) అనారోగ్యంతో మరణించారు. వారి మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చింపోడ్ అభిమన్యు రెడ్డి. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు 5000/–రూపాయలు ఆర్థిక సహాయన్ని అభిమాన్యు యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కర్ణాకర్ గౌడ్, బ్యాగరి వెంకటయ్య, రాజేష్ గౌడ్, చాకలి శ్రీను, రఘునాథ్, రజనీకాంత్, బాలు, శరత్, షాకీర్, నాగేష్ గ్రామస్తులు యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో బిజేపి అభ్యర్ధులు పోటీ చేయాలి

**బిజెపి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పద్మజా రెడ్డి..**

**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి:**
శనివారం రోజు మిడ్జిల్ మండల అధ్యక్షులు నరేందర్ ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజా రెడ్డి హాజరు కావడం జరిగింది. వారు కార్యకర్తలను ఉద్దేశిస్తు పద్మజా రెడ్డి మాట్లాడుతూ, రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి అభ్యర్థులు సర్పంచులుగా వార్డు మెంబర్లుగా, ఎంపీటీసీగా, జెడ్పిటిసి గా పోటీ చేసి స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీని బలోపితం చేసుకోవడం ద్వారా అసెంబ్లీ ఎన్నికలలో మన బిజెపి ఎమ్మెల్యే ను గెలిపించుకునే అవకాశం ఉంటుందని అన్నారు.తద్వారా తెలంగాణలో బిజెపి పార్టీ అధికారంలోకి రావడానికి దోహదపడుతుందనీ వారు అన్నారు. ఈ విధంగా స్థానిక సంస్థలలో అభ్యర్థులు గెలుపొందడానికి దిశా



నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితి రెడ్డి, మనకి బాత్ జిల్లా కో కన్వీనర్ పోతుల రాజేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు రవి గౌడ్, వెంకటేశ్వర్ రెడ్డి, శేఖర్, మండల పార్టీ ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి రెడ్డి, శేఖర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు వాసుదేవ్, భాస్కర్ గిరిజన మోర్చా మండల అధ్యక్షులు నరేష్ నాయక్, భూత్ అధ్యక్షులు జంగిలయ్య, బుర్ర రాము,శేఖర్, నరేష్, భీమయ్య, గణేష్, శ్రీను నాయక్, మహేష్, ఆంజనేయులు, దేవేందర్, అరవింద్, నవీన్, రాము, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బసవతారకనగర్ వాసులకు భోరస ఇచ్చిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి, నేటిధాత్రి :**
శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని బసవతారక నగర్లో ఇండ్లు కోల్పోయిన బాధితులు న్యాయం చేయాలని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ శ్రీ గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో గౌరవ ఎమ్మెల్యే శ్రీ ఆరెకపూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం దృష్టికి ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి దృష్టికి మరియు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి తప్పకుండా సరైన న్యాయం చేస్తానని,అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పకుండా న్యాయం చేస్థానాని ,అధైర్య పడకూడదని ,అన్ని విధాలుగా ఆదుకుంటామని, ఇదివరకు ఇండ్లు పొందిన వారి లాగే మిగతా వారికి కూడా ఇండ్లు వచ్చేలా చూస్తానని, అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పకుండా న్యాయం చేస్తామని, అర్హులైన ప్రతి లబ్ధిదారులకు గృహ నిర్మాణ పథకాలలో వెంటనే లబ్ది చేకూర్చేలా ఆదుకుంటామని, అదేవిధంగా వారికి గృహ నిర్మాణం పథకాలలో కేటాయించేంత వరకు వారికి తాత్కాలికంగా వసతి మరియు ఇతర సదుపాయాలు కలిపించి వారికి సరైన న్యాయం చేకూర్చేలా చేస్తానని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో గోపనపల్లి తండా వడ్డెర సంఘం అధ్యక్షులు శ్రీరాములు, సీనియర్ నాయకులు ముళగిరి శ్రీనివాస్,ప్రభాకర్, రమేష్, రంగస్వామి ,సురేష్, రాజు , సత్య శ్రీశైలం,బసవతారక నగర్ వాసులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు

# రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాగ్రామాలను ఆదుకోవాలి



**భద్రాచలం, నేటిధాత్రి :**
గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల మూలంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గ్రామాలకు రాకపోకలు బంద్ కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆహార సౌకర్యాలకు వైద్యానికి తీవ్ర ఇబ్బంది అవుతుందని ఈ సమస్యను తక్షణమే ఐటిడిఏ పిఓ పరిష్కరించాలని ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం జాతీయ కన్వీనర్ గుండాల ఎంపీపీ ముక్తి సత్యం పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వెంకటాపురం వాజేడు చెర్ల దుమ్ముగూడెం బూర్గంపాడు అశ్వాపురం మండలాలు దమ్మపేట కొన్ని ఏజెన్సీ మండలాలు పూర్తిస్థాయిలో రాకపోకలు బంద్ అయినాయి. కొన్ని గ్రామాలకు మండల కేంద్రాలకు మధ్య బ్రిడ్జిలు లేకపోవడంతో రాకపోకలు బంద్ అయినాయి గత సంవత్సరం గర్భిణీ స్త్రీలు మరణించిన చరిత్ర కూడా ఉందని గుర్తు చేశారు ఏప్రిల్ మే నెలలో మేము ఒకటి పత్రిక పరంగా విడుదల చేశాం. చర్ల మండలంలోని ఒక గ్రామాన్ని నివాస గృహాన్ని తరలించారు వారికి కనీస సౌకర్యాలు కల్పించడంలో కూడా పాలకుల విఫలమయ్యారు. చర్ల దుమ్ముగూడెం వెంకటాపురం వాజేడు బూర్గంపాడు దమ్మపేట మండలాలకు కనీస సౌకర్యాలు, వైద్య సౌకర్యం ఎంతమంది డాక్టర్లని కేటాయించాలని ఫాలో అవుతున్నారని ఆయన తెలియజేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎక్కువ ఆదివాసి ప్రజలే ఉండడంతో వారికి అన్యం పుణ్యం తెలియదని అంత చైతన్యవంతమైనటువంటి ప్రజలు కాదని ప్రభుత్వాధికారులే చొరవ చూపి వారికి కనీసం సౌకర్యాలు నెలకొల్పాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇప్పటికైనా ఐటీడీఏ పీఓ జోక్యం చేసుకొని ఏజెన్సీ గ్రామాలలో వైద్య సౌకర్యాలు కనీస సౌకర్యాలు కల్పించాలని ఆలిండియా డ్రైవర్ ఫోరం తరపున కోరుతున్నాం.

# గంజాయి సేవిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు

**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**
మహబూబ్ నగర్ పురపాలక పరిధిలోని ఏనుగొండ శివార్లలో ఉన్న వివేకానంద నగర్ కాలనీలో ఇద్దరు వ్యక్తులు ఎండు గంజాయి సేవిస్తున్నారన్న పక్క సమాచారంతో ఎక్సైజ్ సీఐ వీరారెడ్డి ఆధ్వర్యంలో ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎండు గంజాయి సేవిస్తున్న ఇద్దరు రెడ్ హ్యాండెడ్గా పట్టుబడ్డారు.పట్టుబడ్డ ఇద్దరిలో ఒకరు వివేకానంద కాలనీకి చెందిన వేణు కాగా మరొకరు ఏనుగొండకు చెందిన ప్రకాష్ అని సిఐ వెల్లడించారు. ఆ ఇద్దరినీ ఆధీనంలోకి తీసుకొని విచారించగా పక్కనే ఉన్న ఇంట్లో 260 గ్రాముల ఎండు గంజాయి పట్టుబడగా



స్వాధీనం చేసుకున్నట్టు సిఐ వీరారెడ్డి వెల్లడించారు. గంజాయి సేవిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్టు వెల్లడించారు.ఎండు గంజాయికి సంబంధించిన సమాచారం తెలిస్తే 8712658872 నెంబర్ కు సమాచారం అందించాలన్నారు.

# జేఎల్ఎం డి ప్రేమ్ దాస్ మృతదేహానికి నివాళులర్పిస్తున్న విద్యుత్ ఉద్యోగులు

**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని వేములపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ లో జేఎల్ఎం గా విధులు నిర్వహిస్తున్న డి ప్రేమ దాస్ హఠాత్తుగా గుండెపోటుతో మృతి చెందారు. కాగా మొగుళ్లపల్లి సెక్షన్ విద్యుత్ ఉద్యోగులు ప్రేమ్ దాస్ సొంత గ్రామమైన మలక్ పేటలో శనివారం మృతదేహాన్ని సందర్శించి..పూలమాలవేసి..ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యుత్ శాఖ డీఈ నాగరాజు ఆదేశాల మేరకు తక్షణ సాయం క్రింద రూ. 20 వేల రూపాయలను ఏఈ అడ్డగట్ల ప్రమోద్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ హరీష్, ఐఎన్టీయూసి 327 జిల్లా అధ్యక్షుడుకట్ల సదయ్య, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ రాం చందర్, ఐఎన్టీయూసి



327డివిజన్ సెక్రటరీ జక్కు రాజేందర్, లైన్మెన్లు శ్రీనివాస్, కొమురయ్య, రజాక్, ఆర్టిజన్ మధు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి ముంపు నుండి శాశ్వత పరిష్కారం చూపాలి

➤ముంపు గురైన కుటుంబాలకు పదివేల రూపాయలు నష్టపరిహారం అందించాలి

➤సహాయక చర్యల్లో పాల్గొన్న సిపిఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు

**భద్రాచలం, నేటిధాత్రి :**
కరకట్ట ఎటపాక భూభాగంలోని స్లూయిజులు లీకు కావడంతో మరియు వర్షపు నీరు బ్యాక్ వాటర్ తో భద్రాచలం పట్టణంలోని ఏఎంసి కాలనీ అశోక్ నగర్ కొత్త కాలనీలు ముంపుకు గురి కావడం జరిగింది. ముంపు గురైన ఏఎంసీ కాలనీలో ప్రజలను అధికారులతో మాట్లాడి పునరావాస కేంద్రాలకు వరద ముంపు బాధితులకు అండగా సిపిఎం నాయకులు కార్యకర్తలు వరద సహాయక చర్యల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి లు మాట్లాడుతూ గోదావరి వరద ముంపు నుండి భద్రాచలం పట్టణ రక్షణకు శాశ్వత ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. గత రాత్రి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో వచ్చిన వర్షపు వరద నీటితోపాటు కరకట్ట ఎటపాక భూభాగంలోని స్లూయిజులు లీక్ అవడంతో గోదావరి వరద



నీరు పట్టణంలోకి ప్రవేశించి కాలనీలు ముంపుకు గురి కావడం జరిగిందని అన్నారు. తక్షణమే జిల్లా అధికారులు ఆంధ్ర ప్రాంత అధికారులతో చర్చించి కరకట్ట ఆంధ్ర ప్రాంతం భూభాగంలోని స్లూయిజులు లీకు కాకుండా వెంటనే చర్యలు చేపట్టేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు ఎప్పటికప్పుడు గోదావరి ఫోర్ కాస్టును ప్రజలకు తెలియజేసి అప్రమత్తం చేయాలని వారు కోరారు. పునరావాస కేంద్రాలకు తరలించిన గోదావరి వరద బాధితులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ముంపుకు గురైన కుటుంబాలకు కుటుంబానికి పదివేల రూపాయలు నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు, పి సంతోష్ కుమార్ స్థానిక నాయకులు యు జ్యోతి, సత్యవతి, నరసింహారావు, సీత , గోవర్ధన ఝాన్సీ, సరోజినీ, పూర్ణ, రాము తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీని కలిసిన సేవాలాల్ సేన నవాబుపేట మండల కమిటి



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**
శనివారం రోజు మహబూబ్ నగర్ జిల్లా నూతన సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్(ఎస్ స్పీ ) ధారావత్ జానకి ఐపీస్ ని సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భుక్యా సంజీవ్ నాయక్,రాష్ట్ర నాయకులు ఎన్.అజయ్ నాయక్,కె.రాజ్ కుమార్ నాయక్ సమక్షంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగినది.వారికి నవాబుపేట మండల సేవాలాల్ సేన కమిటీ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సేవాలాల్ సేన చేసే అన్ని న్యాయబద్ధమైన పోరాటాలకు,కార్యక్రమాలకు%ఉ%ఉద్యమాలకు అన్ని విధాలుగా తమ మద్దతు ఉంటుందని తెలియజేశారు.గిరిజన జాతికోసం సమాజం కోసం శ్రమిస్తున్న సేవాలాల్ సేన కమిటి సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రంలో మహబూబ్ నగర్ జిల్లా కన్వీనర్ లావుడియా ప్రేమ్ కుమార్ నాయక్,జడ్చర్ల నియోజకవర్గ సేవాలాల్ నాయకులు కె.హరి నాయక్, కె. చందర్ నాయక్,సేవాలాల్ యువసేన మండల అధ్యక్షులు కె.వినోద్ నాయక్ బాబా, రైతుసేనా మండల అధ్యక్షులు ఎమ్.మంగ్య నాయక్, ప్రధాన కార్యదర్శి కె.హాతీరాం నాయక్,కార్మిక సేన మండల అధ్యక్షులు వి. ప్రకాశ్ నాయక్, విద్యార్ధి సేన మండల అధ్యక్షులు పి. సుమన్ రాథోడ్, సేన మండల సైనికులు గోవింద్ నాయక్ మరియు శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నగరాభివృద్ధికి 10 వేల కోట్లు నిధులు మంజూరు చేసిన సీఎం కి ధన్యవాదములు

**రాగం నాగేంద్ర యాదవ్**

**కూకట్పల్లి, నేటిధాత్రి :**
హైదరాబాద్ నగర అభివృద్ధికి పది వేల (10000) కోట్లు,జిహెచ్ఎంసి కి మూడు వేల అరవై ఐదు (3065) కోట్ల నిధులు కేటాయించినందుకు సచివాలయంలో తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి వారిని,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క వారిని,మంత్రి పొన్నం ప్రభాకర్ వారిని,జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి,డిప్యూటీ మేయర్ శ్రీలత వారితో తదితర డివిజన్ ల కార్పొ రేటర్ లతో కలిసి నిధులు మంజూరు చేసినం దుకు ప్రత్యేకంగా



ధన్యవాదములు తెలిపి న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేం దర్ యాదవ్ ఈ సంద ర్భంగా జిహెచ్ ఎంసి హెడ్ ఆఫీస్ లో మేయర్ విజయ లక్ష్మి ఏర్పాటు చెసిన ప్రత్యేక సమావే శంలో పాల్గొన్న అనంతరం కార్యాలయ ఆవరణలో బాణా సంచా పేలుస్తూ,మి ఠాయి తినిపించు కుంటూ సంబురాలు జరుపుకున్నారు.

# బడుగు బలహీనవర్గాలపై దళిత సంఘాల ఆరోపణ అవాస్తవం

**నర్సంపేట, నేటిధాత్రి :**
బడుగు బలహీనవర్గాలపై దళిత సంఘాల ఆరోపణలు అవాస్తవమని ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. మెపా డివిజన్ ఆఫీసులో జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల నర్సంపేట డివిజన్లో పెండ్యాల యాదగిరి,మండల శ్రీనివాస్ లకు సంబంధించిన భూమికి తగిన ఆధారాలు ఉన్నప్పటికి కొందరు దళిత సంఘాల నాయకులు చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని,బీసీ



ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులపైన చేస్తున్న కుట్రపూరిత ఆరోపణలు మానుకోవాలని అన్నారు. ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న బీసీ ముదిరాజ్ లను అణగదొక్కాలని చూస్తే సహించేదిలేదన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మనబోయిన అశోక్, మండల శ్రీనివాస్,శీలం చంద్ర మోహన్,శీలం రవి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# నేడే గాంధారి మైసమ్మ బోనాల జాతర

**జాతరకు వచ్చే భక్తులు పోలీసులకు సహకరించాలి : మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్**

**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:**
బొక్కలగుట్ట జాతీయ రహదారి సమీపంలో గల గాంధారి మైసమ్మ బోనాల జాతర నేడు జరగనున్న నేపథ్యంలో ప్రజలు,భక్తులు పెద్ద ఎత్తున బోనాల జాతరలోని పూజ కార్యక్రమాల్లో పాల్గొంటారు.బోనాల జాతరకు వచ్చే వారికి ఎలాంటి సమస్యలు ఏర్పడకుండా అధిక సంఖ్యలో పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రజలు, భక్తులు పోలీసులకు సహకరించాలని మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ అన్నారు. శనివారం బొక్కలగుట్ట మైసమ్మ బోనాలు జరిగే పరిసర ప్రాంతాలను డీసీపీ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దేవాలయంలో, హైవే రోడ్డు పైన ట్రాఫిక్ పోస్టులు, పార్కింగ్ ఏరియాలను సందర్శించి దేవాలయానికి వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా, శాంతి భద్రతలకు భంగం కలగకుండా చూడాలని, గత పది రోజులనుండి వర్షాలు కురుస్తున్నందున



జాతరకు వచ్చే వారు ఎవరు కూడ పక్కనే ఉన్న రాళ్లవాగు వద్దకు వెళ్ళకూడదని తెలిపారు. జాతరకు వచ్చువారు మద్యం సేవించి వాహనాలు నడపకూడదనీ, మంచిర్యాల నుండి వచ్చు వాహనదారులు పులిమడుగు అండర్ బ్రిడ్జి కింద నుండి యూ టర్న్ తీసుకోని ఎంఆర్ గార్డెన్ యొక్క వెంచర్ లొ వాహనాలను పార్కింగ్ స్థలాల్లో క్రమపద్దతిలో నిలిపాలని, ఎవరు కూడ దేవాలయానికి రాంగ్ రూట్ లో రాకుండా డ్యూటీలో ఉన్న పోలీస్ వారికి సహకరించగలరనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసీపీ, రవికుమార్, మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ యస్.ఐ. రాజశేఖర్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# డ్రగ్స్, సైబర్ క్రైమ్ గురించి అవగాహన



**నిజాంపేట, నేటిధాత్రి :**
మెదక్ జిల్లా నిజాంపేట మండలం కేంద్రంలో రామయంపేట్ %జఞ% , నిజాంపేట్ %ాఞ% గారి ఆధ్వర్యంలో నిజాంపేట్ గ్రామంలో ని జిల్లా పరిషత్ హై స్కూల్ లోని విద్యార్థులకు క్విజ్ కాంపిటీషన్ నిర్వహించి క్విజ్ లో గెలిచిన విద్యార్థులకు మొదటి బహుమతి ,రెండవ బహుమతి, మూడవ బహుమతులు ప్రదానం చేయడం జరిగింది ఈ సందర్భంగా రామయంపేట్ %జఞ% మాట్లాడుతూ విద్యార్థులకు డ్రగ్స్ గురించి, సైబర్ క్రైమ్ గురించి అవగాహన కల్పిస్తూ వాటి వలన సంభవించే దుష్పరిణామాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు జ్ఞానమాల, ఉపాధ్యాయులు మహేందర్, పోలీస్ సిబ్బంది నవీన్, వినోద్, నరహరి, రజక్, విద్యార్థులు విద్యార్థినీలు పాల్గొన్నారు

# నూతన తహశీల్దారుగా హేమ బాధ్యతలు స్వీకరణ



**చిట్యాల, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాచిట్యాల మండల నూతన తహశీల్దారుగా ఎన్. హేమ శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన కాజా మైనుద్దీన్ భూపాలపల్లి కి బదిలీ కాగా వారి స్థానంలో ఎన్ హేమ బాధ్యతలు స్వీకరించారు, వారికి రెవెన్యూ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

# బస్వరాజు పల్లి కారోబార్అనారోగ్యంతో మృతి

**నేటిధాత్రి**



బస్వరాజు పల్లి గ్రామం చెందిన మడి
గత 20 సంవత్స రాలుగా బసవర
కారోబారుగా విధులు నిర్వహిస్తూ శని
చెందినట్లు వారి కుటుంబ సభ్యులు తెలి
ఒక కూతురు ఒక కుమారుడు ఉ

# బీజేపీ నాయకుల చిల్లర వాఖ్యలని ఖండిస్తున్నాం



**లక్సెట్టిపేట్ (మంచిర్యాల), నేటిధాత్రి:**
పట్టణ కేంద్రం ఐబీ లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో బీజేపీ నాయకుడు రఘునాథ్ వాఖ్యలని కాంగ్రెస్ నాయకులు ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు గెలిచిన తెల్లారే రైతుల పక్షాన తరుగు మీద పోరాటం చేశారని అన్నారు. గతం లో ఒక్క బ్యాగ్ కి 4–5 కిలోల తరుగు తీస్తున్నారని ,మనం గెలిచాక అల ఉండొద్దు అని రైతులకి ధాన్యం తుకం లో ఒక్క కిల కూడా కోత ఉండొద్దు అని సరి కి సరి ధాన్యం జోకి రైతులకి న్యాయం చేసిన వారు ప్రేమ్ సాగర్ రావు అన్నారు. నిండు అసెంబ్లీ లో మా ప్రాంత నీటి వాట మాకు ఇవ్వాల్సిందే అని గొంతు ఎత్తారని గుర్తు చేశారు.

గతం లో దండేపల్లి మండల గూడెం ఎన్నో సార్లు పైపులు పగిలిన సంఘటనలు చూసాము వాటిని మరమ్మతులు చేపించి ,అన్ని మండలాల కి ఎండాకాలం లో కూడా పూర్తి స్థాయి లో నీరు అందిచ్చారు. మొన్నటికి మొన్న కడెం ప్రాజెక్ట్ కి మరమ్మత్తులు చేయించి మన నియోజక వర్గానికి నీరు అందించడం జరిగింది. ఇది మా నాయకునికి రైతుల మీద ఉన్న చిత్తశుద్ది.

అలాగే ఎమ్మెల్యే గా గెలిచాక ప్రభుత్వ పాఠశాలల మౌలిక సదుపాయాల మీద ,స్కూల్స్ సరిగా లేవు అని గతం లో ప్రభుత్వ పాఠశాలల నీ విస్మరించారని మా నాయకుడు %ఖూ=% గెలిచిన వెంటనే రివ్యూ మీటింగ్ తీసుకుని కావలసిన నిధులను ఏర్పాటు చేసి ప్రతి పాఠశాలలో మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మన లక్షెట్టిపెట్ ప్రభుత్వ జూనియర్ కళాశాల కాలితే గత ఎమ్మెల్యే ఏమీ పట్టించుకో లేదు .కానీ మన %ఖూ=% దాదాపు అరు కోట్లు నిధులతో కట్టించడం జరుగుతుంది.

అలాగే మండలంలో %ఙవీఖీ% నిధులతో రోడ్లు నిర్మాణం ,మరియు అనేక అభివృద్ధి పనులకు నిధులు కేటాయించారు.

సమ్మక్క సారక్క జాతర కి కూడా ఇన్చార్జి మంత్రి సీతక్క దగ్గర నుండి నిధులు తీసుకువచ్చిన ఘనత ఎమ్మెల్యేది.

%ఖూ=% అంటే విజన్ ఉన్న నాయకుడు మాత శిశు ఆసుపత్రి నీ మంచిర్యాల ఐబి లోకి మార్చాలని ప్రతిపాదించి ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నారు. మన నియోజక వర్గం లో ఎన్నడూ లేని విధంగా ఆపదలో ఉన్న వారికి %ూజ% లు మరియు %జవీ=ఖీ% నిధులు శాంక్షన్ చేయడం లో ఎక్కువ మంది కి ఇప్పించిన నాయకుడు ప్రేమ్ సాగర్ రావు అని చెప్పారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ జిల్లా నాయకుడు రఘునాథ్ రావు ప్రజలలో ఉండకుండా ,ఎమ్మెల్యే మీద నోటికి ఎది వస్తె అది మాట్లాడి ప్రజలని తప్పు దోవ పట్టిస్తున్నారని అన్నారు. రఘునాథ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాక పోయి అమెరికా లో మొహం దాచుకున్నాడు అని, ఓడిపోయిన వెంటనే గతం లో ప్రేమ్ సాగర్ రావు కు పోటీగా నిర్వహించిన బీజేపీ అంబలి కేంద్రాలను ఎత్తి వేశారని. రఘునాథ్ కి ప్రజల మీద చిత్త శుద్ధి లేదు అని అయన ఒక ఎలక్షన్ స్టంట్ మాస్టర్ అని సంక్రాంతి పండక్కి వచ్చే గంగిరేద్దు లాంటి వాడు అని ,%చీు% 63 మీద ఒకసారి హై వే ప్రజల తరుపున ,మరోసారి ఎల్లంపల్లి రైతుల తరుపున మాట్లాడి కేంద్ర నాయకులని కలుస్తూ ఆయనే ప్రజల్ని , అధికారులని ,నాయకులని తప్పు దోవ పట్టిస్తు %చీు% 63 బాధితులకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే గారి మీద ఇలాంటి చౌకబారు మాటలు మాట్లాడే స్థాయి ఒక చదువుకున్న వ్యక్తి గా మిది కాదని ఆయన వ్యాఖ్యల్ని ఖండించారు. మరొక సారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ప్రజా కోర్టు లో తేల్చుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అరిఫ్ ,జిల్లా ఉపధ్యక్షుడు చింత అశోక్,మండల అధ్యక్షులు పింగిలి రమేష్ ,బ్లాక్ కాంగ్రెస్ నలిమెల రాజు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంకతి శ్రీను, రాందేని వెంకటేష్,ఎంపీపీ అన్నం మంగ చిన్నన్న ,జిల్లా అధికార ప్రతినిధి బియ్యాల తిరుపతి ,కో ఆప్షన్ షాహిద్ అలి,ఎస్ సి సెల్ అద్యక్షుడు రాజేష్ ,గుండా శ్రీనివాస్, నడిమెట్ల రాజన్న ,గుత్తికొండ శ్రీదర్ , స్వామి ,ఆయిల్ల విజయ్ ,రాజు , చారి , హాజీ ,అమీర్, కొల నాగి,నమెట్ల తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ గ్రీన్ పీల్డ్ అధ్వర్యంలో ఆసుపత్రికి ఫ్యాన్లు లైట్లు వితరణ





**గుండాల(భద్రాద్రికొత్తగూడెం జిల్లా), నేటిధాత్రి:**
గుండాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్స్ గుండాల మండల అధ్యక్షులు మానాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శనివారం నాలుగు ఫ్యాన్లు, లైట్లు వితరణ చేశారు. ఈ ఫ్యాన్లు లైట్లను వాసవి క్లబ్ అధ్యక్షులు మానాల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పుల్ల ఖండం ఉ పేందర్, ట్రెజరర్ అను మోలు వెంకటేశ్వర్లు స్పాన్సర్ చేశారు. అదేవిధంగా ఆస్పత్రిలోని రోగులకు పుల్లఖండం ఉపేందర్, తేరాల రాజేశ్వరరావు బ్రెడ్ ,అరటి పండ్లను రోగులకు అందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యాధికారి మనీష్ రెడ్డి మాట్లాడుతూ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వాసుపత్రికి నాలుగు ఫ్యాన్లు లైట్లు అందించడం సంతోషకరమని అభినందించారు. ఈ కార్యక్రమంలో మానాల వీరన్న, మానాల ప్రభాకర్ ,మానాల శ్రావణ్,గౌరిశెట్టి సత్యానారాయణ,గౌరిశెట్టి ప్రభాకర్,అయిత శ్రీశైలం,నాగమల్లయ్య,పూజిత్, తవిడిశెట్టి నాగరాజు ,రాంబాబు, తాటిపల్లి సత్యం ,తాడికొండ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలి



**తొర్రూరు డివిజన్, నేటిధాత్రి:**
డ్రైవర్లు ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు కృషి చేయాలని తొర్రూరు డిపో మేనేజర్ పద్మావతి అన్నారు. ప్రమాద రహిత వారోత్సవాల్లో భాగంగా శనివారం డివిజన్ కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో డ్రైవర్లు, మెకానిక్ లను సత్కరించారు. సందర్భంగా డీఎం మాట్లాడుతూ. వచ్చే శ్రావణమాసం ను దృష్టిలో పెట్టుకొని బస్సుల్లో రద్దీ పెరిగే అవకాశం ఉందని, బస్సులు కండిషన్ లో, ఫెయిల్ కాకుండా ఉండేలా మెకానిక్ లు చర్యలు తీసుకోవాలన్నారు. నిర్లక్ష్యపు డ్రైవింగ్ వలన ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, డ్రైవర్లు అప్రమత్తత పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చున్నారు. ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని, స్వీయ నియంత్రణ పాటిస్తూ డ్రైవింగ్ చేయాలని కోరారు. బస్సులో ప్రయాణించేవారి ప్రాణాలు డ్రైవర్ చేతిలో ఉంటాయన్నది మరచిపోరాదన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితమని ప్రమాదాల శాతం చాలా తక్కువని ఇప్పటికే ప్రజలు విశ్వసిస్తున్నామన్నారు. ఈ నమ్మకాన్ని నిలబెట్టుకోవడంలో డ్రైవర్ల పాత్ర కీలకమన్నారు. ఈ కార్యక్రమం లో ఏ ఈ విజయ్, ఎస్ టీ ఐ రజిత, కంట్రోలర్ ఆర్ఎస్ కుమార్, సూపరిటెండెంట్ మల్లయ్య, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# అసైన్డ్ భూములకు హక్కులు కల్పిస్తూ బిల్లు ప్రవేశపెట్టాలి



**ములుగు టౌన్, నేటిధాత్రి:**
తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో అసైన్డ్ భూములపై సంపూర్ణ యాజమాన్య హక్కులను కల్పిస్తూ అసైన్డ్ భూముల చట్టం 1977 ను రద్దు బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాలని అందుకు రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క చొరవ చూపాలని ప్రముఖ న్యాయవాది,అసైన్డ్ భూమి సమితి (ఏబిఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్ డిమాండ్ చేశారు. శనివారం ములుగు జిల్లా కేంద్రంలో ఏబిఎస్,ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ విచ్చేసిన వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో పీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసైన్డ్ భూములకు పూర్తి హక్కులు కల్పించి వాటిని పట్టా భూములుగా మారుస్తామని హామీ ఇచ్చారని, ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని గుర్తు చేశారు. ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ ముంజాల బిక్షపతి మాట్లాడుతూ అసైన్డ్ భూముల చట్టం రద్దయ్యి అసైన్డ్ భూముల అమ్మకం,కొనుగోలు, గిఫ్ట్, మార్టిగేజ్,లీజు రిజిస్ట్రేషన్ కార్యాలయాల ద్వారా జరగాలని,ఇందుకోసం రైతులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కళాకారుల సంఘం అధ్యక్షుడు గోల్కొండ బుచ్చన్న,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ల్యాదేల్ల అశోక్, జిల్లా ఇన్చార్జి కుర్రి దినాకర్, తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు కోరే రవి యాదవ్,దళిత బహుజన ఫ్రంట్ (డిబీఫ్) జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్,ఏబిస్ నాయకులు బాల్య రవి, ఓరుగంటి ప్రశాంత్ పారునందుల శ్రీనువాస్, మారేపెల్లి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ రామడుగు మండల అధ్యక్షులుగా కొత్తూరి లవ్ కుమార్ నియామకం



**రామడుగు, నేటిధాత్రి:**
మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకే ఎమ్మార్పీఎస్ నూతన నిర్మాణంలో భాగంగా కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం రామడుగు మండలం శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన కొత్తూరి లవ్ కుమార్ మాదిగను ఎమ్మార్పీఎస్ రామడుగు మండల అధ్యక్షులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ మాదిగ నియమించారు. ఈసందర్భంగా బెజ్జంకి అనిల్ మాదిగ మాట్లాడుతూ లవ్ కుమార్ కి జాతి పట్ల గౌరవం, పని విధానం, క్రమశిక్షణ ఉద్యమం పట్ల అంకితభావం చూసి మండల పరిధిలో ఈనియామకం చేపట్టడం జరిగినదని, మండల పరిధిలోని మాదిగ, అణగారిన వర్గాల ప్రజలు ఐకమత్యంతో ముందుకు సాగుతూ హక్కుల కోసం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా కొత్తూరి లవ్ కుమార్ మాదిగ తనను నియమించినందుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ, జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ మాదిగకు, నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో దండు అంజయ్య మాదిగ, ఎమ్ఎస్పి జిల్లా అధికార ప్రతినిధి కొత్తూరి రాజన్న మాదిగ, ఎమ్ఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు చిలుముల లక్ష్మణ్ మాదిగ, ఎమ్ఎస్పి రామడుగు మండల అధ్యక్షులు చంటి అంజయ్య మాదిగ, ఎమ్ఎస్పి మండల అధికార ప్రతినిధి జెట్టిపెల్లి అనిల్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కొత్తూరి లచ్చన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మల్యాల మధు మాదిగ, చంటి నర్సయ్య మాదిగ, కొత్తూరి ఆదిత్య మాదిగ, కనకం వెంకటేష్ మాదిగ, నాగి లచ్చయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# రహదారులపై పశువులు- వాహనదారులకు ప్రమాదాలు

**నస్పూర్, (మంచిర్యాల), నేటిధాత్రి:**
నస్పూర్ మున్సిపల్ పరిధి మంచిర్యాల - చెన్నూర్ జాతీయ రహదారిపై పశువులు సంచరిస్తూ, రోడ్డు మధ్యలో ఉన్న మందలుగా కూర్చోవడంతో వాహనదారులు ఆకస్మిక రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారని బిజెపి నస్పూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి కుర్రె చక్రవర్తి అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ పశువులు రోడ్లపైకి రావడం మూలాన వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. పశువుల యజమానులు సామాజిక బాధ్యతతో వాటిని రోడ్లపైకి రాకుండా చూసుకోవాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా సంబంధిత అధికారులు కూడా రహదారుల పైకి పశువులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.



# ఆగిన ముసురు పడుతున్న భారీ వర్షం

- మండలంలో అనేక గ్రామాల్లో కూలిన ఇండ్లు గోడలు.
- ప్రధాన చెరువులు వాగుల్లో వరద నీరు ఫుల్, ఎక్కడి గ్రామాల ప్రజలు అక్కడే.
- ఉమ్మడి మండలంలో అత్యధిక వర్షపాతం నమోదు, కొనసాగుతున్న వర్ష ప్రభావం.
- మూడు రోజులు శాంతించిన గోదావరి మేడిగడ్డ ప్రాజెక్ట్ రాత్రి కురిసిన భారీ వర్షానికి పెరిగిన వరద.
- వర్షాలకు ఇబ్బంది పడుతున్న అధికారుల పట్టింపు ఏది, కూలిన ఇండ్లు గోడలకు నష్టపరిహారం, బాధితులకు ప్రభుత్వం భరోసా ఎక్కడ.?

**మహాదేవపూర్, నేటిధాత్రి:**
ఈనెల 17వ తేదీ నుండి తూఫాన్ ప్రభావంతో ప్రారంభమైన వర్షాలు జిల్లాతో పాటు మహాదేవపూర్ ఉమ్మడి మండలంలో భారీగా వర్షపాతం నమోదు కావడం అలాగే ఎగువ కురిసిన వర్షాలకు గోదావరి మేడిగడ్డ ప్రాజెక్టులు సామర్థ్యానికి సమీపంలో వరద చేరడం అలాగే గోదావరి మొదటి హెచ్చరికను జారీ చేయడం జరిగింది. ఒకటి రెండు రోజులు సాధారణ చినుకులు కొనసాగడంతో తగ్గిన వరద ప్రభావం, తిరిగి శుక్రవారం రాత్రి నుండి భారీ వర్షం కొనసాగడంతో శనివారం సాయంత్రం నాటికి గోదావరి మరియు మేడిగడ్డ ప్రాజెక్టులో పెద్ద మొత్తంలో వరద చేరడం జరిగింది. మరోవైపు ఉమ్మడి మండలంలోని గ్రామాల్లో గత 12 రోజులుగా పలుచోట్ల వర్షాలకు ఇండ్ల గోడలు కూలిపోయిన సంఘటనలు జరిగినప్పటికీ, తాజాగా రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి అలాగే శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి గోడలు ఇండ్లు కూడడం లాంటి సంఘటనలు ఎక్కువగా చోటు చేసుకోవడం జరిగింది.

ఉమ్మడి మండలంలో గత మూడు రోజులుగా సాధారణ వర్షపు జల్లులు కొనసాగుతుంటే ఊపిరి పీల్చుకొని ఉన్న మండల ప్రజలకు శుక్రవారం భారీగా వర్షం పడడంతో తిరిగి ఇబ్బందుల్లోకి నెట్టింది. గత కొన్ని రోజులుగా ఏడ తెరపకుండా కొనసాగుతున్న వర్షం తో అనేక ఇబ్బందులు ఎదురైనప్పటికీ మంగళవారం నుండి సాధారణ చినుకులు కొనసాగడంతో చెను చేలుక పనులకు నిమగ్నమైన ప్రజలకు తిరిగి వర్షపు ఇబ్బందులు ఆగడం లేదు. మం

మరోవైపు ఉమ్మడి మండలంలోని పలిమెల గోదావరి పరివాహక గ్రామాలకు తిరిగి వరద ఇబ్బందులు ప్రారంభం కావడం గ్రామాల్లో కాస్త ఆందోళన కరమైన వాతావరణాన్ని నెలకొల్పింది. సాధారణ వర్ష చినుకులతో కొనసాగుతున్నప్పటికీ భారీగా వర్షం కురవడం పలివెల మండలంలోని అనేక గ్రామాలు వరద ఇబ్బందుల్లోకి నెట్టింది. పంపిన పలిమెల మోదెడు లింకలగడ్డ వద్ద ఉన్నటువంటి వాగులు భారీ వరద నీటితో పొంగిపోతున్న క్రమంలో గ్రామాల సమీపం తో పాటు పొలాలు చెండ్లు వరద తాకిడికి గురై రెండు రోజులుగా కాస్త వరద కలుగుతున్న క్రమంలో భారీ వర్షం ప్రారంభం కావడంతో వరద ప్రభావం పెరిగి రైతులు గ్రామాల ప్రజలకు పెద్ద మొత్తంలో ఇబ్బందులకు దారితీసింది. తలిమెల మండలంలో సాంకేతిక లోపాల కారణంగా వర్షాలకు గ్రామాల్లో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ స్పష్టమైన సమాచారం లేకపోవడం ముకునూర్, నీలంపల్లి బోడయిగూడెం,దమ్మూర్, ఇలాంటి గ్రామాల్లో ఇప్పటికే ఇండ్ల గోడలు ఇండ్లు కూలిపోయిన సంఘటనలు ఆలస్యంగా వెలుగులోకి రావడం జరిగింది. కానీ ప్రస్తుత పరిస్థితులు గ్రామాల్లో వరద ఇబ్బందులు మరింత ఎక్కువగా ఉన్నాయని తెలుస్తుంది.

సాధారణ వర్షం తో పాటు శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు గత మూడు రోజుల్లో మండలంలోని అన్నారం గ్రామంలో ములకల రాజేశ్వరి లచ్చయ్య, ఇలా ఇంటి గోడ తోపాటు పైకప్పు కూలిపోవడం జరిగింది. అలాగే నాగేపల్లి గ్రామంలో వృద్ధురాలు జిముడ పోసక్క ఇంటి గోడ కూలిపోవడం అలాగే అదే గ్రామంలో పూత లచ్చక్క గోడలతో పాటు పూర్తిస్థాయిలో ఇల్లు కూలిపోయిన సంఘటన చోటుచేసుకుంది. గత రెండు రోజుల్లో చోటు చేసుకున్న ఈ సంఘటనలతో పాటు గత పది రోజుల నుండి ఉమ్మడి మండలంలో సుమారు 15 ఇండ్ల గోడలు ఇవ్వడం జరిగింది. ఇండ్లు కూలిపోయిన కుటుంబాలు అన్ని నెలసరి కూలితో జీవనం కొనసాగించుకునేవారు, ఇప్పటికీ కురుస్తున్న వర్షాలకు ఊడలు కూలిపోయిన కుటుంబాల పరిస్థితులను ఆదుకొని వారికి అత్యవసర సహాయాన్ని ప్రభుత్వం అధికారులు ఇప్పటికీ అందించకపోవడంతో గోడలు కూలిపోయిన ఇండ్లలోనే ఉ ంటున్నారు. ఇప్పటికే గోడలు కూలిపోయి ఉండి వాటిలో ఆ కుటుంబాలు నివసిస్తుంటే వారికి ప్రభుత్వం వర్షాలు పంపించే వరకు పునరావస వసతులను ఏర్పాటు చేయకపోవడం అధికారులు వారిపై సనికరించకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. రేపటి రోజు అనుకోని సంఘటనలు ఎదురైతే దానికి బాధ్యత ఎవరు వహిస్తారు అన్నది ప్రశ్న. ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ ఉమ్మడి మండలంలో ఇప్పటికే గోడలు కూలిపోయి వాటిలో ఉంటున్న కుటుంబాలకు తక్షణమే ఆదుకోవాల్సిన అవసరం ఉంది. అలాగే ఉమ్మడి మండలంలో గోదావరి పరివాహక ప్రాంతంలో అనేక గ్రామాల్లో పూరి గుడిసెలు మట్టితో కట్టిన ఇండ్లలో నివసిస్తున్న పేద కుటుంబాలను గుర్తించి తక్షణమే వారికి పునరావస కేంద్రాలు ఏర్పాటు చేసి కుటుంబాలను ప్రమాదం నుంచి ఆదుకోవాల్సిన అవసరం ఉంది.





నాగేపల్లి గ్రామంలో కూలిపోయిన ఇంటి గోడ



నాగేపల్లి గ్రామంలో కూలిపోయిన ఇల్లు



భారీ వరద నీటితో మెడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్



భారీ వరద నీటితో ప్రవహిస్తున్న అన్నారం సంద్రుపల్లి మధ్య ఉన్న వాగు

గోదావరి పరివాహక ప్రాంతం ఒకవైపు ప్రాజెక్ట్ మరోవైపు గోదావరి అనేక గ్రామాలు గోదావరి ఆనుకొని ఉన్నప్పటికీ వరద ముంపుకు గురయ్యే ప్రమాదం ఉందని తెలిసినప్పటికీ కూడా, మండల మరియు జిల్లా యంత్రాంగం ఇప్పటివరకు గ్రామాల్లో వర్షాల ప్రభావానికి ఇండ్ల గోడలు ఇండ్లు కూలిపోయి బాధితులు అనేక ఇబ్బందులు పడుతున్న క్రమంలో అధికార యంత్రాంగం ముందస్తు చర్యలపై సిద్ధంగా ఉండకపోవడం అధికారుల నిర్లక్ష్య వైఖరి అమాయక ప్రజలకు అనేక ఇబ్బందులకు గురిచేస్తుంది. ఉమ్మడి మండలంలోని అనేక గ్రామాల్లో చెరువులు కాలువలు వరద నీటితో పొంగిపోయి రాకపోకలకు అంతరాయం కలుగుతున్న క్రమంలో అధికారులు ఏమీ తెలియనట్టుగా వ్యవహరించడం ఒకవైపు ఆశ్చర్యాన్ని కలిగించేలా వివరిస్తున్నారని ఉమ్మడి మండల ప్రజలు చెప్పడం జరుగుతుంది. జిల్లా కలెక్టర్ మహాదేవపూర్ ఉమ్మడి మండలం పై ప్రత్యేక దృష్టి సాధించి వర్షాలు శాంతించే వరకు ముందస్తు చర్యలకు అధికారులకు ఆదేశించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# పాఠశాలలో కనీస మౌళిక వసతులు కరువు..!

♦ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సోడి అశోక్

**మంగపేట, నేటిధాత్రి:**
జడ్పీహెచ్ఎస్ రాజుపేట ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన , కనీస మౌలిక వసతుల లోపంవల్ల పిల్లల హాజరు శాతం తగ్గడం తో ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా కమిటీ సభ్యులు సోడి అశోక్ మాట్లాడుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పైనతీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన ప్రభుత్వ పాఠశాలలో పేద ,బడుగు, బలహీన, వర్గాల విద్యార్థిని, విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు . కావున వారికి ఉదయం బ్రేక్ఫాస్ట్ ,మధ్యాహ్నం భోజనం, మంచి సౌకర్యాలతో కల్పించే విధంగా ప్రభుత్వం అన్ని విధాల నిధులను ఏర్పాటు చేసి విద్యార్థులు మంచి ఆరోగ్యంగా ఉండి ,సౌకర్యంగా ఉండి, విద్యలో ముందంజలో ఉండాలని ప్రభుత్వం ఆశిస్తే . కానీ అధికారుల నిర్లప్తతవల్ల, సూపర్ విజన్ లోపం వల్ల, జడ్.పి.హెచ్.ఎస్ రాజుపేట ఉన్నత పాఠశాలలో 220 మంది విద్యార్థులు అభ్యసిస్తుండగా ప్రతిరోజు కనీసం120 హాజరు దాటడం లేదు ,ఏమిటి అని అడగగా విద్యార్థుల్లో పాఠశాలలో తీసుకున్న బ్రేక్ ఫాస్ట్ ,మధ్యాహ్న భోజనం ఇన్ఫెక్షన్తో పిల్లలకి విష జరాలు రావడం వల్ల పాఠశాలకి హాజరు కావడం లేదని విద్యార్థులు, తల్లిదండ్రులు వారి వారి బాధను వ్యక్తం చేశారు ఇందులో భాగంగా అంశాలు క్రింది విధంగా ఉన్నాయి తాగునీరు లోపం ప్రభుత్వ ఆదేశం సారం ఏ రోజు కా రోజు మెనూ ను పాటించకపోవడం, వారంలో ఒకరోజు కంట్రోల్ పప్పు, మరొక రోజు ఆలుగడ్డ లు మాత్రమే పునరావృత్తా అవుతున్నాయి , ప్రతిరోజు అన్నము వండేటప్పుడు బియ్యం లో తాగునీరు వాడకుండా ఉప్పు నీరు వాడుతున్నారు,
ప్రతిరోజు నాణ్యత గురించి ప్రధానోపాధ్యాయులు మరియు విద్యార్థులతో కలిసి భోజనం చేయడం లేదు, ఒక వారంలో మూడుసార్లు గుడ్లు పెట్టడం లేదు పాఠశాలలో మరుగుదొడ్లు పూర్తి కాలేదు ప్రతిరోజు వర్షాలు పడడంతోటి విద్యార్థిని, విద్యార్థులకు ఇంటర్వెల్ సమయంలో టాయిలెట్ పోవడానికి చాలా ఇబ్బంది గురవుతున్నారు పై విషయాలను ఎవరిని అడిగిన పట్టించుకోవడం లేదు నూతన అడ్మిషన్ విద్యార్థులకు యూనిఫాం అందించలేదు విద్యార్థులకు అన్ని క్లాసులకు సరైన ఉచిత పుస్తకాలను, నోట్ బుక్స్, పంపిణీ చేయలేదు కావున పై విషయాలు పూర్తిగా పరిశీలింప చేసి ఆ పాఠశాలకి విద్యార్థిని విద్యార్థులకు మంచి ఆరోగ్యంతో బాగా చదువుకోవాలని కోరుకుంటున్నాము దీనికి అధికారులు మీ వంతు సహాయ సహకారాలు అందించగలను విద్యార్థుల సమస్యలు పరిష్కరించగలరని డిమాండ్ చేస్తున్నాం లేని యెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరిస్తున్నాం.



## మండల కేంద్రంలో పర్యటించిన జిల్లా వ్యవసాయ అధికారి

**నిజాంపేట, నేటిధాత్రి:**
మెదక్ జిల్లా నిజాంపేట మండల పరిధిలోని నార్లాపూర్ గ్రామంలో పర్యటించిన జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులతో పంట రుణమాఫీ గురించి ఇప్పటివరకు ఒక లక్ష లోపు రుణం ఉన్న నార్లాపూర్ గ్రామానికి చెందిన 174 మంది రైతులకి రుణ మాఫీ వచ్చిందని కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఉండి మాఫీ కాని వారు మీ వ్యవసాయ విస్తరణ అధికారిని కలిసి కారణం తెలుసుకోవాల్సిందిగా



తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీలత, పంచాయతీ కార్యదర్శి ప్రవంతి, రైతులు పాల్గొన్నారు.

## శ్రీప్రగతిలో బోనాల ఉత్సవాలు



**రామడుగు, నేటిధాత్రి:**
కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలోని శ్రీప్రగతి హైస్కూల్ మరియు కిడ్స్ జోన్ లో తెలంగాణలోని ప్రసిద్ధ చెందిన బోనాలు పండుగ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగింది. దేవతామూర్తులు, పోతురాజు వేషాలలో విద్యార్థులు చేసిన నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. పాఠశాల కరస్పాండెంట్ రాధాకృష్ణ పూజ చేసి మొదటి బోనమెత్తి అమ్మవారికి నైవేద్యం అందించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, భూమయ్య, ప్రధానోపాధ్యాయులు మునిందర్ రెడ్డి, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంజీర విద్యాలయంలో బోనాల పండుగ సంబరాలు



**రామాయంపేట (మెదక్) నేటిధాత్రి:**
స్థానిక మంజీరా విద్యాలయంలో శనివారం రోజున ఆషాఢ మాసం సందర్భంగా బోనాల పండుగను ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రతి సంవత్సరము ఘనంగా పాఠశాలలో బోనాల పండుగను నిర్వహించడం జరుగుతుంది .ఈ కార్యక్రమంలో భాగంగా వాసవి మాట్లాడుతూ బోనాల పండుగ 18వ శతాబ్దంలో 1983లో జంట నగరాల్లో వినాశకరమైన ప్లేగు వి జృంభించి అనేకమంది ప్రాణాలను బలిగొన్నప్పుడు ఉజ్జయినిలో ఉన్న మిలిటరీ బెటాలియన్ ప్లేగు నివారణ కోసం ఎల్లమ్మ దేవిని ప్రార్థించడం అది అనాదిగా వస్తుంది. బోనం అనగా భోజనం వికృతి పదం. హిందూ సంప్రదాయం ప్రకారంగా కుండలలో పచ్చ అన్నం, బెల్లం నైవేద్యాలుగా సమర్పించడం జరుగుతుంది. ప్రతి గ్రామంలో ఉన్న గ్రామ దేవతలకు ధూప, దీప నైవేద్యాలతో అమ్మవారిని కొలవడం జరుగుతుంది .బోనాలతో పాటుగా వేపాకులు మామిడి ఆకులు తోరణాలుగా పెట్టడం వలన, మహిళలు కాళ్ళకి పసుపులు పెట్టుకోవడం వల్ల యాంటీబయటిక్ గా పనిచేసి అనేక అంటూ వ్యాధుల నుంచి రక్షించడం జరుగుతుంది .ఆ విధంగానే మా పాఠశాలలో ఈ సంవత్సరము ప్రత్యేకంగా అష్టలక్ష్మిల రూపంలో అమ్మవారిని కొలిచాము .లక్ష్మీదేవి స్వరూపాలు ఆదిలక్ష్మి , గజలక్ష్మి, ధనలక్ష్మి, ధాన్యలక్ష్మి ,మోక్ష లక్ష్మి, సంతానలక్ష్మి ,విద్యాలక్ష్మి ,ధైర్యలక్ష్మి, గా అందంగా అమ్మవారిని అలంకరించి,విద్యార్థిని విద్యార్థులందరూ సాంప్రదాయ దుస్తులలో వచ్చి నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. అఖిలేష్ రెడ్డి సాయి రిత్విక్ రెడ్డి, వల్లభ ,సుష్మేంధర్ ,రామ్ చరణ్లు పోతరాజుల రూపంలో వచ్చి విద్యార్థులందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సురేష్ కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి వాసవి ,మౌనిక, మీనా ,శ్రీశైలం ,యాదగిరి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## చింతల హనుమాన్ దేవాలయం అర్చి దగ్గర బి టి రోడ్డు వేయాలి



**వనపర్తి, నేటిధాత్రి:**
వనపర్తి పట్టణంలో చిట్యాల రోడ్ లో చింతల హనుమాన్ దేవాలయం ఆర్చి దగ్గర చిట్యాల రోడ్డులో కాంట్రాక్టర్ బీటీ రోడ్డు వేయకుండా వదిలి వేశారని పట్టణ బీజేపీ అధ్యక్షుడు బచ్చురాం ఒక ప్రకటన లో తెలిపారు . వర్షం వస్తే మట్టి రోడ్డు గుంతలు ఏర్పడి దేవాల యంలోకి ప్రజలు వెళ్లడానికి ఇబ్బంది లు ఎదుర్కొంటా రని అన్నారు వెంట నే వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి జిల్లా కలెక్టర్ స్పందించి చి ంతల హనుమాన్ దేవాలయం ఆర్చి దగ్గర బి టి రోడ్డు వేయించాలని కో రారు

## గుర్రంపేట లోని బ్లాస్టింగ్ లతో ఏర్పడుతున్న సమస్యల పరిష్కారానికి కమిటీ ఏర్పాటు

**భూపాలపల్లి, నేటిధాత్రి:**
గుర్రంపేట ఎస్సి కాలనీలో సింగరేణి బ్లాస్టింగ్ వల్ల ఏర్పడుతున్న ఇబ్బందులు పరిశీలనకు కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, సింగరేణి అధికారులతో గుర్రంపల్లి గ్రామంలో సింగరేణి సంస్థ ఉపరితల ఘని వల్ల ఏర్పడుతున్న సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్ అండ్ బి, వ్యవసాయ శాఖ, పంచాయతి అధికారి, పరిశ్రమల శాఖ జిఎం, కాలుష్య నియంత్రణ మండలి, పర్యావరణ శాఖ, ఆర్డీఓ ఎంపిడిఓ, ఆర్డీఓ, ఎంపిడిఓలతో కమిటీ ఏర్పాటు చేశామని, అట్టి కమిటీ గ్రామంలో పర్యటించి 15 రోజుల్లో నివేదిక అందచేయాలని ఆదేశించారు. భూపాలపల్లి మండలం గుర్రంపేట గ్రామశివారు ఎస్సి కాలనీ ప్రజలు సింగరేణి సంస్థ ఏర్పాటు చేసిన ఉపరితల ఘని వల్ల ఇళ్లు పగుళ్లు ఏర్పడుతున్నాయని, బ్లాస్టింగ్ వల్ల పెద్ద పెద్ద రాళ్లు వస్తున్నాయని భయబ్రాంతులకు గురవుతూ జీవనం సాగించాల్సి వస్తుందని తమకు న్యాయం చేయాలని చేసిన ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపైనివేదికలు అందచేయాలని పేర్కొన్నారు. బ్లాస్టింగ్ ప్రభావంతో ఏ మేరకు నష్టం వాటిల్లుతుందో, అంచనా వేసి కమిటీ పూర్తి నివేదికను అందజేయాలని సంబంధిత



అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మంగిలాల్, తహసీల్దార్ శ్రీనివాసరావు, సింగరేణి జీఎం హబీబ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు క్షమాపణ చెప్పాలి

**వనపర్తి నేటిధాత్రి:**
వనపర్తి జిల్లా కేంద్రంలో జన సమితి జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాష, మాట్లా డు తూ వికలాంగులు ఉన్నత ఉద్యోగాలకు పనికిరారని అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐఏఎస్ అధికారి స్మిత సబర్వాల్ పై దివ్యాంగుల చట్ట ప్రకారం చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఖాదర్ డిమాండ్ చేశారు .స్మిత సబర్వాల్ బాధ్యత గల ఐఏఎస్ అధికారి గా ఉండి, వికలాంగులు ఉన్నత ఉద్యోగాలకు పనికిరారంటూ అనుచిత వాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఆమె చేసిన ఆరోప నలు రాజ్యాంగ విరుద్ధం చట్టాలను అమలు చేయాల్సిన ఐఏఎస్,అధికా రి ఇలాంటి ఆరో పనలు భవిష్యత్తులో రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఐఏఎస్ అధికారి చెప్పిన మాటలు వెనక్కి తీసుకొని, వికలాంగులకు క్షమాపణ చెప్పా లని ఖాదర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు



## వర్షాలకు ఇండ్లు ,పంటలు దెబ్బతిన్నా బాధితులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి

♦ఏ వై ఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య.



**చిట్యాల, నేటిధాత్రి:**
రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఇండ్లు కూలిన బాధితులను మరియు వివిధ రకాల పంటలు దెబ్బతిన్నా రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్యలి కోరారు. శనివారం రోజున జయశంకర్ జిల్లా చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సరిగొమ్ముల రాజేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి మల్లయ్య, విముక్త చిరుతల పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు అంబాల అనిల్ లు మాట్లాడుతూ గత పది రోజులుగా రాష్ట్ర, జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు అనేక ఇండ్లు కూలి రోడ్డున పడి అవస్థలు పడుతున్నారన్నారు. అలాగే రైతులు వేసిన వివిధ రకాల పంటలు దెబ్బతిన్నాయని వర్షపు నీటిలో మునిగి పోయాయి నష్టపోయారని అన్నారు. వెంటనే బాధితులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంబంధించిన అధికారులతో విచారణ జరిపించి బాధితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇండ్లు కూలిన వారిలో ఎక్కువగా నిరుపేదలు ఉన్నారని చెప్పారు. ఇండ్లు కూలిన బాధితులకు 50వేల రూపాయల నగదు ఒక డబుల్ బెడ్ రూం ఇల్లుమంజూరు చేయాలని, పంటలు దెబ్బతిని నష్ట పోయిన రైతులకు ఎకరాకు 50వేల రూపాయలు అందించి ఆదుకోవాలనిలి వారు కేంద్ర, ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సాంస్కృతిక కార్యాదర్శి జన్నే యుగేందర్, జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్, గుర్రం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి మహిళలకు అవగాహన

**భూపాలపల్లి, నేటిధాత్రి:**
భూపాలపల్లి పురపాలక సంఘం కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం పై అవగాహన సమావేశం మున్సిపల్ కమిషనర్ అధ్యక్షత వహించగా అడిషనల్ కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరైనారు అర్బన్ పిడి మెప్మా రాజేశ్వరి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ప్రభుత్వం వారు భూపాలపల్లి అర్బన్ కు మహిళా శక్తి కార్యక్రమం కింద ఇచ్చిన అవకాశాలను టార్గెట్లను ఇప్పటివరకు పట్టణ మహిళా సంఘాల నుండి మీసేవ కోసం 2, క్యాంటీన్ల కోసం 7, నాటు కోళ్ల పెంపకం గురించి 1, అప్లికేషన్లు వచ్చాయని తెలిపారు మీ సేవకు దరఖాస్తు చేసుకునే మహిళలు డిగ్రీ ఉత్తీర్ణత అయి కంప్యూటర్ స్కిల్స్ ఉండి అనుభవం ఉన్నవారై ఉండాలని డిఎంసి అన్నారు అనంతరం అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం వారు మహిళలకు పెద్దపీట వేస్తున్నారని ప్రతిభ పాటవాలు ఉన్నవారు ఆసక్తి ఉన్నవారు ఇట్టి అవకాశాలను చక్కగా సద్విని యోగం చేసుకోవాలని అన్నారు తమతమ జీవనోపాధిలను పద్ధతిగా క్రమశిక్షణతో నిర్వహించుకొని ఆర్థిక అభివృద్ధి సాధించుకొని తమ తమ



కుటుంబాలను ఉన్నతంగా పోషించుకోవాలని ఇందుకుగాను ప్రభుత్వం వారు పురుషుల పట్ల కంటే మహిళలపై నమ్మకంతో ఇలాంటి అవకాశాలు కల్పిస్తుందని కావున మహిళలు అందరూ ప్రభుత్వం వారి నమ్మకాన్ని నిజం చేస్తూ తమ తమ కుటుంబాల జీవన స్థితిగతులను మెరుగుపరచుకోవాలని అన్నారు మహిళలు కూడా సమాజంలో జరిగే సంఘటనలను మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ అప్రమత్తం అవుతూ ఉండాలని అడిషనల్ కలెక్టర్ అన్నారు మీసేవ క్యాంటీన్లు ఎంబ్రాయిడరీ వర్క్ మగ్గం వర్క్స్ జిరాక్స్ సెంటర్స్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఈవెంట్ మేనేజ్మెంట్ తదితర రంగాలలో మహిళలు చక్కటి క్వాలిటీ ని చక్కటి ప్రతిభను కనబరిచి సక్సెస్ అవ్వాలని అడిషనల్ కలెక్టర్ ఆకాంక్షించారు మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలపై మహిళా సంఘాలపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము కానివ్వకూడదని పట్టుదల నిబద్ధత ఆర్థిక క్రమశిక్షణతో నిర్వహించే యూనిట్లలో విజయం సాధించాలని సమయపాలన సమయస్ఫూర్తి కూడా పాటించాలని అన్నారు ఇట్టి సమావేశంలో అర్బన్ మహిళా సమైక్యల మహిళా సంఘాల లీడర్ల రిసోర్స్ పర్సన్లు సభ్యులు పాల్గొని తమ తమ స్వీయ అనుభవాలను కూడా పంచుకున్నారు అనంతరం మున్సిపల్ కమిషనర్ అడిషనల్ కలెక్టర్ కి అభినందనలు తెలుపుకుంటూ ఇట్టి మహిళా శక్తి అవగాహన కార్యక్రమాన్ని ముగించారు

## పాపన్న జయంతికి ఆగస్టు 18న సెలవు దినంగా ప్రకటించాలి

▶▶మోకు దెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి భూసారపు మొండి గౌడ్

**మంచిర్యాల, నేటిధాత్రి:**
గోల్కొండ కోటను ఏలిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ జయంతి ఆగస్టు 18 రోజున తెలంగాణ ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని మోకు దెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి భూసారపు మొండి గౌడ్ మంచిర్యాల జిల్లా ఇన్చార్జి సమావేశంలో డిమాండ్ చేయడం జరిగింది. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి రోజు జనగామ జిల్లాకు పాపన్న గౌడ్ జిల్లాగా ప్రకటించాలన్నారు. హైదరాబాదులోని ట్యాంక్ బండు పై పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. అలాగే కిలాసాపూర్ లోని పాపన్న కోటను సంరక్షించాలన్నారు. రాష్ట్రంలోని గీత కార్మికులకు ఉచితంగా కాటమయ్య రక్షణ కవచాలు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఏజెన్సీ ప్రాంతాల్లో గీత కార్మికులకు లైసెన్సులు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారికి వెంటనే ఎక్సైజ్ శాఖ ద్వారా లైసెన్సులు మంజూరు చేయాలని కోరారు. అలాగే ప్రతి గీత కార్మికునికి రాష్ట్ర ప్రభుత్వం ఎక్సెల్ మోపెడు బండ్లు అందించాలని కోరడం జరిగింది.



## అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం ను ప్రభుత్వం అధికారికంగా నిర్వహణ చేయాలి

**కొత్తగూడ, నేటిధాత్రి:**
ఐక్య రాజ్యసమితి ప్రపంచ మూల వాసులైన ఆదివాసీలప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలు జీవన విధానాలు, ఆచార కట్టు బాట్లు కల్గి ఉన్న ఆదిమ తెగలు పాటించే పరిపూర్ణమైన ప్రకృతి సహజ సిద్దమైన ఆహారపు అలవాట్ల ను చూరగొని భూమి పుత్రులైన అటవీ వారసులుగా ఆదివాసీలకు ప్రత్యేక గుర్తింపు తీసుక రావడం కోసం ప్రభుత్వాలు అటవీ జాతి తెగల యొక్క మనుగడ తో పాటు అభివృద్ధి కిదోహద పడేలా అటవీ ప్రాంతం లో దుర్భర జీవనం గడుపుతున్న ఆదివాసులను అభివృద్ధి లోకి తీసుకు రావడం కోసం పరిపాలకు లు పాటు పడాలనే కృతనిచయం తో ఆదివాసీలకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు రోజును కేటాయించారు అందుకోసం ఆగస్టు 9న అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం ను ఐక్య రాజ్య సమితి 1982 వ సంవత్సరస్త లో ఈ యొక్క దినోత్సవం ను జరుపుకోవాలని ప్రకటించిందని ఈ



దినోత్సవం ను స్వయంగా ప్రభుత్వమే నిధులు కేటాయించి నిర్వహించాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ప్రభుత్వం ను కోరుతుంది దినోత్సవ నిర్వహణ తో పాటు భారత రాజ్యాంగం లో ఆదివాసీల హక్కులు,చట్టాలను కచ్చితంగా అమలు కోసం దృష్టి సారిస్తూ అన్నీ రంగాల లో అటవీ తెగలను అభివృద్ధి చేయడం కోసం ప్రణాళిక చేసి ఆదివాసీ దినోత్సవం రోజున ప్రతిపాదనలను ఆవిష్కరణ చేసి తెగల అభ్యున్నతి పాలకులు కట్టుబడేలా చర్యలు తీసుకోవాలని ఆదివాసీ లు ఆగస్టు 9 న ప్రతి గూడెం లో ఆకుపచ్చని జెండాలను ఎగరేసి మా ఊళ్ళో మా రాజ్యం అనే నినాదం ఐక్యత ను చాటుకోవాలని ఆదివాసీ దినోత్సవం రోజున తుడుందెబ్బ ఆధ్వర్యంలో సాంప్రదాయక ఆచార కళారుపాలను ప్రదర్శనల్తో మండల,డివిజన్,జిల్లా,పట్టణ కేంద్రాలలో ర్యాలీ లు చేయాలనీ తుడుందెబ్బ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి పిలుపునిచ్చారు కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు సిద్దబోయిన బిక్షం,ఉద్యోగుల సంఘం నాయకులు ముడిగే రాంచందర్, చుంచ మహేందర్,తుడుందెబ్బ నాయకులు అలెం జంపయ్య,సిద్దబోయిన లక్ష్మీ నారాయణ లు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్ లో గిరిజనులకు తీవ్ర అన్యాయం

♦ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు కేతిరి రాజయ్య

**కాటారం, నేటిధాత్రి:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ లో గిరిజనులకు తీవ్ర అన్యాయం చేసిందని తెలంగాణ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు కేతిరి రాజయ్య పత్రిక ప్రకటనలో ఆరోపించారు. ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో ప్రసంగంలో అవస్తవాలు మాట్లాడారని అన్నారు. రాష్ట్ర రెవెన్యూ వ్యయం 2,20,945 లక్షల కోట్లలో గిరిజనుల జనాభా నిష్పత్తి 10% ప్రకారం 22 వేల కోట్లు కేటాయించాల్సి ఉండగా, కేవలం 17,056 కోట్లు మాత్రమే కేటాయించడం అసెంబ్లీ సాక్షిగా గిరిజన సమాజాన్ని తప్పుదోవ పట్టించడమే నాని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గిరిజలకు ఇచ్చిన హామీలన్నింటిని 100 రోజుల్లో అమలు చేస్తానన్నారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొదటి బడ్జెట్లో హామీలకు నిధులు కేటాయించకుండా గిరిజనుల మోసం చేసిందని విమర్శించారు. ట్రైకార్ సంస్థ ద్వారా గిరిజనులు అందరికీ 90 శాతం సబ్సిడీ రుణాలు అందిస్తామన్న ప్రభుత్వం గత ప్రభుత్వం కేటాయించిన 420 కోట్లలో తగ్గించి ప్రభుత్వం బడ్జెట్లో కేవలం 300 కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. ఏకలవ్య కార్పొరేషన్, సేవాలాల్ మహారాజ్ కార్పొరేషన్, ఆదివాసి కార్పొరేషన్ అభివృద్ధి కొరకు ఒక్కొక్క కార్పొరేషన్ కి 1000 కోట్ల నిధులతో కూడిన కార్పొరేషన్ నియమించాలన్నారు. అంబేద్కర్ అభయ హస్తం పేరుతో ప్రతి గిరిజన కుటుంబానికి గిరిజన బంధు తరహాలో 12 లక్షల రుణ సౌకర్యం కల్పిస్తామన్న హామీకి బడ్జెట్లో ఒక రూపాయి కూడా కేటాయించలేదన్నారు. సమ్మక్క సారక్క గ్రామీణ ఆదివాసి అభివృద్ధి పథకం కింద ప్రతి గూడెం, తండా గ్రామపంచాయతీలకు ప్రతి ఏటా 25 లక్షల



రూపాయలు ఇచ్చే విధంగా బడ్జెట్లో కేటాయింపు చేస్తామని హామీని గాలికి వదిలేసారని ఆరోపించారు. ఉన్నత చదువుల కొరకు వెళ్లే విద్యార్థులకు స్కాలర్షిప్ నేటికీ పెండింగ్లో ఉన్న నిధులను విడుదల చేయాలని అన్నారు.

## సాయి అంధుల ఆశ్రమంలో అన్నదానం



**శ్రీరాంపూర్, (మంచిర్యాల), నేటిధాత్రి:**
శ్రీరాంపూర్ ప్రాంతంలోని సాయి అందుల సృష్టి ఆశ్రమంలోని పెద్దల సమక్షంలో కుర్రె హరిక పుట్టినరోజు వేడుకలను శనివారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో ఉన్న వారికి దగ్గరుండి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నా పుట్టినరోజు వేడుకలను ఆశ్రమంలోని వారితో కలిసి జరుపుకోవడం సంతోషకరంగా ఉందని తెలిపారు. స్వయంగా నా చేతులతో ఆశ్రమంలోని వారందరికీ అన్నం వడ్డించడం. మనస్ఫూర్తిగా కలమశం లేని స్వచ్ఛమైన వారందరి ఆశీస్సులను పొందడం ఎంతో సంతృప్తిగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.






# టైమ్ వేస్ట్ చేసుకోకు

'విలువలేని మనుషుల గురించి పట్టించుకోవడం మానేస్తే మంచిది. పనికిమాలిన ప్రపంచానికి దూరంగా బతకండి. మనం ఆనందంగా బతకాలి. మనవారిని కూడా ఆనందంగా ఉంచాలి. ఇదే నిజమైన జీవితం.' అంటూ తన ఇన్‌స్టా ద్వారా అభిమానులకు మెసేజ్ చేసింది బాలీవుడ్ భామ పరిణితీ చోప్రా. రీసెంట్‌గా 'అమర్‌సింగ్ చంకీల' సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించింది ఈ ముద్దుగుమ్మ. గత ఏడాది రాజ్యసభ సభ్యుడు రాఘవ్ చద్దాను వివాహం ఆడిన పరిణితీ.. ఓవైపు వైవాహిక జీవితాన్ని ఎంజాయ్‌చేస్తూ, మరోవైపు ఇన్‌స్టా ద్వారా అభిమానులతో ఇంటరాక్ట్ అవుతూ ఉంది. రీసెంట్‌గా ఆమె అభిమానులకోసం విలువైన విషయాలతో ఓ పోస్ట్ పెట్టింది. 'బతకడం జంతువులు కూడా చేస్తాయి. జీవించడం మనిషి మాత్రమే చేస్తాడు. జీవితంలో ప్రతిక్షణం విలువైనది. ఆ సమయాన్ని ఇతరుల మెప్పుకోసం వృథా చేసుకోకు. నీకు నచ్చినట్టు జీవించు. ఇతరుల్ని మెప్పించడం మొదలుపెడితే.. జీవించడం మరిచిపోతాం.' అంటూ అద్భుతంగా రాసుకొచ్చింది పరిణితీ.

# యానిమల్' వివాదంపై తొలిసారి స్పందించిన రణ్‌బీర్ కపూర్

బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్, అర్జున్ రెడ్డి ఫేమ్ సందీప్ రెడ్డి వంగా కాంబోలో వచ్చిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'యానిమల్' గతేడాది డిసెంబర్ 01న ప్రేక్షకులు ముందుకు వచ్చిన ఈ చిత్రం విడుదలైన రోజు నుంచే బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించడమే కాకుండా రూ.900 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. అయితే ఈ సినిమాపై సినీ, రాజకీయ ప్రముఖులు విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. ముఖ్యంగా బాలీవుడ్ దిగ్గజ లిరిక్ రైటర్ జావేద్ అక్తర్ ఇలాంటి చిత్రాలు ప్రేక్షకులకు ఏం సందేశాలు ఇస్తున్నాయని చేసిన వ్యాఖ్యలు అప్పట్లో సంచలనం రేపాయి. ఇక దీనికి కౌంటర్‌గా 'యానిమల్' దర్శకుడు సందీప్ వంగా కూడా ఘాటుగా రిప్లయ్ ఇచ్చాడు. దీంతో ఈ వివాదం మరింత ముదిరింది. అయితే ఈ యానిమల్ సినిమాపై వచ్చిన వివాదలపై తాజాగా స్పందించాడు నటుడు రణ్‌బీర్ కపూర్. నేను మొదట ఈ కథ విన్నప్పుడు చాలా భయపడ్డాను. అయితే తాను గుడ్ బాయ్ అనే ఇమేజ్ నుంచి దూరంగా వెళ్లాలి అనుకున్నాను. ఈ క్రమంలోనే యానిమల్ చేశాను. ఈ సినిమా విడుదల అయ్యాక చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. మూవీ చూసిన కొందరు బాగుందని అని చెప్పగా నా కుటుంబ సభ్యులు మరికొంతమంది ఇలాంటి సినిమా ఎలా చేశావని తిట్టారు. ప్రేక్షకుల కోసమే ఈ సినిమా చేసిన.. అది తప్పు దారిలో ప్రేక్షకుల దగ్గరికి వెళ్లింది. ముఖ్యంగా సోషల్ మీడియాలో ఈ సినిమాపై నెగిటివ్ ప్రచారం చేయడం. ఇదోక స్త్రీ ద్వేషపూరిత చిత్రమని చెప్పడం మాకు నెగిటివ్ అయ్యింది. సందీప్ వంగా తీసిన కబీర్ సింగ్(అర్జున్ రెడ్డి) కూడా ఇంతకుముందు ఇలాంటి వివాదాలనే ఎదుర్కోంది. అందుకే అవి పట్టించుకోలేదు. యానిమల్ సినిమా నచ్చని వారిలో ఇండస్ట్రీ వాళ్లు ఉన్నారు. వాళ్లకి ఒక్కటే చెప్పాను. క్షమించండి మరోసారి ఇలాంటి సినిమా చేయను అంటూ రణ్‌బీర్ కపూర్ వెల్లడించాడు.



# బంగారం లాంటి టైటిల్?



మహేశ్‌బాబు-రాజమౌళి సినిమాకు సంబంధించిన ఆసక్తికరమైన విషయం ఒకటి బయటకు వచ్చింది. ఈ పాన్ వరల్డ్ ఫ్రాంచైజీకి 'గోల్డ్' అనే పేరును ఖరారు చేసినట్టు విశ్వసనీయ సమాచారం. ట్రెజర్ హంట్ నేపథ్యంలో సాగే కథాంశం కావడం చేత, 'గోల్డ్' అనే టైటిల్ ఈ కథకు యాప్ట్‌గా ఉంటుందని, పైగా 'గోల్డ్' యూనివర్సల్ టైటిల్ కాబట్టి.. ఈ టైటిలే కరెక్ట్ అని రాజమౌళి భావిస్తున్నారట. ఇందులో మహేశ్ ద్విపాత్రాభినయం చేస్తున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ఓ పాత్ర హనుమంతుడి లక్షణాలతో కూడి ఉంటుందట. దీనికి సంబంధించిన నిజానిజాలు తెలియాల్సివుంది. ఇదిలావుంటే.. షూటింగ్ ప్రారంభానికి ముందే ఈ సినిమాకు సంబంధించిన ఓ గ్లింప్స్‌ని విడుదల చేసే యోచనలో రాజమౌళి ఉన్నట్టు వినికిడి. ఆ గ్లింప్స్ ద్వారా ఇందులో నటించే నటీనటుల వివరాలు ప్రకటిస్తారట. అదే రోజున టైటిల్ కూడా అనౌన్స్ చేస్తారా? అనేది తెలియాల్సివుంది. విజయేంద్రప్రసాద్ కథనైతే సిద్ధం చేశారు. మాటలు రాసే బాధ్యతను సాయిమాధవ్ బుర్రాకు అప్పజెప్పే యోచనలో దర్శకధీరుడు ఉన్నట్టు ఇన్‌సైడ్ టాక్. త్వరలోనే ఈ సినిమాకోసం రాజమౌళి ఓ వర్క్‌షాప్ నిర్వహించనున్నారు. అది పూర్తయ్యాకే షూటింగ్ అని తెలుస్తున్నది. మరో ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. ఇందులో కీలమైన ప్రతినాయకుడి పాత్రను చియాన్ విక్రమ్ పోషించనున్నారట.

# బోనాలు స్పెషల్.. రవితేజ 'మిస్టర్ బచ్చన్' టీజర్ అప్‌డేట్




మాస్ మహారాజా రవితేజ, దర్శకుడు హరీశ్ శంకర్ కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'మిస్టర్ బచ్చన్' . 'నామ్ తో సునా హొగా' అనేది ఈ సినిమా ట్యాగ్‌లైన్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి షో రీల్‌తో పాటు పాటలు విడుదల చేయగా ఫుల్ రెస్పాన్స్ వచ్చింది. అయితే ఈ సినిమానుఇండిపెండెన్స్ కానుకగా ఆగష్టు 15న విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించిన విషయం తెలిసిందే.



# నాకు త్రివిక్రమ్‌తో గొడవలు లేవు మన్మథుడు దర్శకుడు

టాలీవుడ్ టాప్ దర్శకుడు త్రివిక్రమ్‌కు సీనియర్ దర్శకుడు కె.విజయ్‌భాస్కర్ మధ్య గొడవలు అయినట్లు ఈ మధ్య సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అయిన విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై కె.విజయ్‌భాస్కర్ స్పందించాడు. నాకు త్రివిక్రమ్‌కు ఎటువంటి గొడవలు లేవు అవి ఫేక్ వార్తలు నమ్మకండి. త్రివిక్రమ్ ఈ మధ్యనే మా సినిమా షూటింగ్ సెట్‌కు కూడా వచ్చాడు. షూటింగ్‌లో మా అందరితో సరదాగా గడిపాడు అని తెలిపాడు . కె.విజయ్‌భాస్కర్ దర్శకుడిగా, త్రివిక్రమ్ రచయితగా.. ఈ ఇరువురి కాంబినేషన్‌లో నువ్వేకావాలి, మన్మథుడు, నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలు రూపొందాయి. అయితే త్రివిక్రమ్ దర్శకుడిగా మారిన తరువాత విజయ్‌భాస్కర్ దర్శకుల రేసులో వెనుకబడ్డాడు. తాజాగా ఆయన తన తనయుడు హీరోగా ఉషాపరిణయం అనే చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. ఈ సినిమా ప్రమోషన్‌లో భాగంగా మాట్లాడుతూ తనకు త్రివిక్రమ్‌తో ఎటువంటి గొడవలు లేవని స్పష్టం చేశాడు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉషా పరిణయం కథను ప్రేమకు నేను ఇచ్చే నిర్వచనంలా రూపొందించాను. ప్రేమ అనేది హింసాత్మకంగా వుండకూడదు. హింస్మాతకంగా వుంటే అది ప్రేమకాదు. అయితే నేటి రోజుల్లో ప్రేమ ఈ విధంగా మారిపోవడం ఎంతో భాదాకరం. అందుకే ఈ చిత్రం ద్వారా నిజమైన ప్రేమను చెప్పబోతున్నాను. ఈ విషయాన్ని ఓ మేసేజ్‌లా కాకుండా ఓ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ కథతో పూర్తి వినోదాత్మకంగా నా స్టయిల్‌లో చెబుతున్నాను' అన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ నా దర్శకత్వంలో తెరకెక్కిన మన్మథుడు కథ చిరంజీవికి మ్యాచ్ అవ్వదు. జై చిరంజీవ వెంకటేష్‌కు సరిపోదు. నువ్వు నాకు నచ్చావ్ సినిమాలో వెంకటేష్‌ను తప్ప ఎవరినీ ఊహించుకోలేం. అలాగే ఈ సినిమా కథ ఓ కుర్రాడి కోసం తయారుచేసిన కథ. 'ఉషా పరిణయం' కేవలం నా కొడుకు కోసమే తయారుచేసిన కథ కాదు. ఈ కథకు అతను సరిపోయాడు. సినిమా చేసిన తరువాత ఇది కమల్ కోసమే చేసిన కథలా అనిపించింది' అన్నారు. శ్రీకమల్, తాన్వీ ఆకాంక్ష జంట విజ యభాస్కర్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా ఆగ˘స్టు 2న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# సమంతా సిటాడెల్‌కు డేట్ కన్‌ఫర్మ్ అయ్యిందా?



వహిస్తున్న సిటాడెల్: హనీ-బన్నీ యాక్షన్ థ్రిల్లర్ గా ఈ సిరీస్ రూపొందుంతుంది. సమంతా హీరోయిన్ గా బాలీవుడ్ హీరో వరుణ్ ధావన్ హీరోగా ఈ సిరీస్ లో నటిస్తున్నారు. అయితే ఈ సిరీస్‌కు సంబంధించి ఆగష్ట్ 1 న అప్ డేట్ రాబోతుంది అని సమాచారం. ఆ అప్ డేట్ ఓటీటీ స్ట్రీమింగ్ డేట్ ప్రకటించనున్నారా? అని సమంతా అభిమానులు ఎదురుచూస్తున్నారు.

తెలుగు, తమిళ చిత్ర పరిశ్రమలో తనకంటూ ఓ గుర్తింపు ఏర్పరుచుకున్ననటి సమంతా. అగ్ర క˘థానాయికలలో ఓ వెలుగు వెలిగిన హీరోయిన్ల లో సమంతా ఒకరు. అక్కినేని నాగచైతన్య హీరోగా ఏ మాయ చేసావే సినిమాతో తొలిసారిగా తెలుగు చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టింది. ఆతరువాత ఈ భామ ఈగ, దూకుడు, స˘ తమ్మవాకిట్లో సిరిమల్లె చెట్టు, అత్తారింటికి దారేది, రంగస్థలం, మహానటి, మజిలీ వంటి చిత్రాలలో నటించింది. రాజ్ అండ్ డీకే రూప˘ొందంచిన వెబ్ సిరీస్ ది ఫ్యామిలి మ్యాన్, ఫార్జ్జీలోను తనదైన శైలిలో నటించి అందరి ప్రశంసలు అందుకుంది. ఆ తరువాత ఈ భామ నటించిన శాకుంతలం, ఖుషీ చిత్రాలు డిజాస్టర్ లుగా నిలిచాయి.సమంతా అక్కినేని నాగచైతన్యతో వివాహం జరగడం ఆ తరువాత వారి వివాహబంధంలో కొన్ని ఒడిదుడుకుల వల్ల విడాకులు తీసుకున్న సంగతి తెలిసిందే. ఆ తరువాత సామ్ మయోసిటిస్ అనే వ్యాధి తో అనారోగ్యానికి గురైంది. కొన్ని రోజులు సినిమాలకు దూరంగా ఉండి చికిత్స తీసుకున్నారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం కుదుటపడింది. మళ్లీ షూటింగ్‌లతో బిజీ కావాలని ఆమె కోరుకుంటోంది. ఇటీవలే ఈ అందాల తార తన పుట్టిన రోజు సందర్భంగా మా ఇంటి బంగారం అనే సినిమాను తన సొంత నిర్మాణంలో నిర్మిస్తున్నట్లు ప్రకటించింది. అయితే ఈ సినిమా ఇంకా ప్రారంభం కాలేదు. దీనికి సంబంధించిన వివరాలు కూడా వెల్లడించలేదు. వీటితో పాటు ఈ భామ నటించనున్న మరికొన్ని ప్రాజెక్టులు కూడా చర్చల దశలో వున్నాయని తెలిసింది. ఇదిలా వుండగా సమంతా ఒక వెబ్ సిరీస్ లో కూడా నటిస్తున్న విషయం తెలిసిందే. రాజ్ అండ్ డీకే దర్శకత్వం

# వాటిని అస్సలు పట్టించుకోను



కీర్తి సురేశ్ కొంతకాలంగా ప్రేమలో ఉన్నదట. తన చిరకాల స్నేహితుడే తన ప్రియుడట. త్వరలోనే అతడ్ని కీర్తి పెళ్లాడబోతున్నదట. గత కొంతకాలంగా కోలీవుడ్ మీడియాలో ఈ వార్త తెగ చక్కర్లు కొడుతున్నది. ఇదిలావుంటే.. కీర్తిసురేశ్ నటించిన 'రఘు తాత' చిత్రం ఆగస్ట్ 15న విడుదల కానుంది. ఈ సందర్భంగా కీర్తి ఆ సినిమా ప్రమోషన్స్‌లో విరివిగా పాల్గొంటున్నది. ఇదే అదనుగా మీడియావాళ్లు పెళ్లి వార్త గురించి కీర్తిని ప్రశ్నించారు. కీర్తి మాట్లాడుతూ 'నా కెరీర్ గురించి, నా పాత్రల గురించి ఎవరైనా వివరణాత్మకంగా విమర్శలు చేస్తే వాటిని తప్పకుండా స్వీకరిస్తా. ఎందుకంటే విమర్శల వల్ల జాగ్రత్త పడొచ్చు. కొత్త విషయాలు తెలుసుకోవచ్చు. కానీ నా వ్యక్తిగత విషయాల గురించి కామెంట్ చేస్తే మాత్రం అస్సలు పట్టించుకోను. పరిగణనలోకి తీసుకోను కూడా. ఒకవేళ పొరపాటున పట్టించుకుంటే, మీరంతా కలిసి ఆ అబద్ధాన్ని నిజం చేసేస్తారు' అంటూ అందంగా నవ్వేసింది కీర్తిసురేశ్.




# ప్రభుత్వ బడుల పేర్లలో జాతి, కులం ప్రస్తావనొద్దు

**▶▶ తమిళనాడు ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం**

చెన్నై, నేటిధాత్రి:
తమిళనాడులోని ప్రభుత్వ పాఠశాలల పేర్ల నుంచి జాతి లేదా కులం పేర్లను తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మద్రాస్ హైకోర్టు శుక్రవారం ఆదేశించింది. కల్లకురిచి కల్తీ మద్యం కేసుపై విచారణ సందర్భంగా తనంతట తాను ఈ ఆదేశాలను ఇచ్చింది. కల్వరాయన్ హిల్స్ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలల పేర్లలో కులం, జాతి పేర్లు ఉంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపింది. 'గవర్నమెంట్ ట్రైబల్ రెసిడెన్షియల్ స్కూల్' వంటి పేర్లు ఉంటున్నాయని, వీటిలోని 'ట్రైబల్' పదాన్ని తొలగించాలని ఆదేశించింది. ఇటువంటి పేర్లు ఉండటం వల్ల ఆ పాఠశాలలో చదివే విద్యార్థులు చులకన భావానికి గురవుతారని తెలిపింది. సమీప ప్రాంతాల్లోని ఇతర పాఠశాలల విద్యార్థులతో సమానంగా కాకుండా, తాము గిరిజన పాఠశాలలో చదువుతున్నామని భావిస్తారని వివరించింది.



## ఇవి కూడా చదవండి..

### కర్ణాటకలో లిథియం నిక్షేపాలు : కేంద్రం

న్యూఢిల్లీ: కర్ణాటకలోని మండ్య, యాదగిరి జిల్లాల్లో లిథియం నిక్షేపాలను గుర్తించినట్లు కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రకటించారు. రాజ్యసభలో అడిగిన అన్‌స్టార్డ్ ప్రశ్నకు సమాధానం చెప్తూ, అటామిక్ మినరల్స్ డైరెక్టరేట్ (ఏఎండీ) మండ్య జిల్లాలోని మర్లగల్ల ప్రాంతంలో 1,600 టన్నుల లిథియంను ప్రాథమిక సర్వేలో గుర్తించినట్లు తెలిపారు. లిథియం కోసం ఛత్తీస్‌గఢ్‌లోని కోర్బా జిల్లాతో సహా దేశంలోని అనేక ప్రాంతాల్లో అన్వేషిస్తున్నట్లు తెలిపారు.

# ఉపగ్రహాలకు విద్యుత్ కోసం అంతరిక్షంలో పవర్ గ్రిడ్



న్యూయార్క్, నేటిధాత్రి:
ఉపగ్రహాలకు విద్యుత్తును సరఫరా చేసేందుకు అంతరిక్షంలో సోలార్ పవర్ గ్రిడ్‌ను ఏర్పాటు చేసేందుకు ఓ స్టార్టప్ ముందుకొచ్చింది. ఫ్లోరిడాకు చెందిన స్టార్ క్యాచర్ ఇండస్ట్రీస్ అనే సంస్థ.. వచ్చే ఏడాది నాటికి దిగువ భూ కక్ష్యలో పవర్ గ్రిడ్ ఏర్పాటుకు సమాయత్తం అవుతున్నది. దీనికోసం 12.25 మిలియన్ డాలర్ల ఫండ్‌ను సిద్ధం చేయాలని ప్రణాళిక రచించింది. ఇది విజయవంతమైతే అనేక ఉపగ్రహాలు సోలార్ విద్యుత్తుతో నడవనున్నాయి.

# దాడి జరిగిన చోటే భారీ ర్యాలీకి సిద్ధమైన ట్రంప్




అమెరికా , నేటిధాత్రి:
అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం ప్రకటించారు. ఇటీవలే తనపై దాడి జరిగిన పెన్సిల్వేనియాలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ విషయాన్ని తన ట్రూత్ సోషల్ మీడియా ఖాతా ద్వారా ప్రకటించారు. ఈ ర్యాలీ కోసం తాను బట్లర్ కు తిరిగి వెళ్తున్నట్లు తెలిపారు. ఇటీవలే నాపై కాల్పులు జరిగిన చోటే ర్యాలీ నిర్వహించబోతున్నాను. నేను మా ప్రియమైన ఫైర్‌ఫైటర్ కోరే గౌరవార్థం ఆయన్ని స్మరించుకుంటూ భారీ ర్యాలీ చేపట్టబోతున్నా. ఇందుకోసం పెన్సిల్వేనియాలోని బట్లర్‌కు తిరిగి వెళ్తున్నాను. ఈ ర్యాలీకి సంబంధించిన పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడిస్తా. వివరాల కోసం వేచి ఉండండి' అని తన పోస్ట్‌లో ట్రంప్ పేర్కొన్నారు. జూలై 13న అమెరికాలోని పెన్సిల్వేనియాలో చేపట్టిన ఎన్నికల ప్రచార ర్యాలీలో ట్రంప్‌పై దాడి జరిగిన విషయం తెలిసిందే. ఓ ఆగంతకుడు కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో ఆయన తృటిలో ప్రాణాలతో బయటపడ్డారు. అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో భాగంగా ట్రంప్ వేదికపై మాట్లాడుతూ తనకు కుడివైపున ఉన్న ఓ అక్రమ వలసదారుల గణాంకాలకు సంబంధించిన చార్ట్‌ను చూపిస్తూ అటు వైపు తల తిప్పారు. ఆ తర్వాత దుండగుడు కాల్పులు జరపగా బుల్లెట్ ట్రంప్ చెవిని తాకింది. ఒక వేళ ట్రంప్ అటువైపు తిరగకుంటే బుల్లెట్ నేరుగా తలలోకి దూసుకెళ్లేది. ఇక ఈ కాల్పుల ఘటనలో మాజీ అగ్నిమాపక సిబ్బంది కోరే ప్రాణాలు కోల్పోయారు.

# పట్టాలు తప్పిన గూడ్స్ రైలు



**ముంబై, నేటిధాత్రి:** గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. నాలుగు వ్యాగన్లు పూర్తిగా పట్టాలు తప్పినట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఈ సంఘటన వల్ల రైళ్ల రాకపోకలపై ఎలాంటి ప్రభావం లేదని చెప్పారు. అయితే గూడ్స్ రైలు పట్టాలు తప్పిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మహారాష్ట్రలోని పాల్ఘడ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శనివారం బోయిసర్ స్టేషన్ సమీపంలో గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. నాలుగు వ్యాగన్లు ట్రాక్ తప్పినట్లు రైల్వే అధికారులు తెలిపారు. లోకల్, మిగతా రైళ్లపై ఎలాంటి ప్రభావం పడలేదని పశ్చిమ రైల్వే సీపీఆర్వో చెప్పారు. అయితే పట్టాలు తప్పిన గూడ్స్ రైలు వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. కాగా, వారం రోజుల్లో పలు గూడ్స్ రైళ్లు పట్టాలు తప్పాయి. జూలై 20న ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్, మొరాదాబాద్ సెక్షన్ల మధ్య గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. జూలై 21న పశ్చిమ బెంగాల్‌లోని నాడియా జిల్లా రానాఘాట్‌లోని గూడ్స్ వార్డులో షంటింగ్ సమయంలో గూడ్స్ రైలుకు చెందిన గార్డు కోచ్ పట్టాలు తప్పింది. అదే రోజున రాజస్థాన్‌లోని అల్వార్ గూడ్స్ స్టేషన్ నుంచి రేవారీకి వెళుతున్న సరుకు రవాణా రైలు మథుర ట్రాక్‌పై పట్టాలు తప్పింది. జూలై 26న ఒడిశాలోని భువనేశ్వర్ రైల్వే స్టేషన్ సమీపంలో అంగుల్ వెళుతున్న గూడ్స్ రైలుకు చెందిన రెండు వ్యాగన్లు పట్టాలు తప్పాయి.

# ఏటీఎంలో నింపాల్సిన 2కోట్లతో పరార్

**▶▶ గుర్తుపట్టకుండా గుండు కొట్టించుకున్న ఉద్యోగి.. ఏపీలో ఘరానా**

ఏపీ, నేటిధాత్రి:
కంచే చేను మేసిందన్న చెందంగా.. బ్యాంకుల నుంచి భద్రంగా డబ్బును తీసుకెళ్లి ఏటీఎంల్లో నింపాల్సిన ఉద్యోగే దాన్ని దొంగిలించాడు. సెక్యూరిటీ కళ్లు కప్పి పారిపోయిన ఆ ఉద్యోగి.. తనను ఎవరూ గుర్తుపట్టకుండా ఉండేందుకు గుండు కూడా కొట్టించుకోవడం గమనార్హం. ఏపీలోని తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి దానవాయిపేటలో ఈ చోరీ జరిగింది. అయితే చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులు.. 12 గంటల్లోనే నిందితుణ్ని పట్టుకుని జైల్లో పెట్టారు. వివరాల్లోకి వెళ్తే.. అంబేడ్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరం మండలం మాచర్ల మెట్ట గ్రామానికి చెందిన వాసంశెట్టి అశోక్ హిటాచి క్యాష్ మేనేజ్‌మెంట్ సంస్థలో కాంట్రాక్ట్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. ఏటీఎంల్లో డబ్బులు డిపాజిట్ చేయడం అతని పని. ఈ క్రమంలోనే ఏటీఎంల్లో మనీ నింపేందుకు హెచ్‌డీఎఫ్‌సీ దానవాయిపేట బ్రాంచి నుంచి రూ. 2.4 కోట్లు విత్‌డ్రా చేశాడు. ఈ మొత్తాన్ని 19 ఏటీఎంల్లో ఫిల్లింగ్ చేయాల్సి ఉంది. అయితే ఆ డబ్బును ఏటీఎంల్లో నింపకుండా సెక్యూరిటీ కళ్లుగప్పి దొడ్డిదారిన పరారయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న హిటాచి క్యాష్ మేనేజ్‌మెంట్ సంస్థ యాజమాన్యం రాజమండ్రి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో రంగంలోకి దిగిన రాజమండ్రి వన్‌టౌన్ పోలీసులు.. ఆరు బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. అయితే ఈ ఘటనను 12 గంటల్లోనే పోలీసులు ఛేదించారు. సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించడంతో పాటు.. సంబంధిత టోల్ ప్లాజాలకు అశోక్ ఫొటోలను పంపించడం ద్వారా అశోక్ తన స్వగ్రామం మాచర్లమెట్టకు వెళ్లినట్లుగా



పోలీసులు గుర్తించారు. అతన్ని అరెస్టు చేయడంతో పాటు అశోక్ నుంచి రూ. 2.20 కోట్లు స్వాధీనం చేసుకున్నారు. అయితే, రూ. 2.20 కోట్లను కొట్టేసిన అశోక్.. ఎవరూ గుర్తుపట్టకుండా ఉండేందుకు గుండు కూడా కొట్టించుకున్నట్లుగా పోలీసులు వెల్లడించారు.

# బెంగళూరుకు కుక్క మాంసం రవాణా?

బెంగళూరు, నేటిధాత్రి:
కర్ణాటక రాజధాని బెంగళూరుకు కుక్క మాంసం రవాణా చేస్తున్నట్లు అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో రాజస్థాన్ నుంచి రైలులో వచ్చిన మాంసం శాంపిల్స్‌ను అధికారులు సేకరించారు. పరీక్ష కోసం ల్యాబ్‌కు పంపారు. శుక్రవారం సాయంత్రం బెంగళూరులోని కేఎస్‌ఆర్ రైల్వే స్టేషన్‌లో గందరగోళం చెలరేగింది. ఒక వ్యాపారి మటన్ ముసుగులో కుక్క మాంసాన్ని సరఫరా చేస్తున్నాడని హిందుత్వ గ్రూపులు విమర్శించాయి. రాజస్థాన్ రాజధాని జైపూర్ నుంచి జైపూర్-మైసూర్ ఎక్స్‌ప్రెస్‌లో కుక్క మాంసం డబ్బాలు రవాణా అవుతున్నాయని కొందరు ఆరోపించారు. 90 మాంసం పార్సిల్స్‌ను వాహనంలోకి లోడ్ చేయడాన్ని అడ్డుకున్నారు. కాగా, రైలులో పార్సిల్ ద్వారా రవాణా అయిన మాంసం మటన్ అని ఆ వ్యాపారి తెలిపాడు. తాను గత 12 ఏళ్లుగా ఈ వ్యాపారం చేస్తున్నట్లు చెప్పాడు. అయితే ఆ మాంసం పార్సిల్స్‌పై రైల్వే స్టేషన్‌లో గందరగోళం చెలరేగింది. దీంతో ఫుడ్ సేఫ్టీ అధికారులు అక్కడకు చేరుకున్నారు. మాంసం నమూనాలను సేకరించారు. ఏ జంతువు మాంసాన్ని రవాణా





చేస్తున్నారో అన్నది గుర్తించేందుకు శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపారు. మటన్ కాకుండా ఇతర జంతువుల మాంసంగా తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

# మహానంది క్షేత్రం వద్ద చిరుత కలకలం

నంద్యాల, నేటిధాత్రి:
నంద్యాల జిల్లా మహానంది క్షేత్రం గోశాల వద్ద చిరుత సంచారం కలకలం సృష్టిస్తోంది. శనివారం ఉపాలయం వద్ద చిరుత రాకను గమనించిన సెక్యూరిటీ గార్డులు కేకలు వేయడంతో అక్కడి నుంచి చిరుత సమీప అటవిప్రాంతంలోకి పారిపోయింది. ఇటీవల కాలంలో చిరుత ఆరుసార్లు ఆలయ సమీపంలోకి రావడం పట్ల భక్తులు ఆందోళనకు గురవుతున్నారు. ఈనెల 18న పాతాళ గంగ పాత మెట్ల మార్గం వెళ్లే వైపు చిరుత సంచారాన్ని గమనించిన భక్తులు ఆలయ అధికారులకు సమాచారం అందించారు. గతంలోనూ ఇదే ప్రాంతంలో పలుమార్లు చిరుత సంచరించగా అటవీశాఖ అధికారులు డోలు శబ్దాలు చేయించడంతో తరువాత చిరుత కనిపించకుండా పోయింది. చిరుత నివాస ప్రాంతాల్లో రాకుండా



చర్యలు తీసుకోవాలని స్థానికులు, భక్తులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా స్థానికులు, భక్తులు రాత్రి సమయాల్లో అప్రమత్తంగా ఉండాలని దేవస్థానం అధికారులు సూచించారు.

# బ్లాక్ సోల్జర్ ఫ్లై.. చెత్తను శుభ్రం చేసే ఈగలు!



సిడ్నీ, నేటిధాత్రి:
ఆస్ట్రేలియాకు చెందిన మాక్వరీ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు జన్యుసవరణ చేసిన ఈగ (బ్లాక్ సోల్జర్ ఫ్లై)ను అభివృద్ధి చేశారు. ఈ ఈగలు సేంద్రియ వ్యర్థాల నుంచి పరిశ్రమ వ్యర్థాల వరకు అన్నింటినీ తినేస్తాయట. దాంతో చెత్తంతా శుభ్రం అవుతుంది. అంతేకాదు.. లూబ్రికెంట్లు, బయోఫ్యుయల్స్, నాణ్యమైన జంతు ఆహారపదార్థాల తయారీలోనూ ఉపయోగపడతాయని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. అటు చెత్తను శుభ్రం చేయటం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చని, గ్రీన్ హౌజ్ గ్యాస్ నుంచి ఉపశమనం పొందవచ్చని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం 40-70 శాతం ఆర్గానిక్ వేస్ట్ గుట్టలుగుట్టలుగా పేరుకుపోతున్నది. అలా పేరుకుపోయిన పదార్థాల నుంచి మీథేన్ వాయువు ఉత్పత్తి అయ్యి గ్రీన్ హౌజ్ ఎఫెక్ట్‌కు కారణమవుతున్నది.

# పారిస్ ఒలింపిక్స్ ఆరంభ సంబరాల్లో ముఖేశ్ నీతా అంబానీ దంపతులు

డేస్క్, నేటిధాత్రి:
పారిస్ ఒలింపిక్స్ ప్రారంభోత్సవ సంబరాల్లో అపరకుబేరుడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేశ్ అంబానీ నీతా అంబానీ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈఫిల్ టవర్ ముందు ఇద్దరూ ఫొటోకు ఫోజులిచ్చారు. ఇందుకు సంబంధించిన ఫొటో ప్రస్తుతం వైరల్ అవుతోంది. కాగా, నీతా అంబానీ.. అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ సభ్యురాలు అన్న విషయం తెలిసిందే. బుధవారం జరిగిన 142వ ఐఓసీ సెషన్‌లో నీతా అంబానీ 100 శాతం ఓటింగ్‌తో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికపై ఆమె స్పందిస్తూ 'ఐఓసీ సభ్యురాలిగా తిరిగి ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉంది. ఈ సందర్భంగా ఐఓసీఏ అధ్యక్షుడు థామస్ బాచ్‌తో పాటు సహచర సభ్యులకు కృతజ్ఞతలు. నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను. ఈ ఎన్నిక నా వ్యక్తిగతం కాదు.. ప్రపంచ క్రీడా యవనికపై భారత్ క్రీడాభివృద్ధికి నిదర్శనం. ఈ సందర్భాన్ని ప్రతీ భారతీయునితో పంచుకోవాలనుకుంటున్నాను' అని పేర్కొన్నారు. భారత ఒలింపిక్ సమాఖ్య (ఐఓఏ)తో కలిసి రిలయన్స్ ఫౌండేషన్.. ఒలింపిక్స్ కోసం ప్రత్యేకంగా ఇండియా హౌజ్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.

## అట్టహాసంగా ఒలింపిక్స్ ప్రారంభం

పారిస్ ఒలింపిక్స్ ఆరంభ వేడుకలు అంబరాన్నంటాయి. గతానికి భిన్నంగా, చరిత్రలో ఎన్నడూ లేని రీతిలో సీన్ నది ఒడ్డును తమ దేశ ఘనమైన వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెబుతూ ఫ్రాన్స్ ప్రారంభ వేడుకలను అదిరిపోయే రీతిలో రూపకల్పన చేసింది. భారత కాలమానం ప్రకారం రాత్రి 11 గంటలకు మొదలైన ఆరంభ వేడుకలు ఫ్రాన్స్ రాజధాని పారిస్ నగరం వేదికగా మొదలయ్యాయి. ఫుట్‌బాలర్ జిదానే ఒలింపిక్ టార్చ్ పట్టుకుని పరిగెత్తగా..అతన్ని అనుసరిస్తూ కొంత మంది చిన్నారులు పడవలో ప్రయాణించడంతో ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెరతీసినట్లు అయ్యింది. ఫ్రాన్స్ ప్రధాని ఎమాన్యుయెల్ మక్రాన్, అంతర్జాతీయ ఒలింపిక్ సమాఖ్య(ఐఓసీ) అధ్యక్షుడు థామస్ బాచ్ అతిథులతో పాటు అభిమానులను చేతులు ఊపుతూ మార్చ్‌పాస్ట్‌కు స్వాగతం పలికారు. వివిధ దేశాలకు చెందిన అధ్యక్షులు, ప్రధానులు, పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా హాజరయ్యారు.



ఆరోగ్య ధాత్రి

# వెజిటేరియన్లు అయిన పిల్లలకు ప్రొటీన్ ఎలా? ఎలాంటి ఆహారం పెట్టాలి?

పిల్లల ఎదుగుదలకు ప్రొటీన్ చాలా అవసరం. కానీ శాకాహారులకు సాధారణ ఆహారంలో అది సరిపడినంత దొరకడం కష్టం అంటారు కదా! మరి వెజిటేరియన్లు అయిన పిల్లలు చక్కగా ఎదగాలంటే ఎలాంటి ఆహారం పెట్టాలి. జీడిపప్పు, బాదం లాంటి ఖరీదైనవి కాకుండా మామూలు ఆహారం తినేవాళ్లకు కూడా సరిపోయేలా ఏమైనా పదార్థాలు ఉన్నాయా? తెలుపగలరు.
చ నిర్మాణంలోనూ, దాని పనితీరులోనూ ఇది కీలకపాత్ర పోషిస్తుంది. మన శరీరంలోని సగానికిపైగా ప్రొటీన్ కండరం రూపంలో మిగతాది ఎముక, మజ్జ, చర్మాల్లో ఉంటుంది. 20 దాకా అమైనో యాసిడ్ల సమ్మేళనంగా ఇది తయారైక్కని పౌష్టికాహారం పిల్లల ఎదుగుదలకు అత్యావశ్యకం. అందులోనూ శరీర నిర్మాణానికి ప్రొటీన్ చాలా అవసరం. ప్రతి కణంతే, అందులో 9 ముఖ్యమైన వాటిని మనం ఆహారం ద్వారా తీసుకోవలసిందే.
సాధారణంగా మాంసంలో దొరికే ప్రొటీన్‌లో ఇవన్నీ ఉంటాయి. శరీరం దాన్ని బాగా శోషించుకుంటుంది కూడా. కానీ శాకాహారం విషయంలో ఇలా ఉండదు. ఈ పదార్థాల్లో కొన్ని రకాల అమైనో యాసిడ్లు తక్కువగా దొరుకుతాయి. తృణధాన్యాలు, చిరుధాన్యాలు, పప్పుల సమ్మేళనంగా మన ఆహారాన్ని మలచుకుంటే ఇవన్నీ దొరకడం కష్టమేం కాదు.
ఇందుకోసం, 3:1 నిష్పత్తిలో ధాన్యాలు, పప్పులు కలిపి తీసుకోవాలి. రోజూ పావు లీటరు పాలు దీనికి జోడించాలి. కందులు, పెసలు, ఉలవలు, మినుములు, బఠాణీలు, శనగలు, బొబ్బర్లు, బీన్స్‌లాంటి చిక్కుడు జాతి గింజల్లో ప్రొటీన్ పుష్కలంగా లభిస్తుంది. అలాగే బాదం, పిస్తా, జీడిపప్పు, వాల్‌నట్స్, నువ్వులు, గుమ్మడి, అవిసె గింజల్లో కూడా ఇది అధిక మోతాదులో దొరుకుతుంది.
విభిన్న రకాల రుచికరమైన వంటల రూపంలో వీటిని ఆహారంలో భాగం చేయడం ద్వారా మనం పిల్లలకు కావలసిన ప్రొటీన్‌ని అందించగలుగుతాం.
ఉడికించిన శనగలు, అలసందలు, బొబ్బర్లతో గుగ్గిళ్లు చేసి పెట్టొచ్చు. పెసరట్టు పప్పుల చట్నీ, పెసలు కందులు వేసిన కిచిడీలు, బిసిబేళా బాత్, పచ్చి శనగపప్పు గోధుమపిండితో చేసే పోలెలు కూడా మంచివే.
పనీర్ పులావ్, సోయా పులావ్ లాంటివీ బాగుంటాయి. మొలకెత్తిన గింజలతో చేసే స్టీమ్డ్ టిక్కా, సున్నుండల్లాంటివి బలాన్నిస్తాయి. ఇడ్లీ, దోశల్లోనూ ప్రొటీన్ దొరుకుతుంది.
బతుకమ్మ పండుగకు చేసే రకరకాల సత్తుపొడులు,శనగపప్పు కలిపి చేసే సర్వపిండి



కూడా ఈ కోవలోవే.
పండ్లలో గింజల్ని కలిపి ఇవ్వచ్చు. దానిమ్మ గింజల్లో గుమ్మడి, పుచ్చ లేదా సన్‌ఫ్లవర్ గింజల్లాంటివి కలిపి పెట్టొచ్చు.
గ్లాసెడు పాలల్లో డ్రైఫ్రూట్ పొడి కలిపి, లేదా చిరుధాన్యాలను మొలకెత్తించి బెల్లంతో కలిపిన పొడి కలిపి ఇవ్వచ్చు.
మజ్జిగ, పెరుగు, చల్లచారు కూడా ప్రొటీన్ అందించేవే.



# మధుమేహం ఉన్నవారికి అలర్ట్..

## వర్షాకాలంలో వచ్చే ఈ సమస్యతో పెద్ద ముప్పే..!

వర్షాకాలం వచ్చిందంటే వైరల్ ఇన్ఫెక్షన్లు, దగ్గు, జలుబు సమస్యల గురించి జాగ్రత్తలు తీసుకునేవారు ఎక్కువ. మరికొందరు ఆహారం, నీరు కలుషితం అవుతుందని వాటి నుండి ప్రమాదం రాకుండా జాగ్రత్త పడతారు. అయితే వర్షాకాలంలో చాలా ఎక్కువగా వచ్చే ఇన్ఫెక్షన్ ఒకటి ఉంది. అదే ఫుట్ ఫంగల్ ఇన్ఫెక్షన్. పాదాలు, కాలి వేళ్ల మధ్య ఇన్ఫెక్షన్ వచ్చి ఇది పుండుగా మారి చాలా ఇబ్బంది పెడుతుంది. ఇది సాధారణంగా మెడిసిన్ తీసుకుంటే తొందరగా తగ్గిపోతుంది. కానీ మధుమేహం ఉన్నవారికి మాత్రం ఇది చాలా పెద్ద ముప్పు తెచ్చిపెడుతుందని అంటున్నారు వైద్యులు. దీని గురించి పూర్తిగా తెలుసుకుంటే..
వర్షాకాలంలో రోడ్ల మీద నీరు నిలుస్తుంది. కొన్ని చోట్ల బురద కూడా ఉంటుంది. తప్పనిసరి పరిస్థితులో వీటిలో నడవాల్సి వస్తుంది. దీని కారణంగా కాళ్ల మీద దద్దుర్లు వస్తాయి. కొందరికి ఇన్ఫెక్షన్ కూడా వస్తుంది. సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే పాదల మీద చర్మం పొలుసులుగా మారడం, దుర్వాసన రావడం జరుగుతుంది. ఇన్ఫెక్షన్ వ్యాపిస్తే గోళ్ల చుట్టూ వాపు వచ్చి మరింత ఇబ్బంది పెడుతుంది. దీనికి సకాలంలో వైద్యం చేయకపోతే మధుమేహ రోగులకు చాలా ముప్పు వాటిల్లుతుంది. మధుమేహ రోగులలో గాయాలు, ఇన్ఫెక్షన్లు ఏర్పడితే అవి నయం కావడానికి సాధారణ వ్యక్తుల కంటే ఎక్కువ సమయం పడుతుంది. మధుమేహం కారణంగా గాయానికి ఆక్సిజన్ సరఫరా చాలా నెమ్మదిగా జరుగుతుంది. దీని వల్ల ఎర్రరక్త కణాలు గాయం వరకు వేగంగా వెళ్లలేవు. దీని వల్ల గాయం మరింత పెద్దది కావడం, పుండుగా మారడం, గాయం జరిగిన ప్రాంతంలో ఇన్ఫెక్షన్ పెరిగి కొన్ని సార్లు ఆ ప్రాంతం కుళ్లిపోవడం జరుగుతుంది. ఇలా జరిగితే కాలి వేళ్లు, పాదాలు, కాలు ఇలా కుళ్లిపోయిన భాగాన్ని ఆపరేషన్ చేసి తీసేయాల్సి ఉంటుంది.

### జాగ్రత్తలు..

కాళ్లు ఎక్కువసేపు నీటిలో ఉంచాల్సి వచ్చినా, వర్షం నీటిలో నడిచినా.. ఇంటికి వెళ్లిన తరువాత కాళ్లను శుభ్రంగా కడుక్కోవాలి. తరువాత పొడి బట్టతో తడి లేకుండా తుడుచుకోవాలి.
వర్షాకాలంలో గోళ్లలో ఫంగస్ పేరుకుపోతుంది. ఇది ఇన్ఫెక్షన్ కు కారణం అవుతుంది. అందుకే గోళ్లను కత్తిరించుకోవాలి.
షూస్, సాక్స్ లు ధరించేవారు వాటిని ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలి. వర్షం నీటిలో అవి తడిస్తే ఉతికి బాగా ఆరబెట్టుకోవాలి.
ఇన్ఫెక్షన్లు రాకుండా ఉండటం కోసం యాంటీ బ్యాక్టీరియల్ సోప్ లను కాళ్లు, చేతులు కడుక్కోవడానికి వాడాలి.
(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)



# ఆరోగ్యానికి యోగా!

ప్రస్తుత పరిస్థితుల్లో ఇమ్యూనిటీని బలోపేతం చేసుకోవాలంటే రోజూ యోగా చేయాల్సిందే! యోగాసనాలు ఒత్తిడి కలిగించే హార్మోన్లను నియంత్రించడం ద్వారా రోగనిరోధక వ్యవస్థ బలోపేతం అయ్యేలా చేస్తాయి. రోజూ అరగంట యోగా చేస్తే ఆరోగ్యం మీ వెంటే ఉంటుంది. ఇమ్యూనిటీని పెంచే కొన్ని యోగాసనాలు ఇవి...

### త్రికోణాసనం

భుజాలు, ఛాతీ భాగం, కాళ్లు బలోపేతం అవుతాయి. శరీరం రిలాక్స్ అవుతుంది. ఒత్తిడి తొలగిపోతుంది. రక్తప్రసరణ మెరుగవుతుంది. ఇమ్యూనిటీ పెరగడానికి ఈ యోగాసనం చక్కగా ఉపయోగపడుతుంది. నిటారుగా నిలుచోవాలి. కాళ్లు కాస్త ఎడంగా పెట్టాలి. రెండు అడుగుల దూరం ఉండేలా చూసుకుంటే మరీ మంచిది. మెల్లగా శరీరాన్ని కుడివైపుకు వంచాలి. మోకాళ్లు వంచకూడదు. తరువాత కుడి చేయి నేల మీద ఆనించాలి. ఎడమ చేతిని నిటారుగా పైకి ఎత్తాలి. చూపు ఎడమ చేతి వైపే ఉండాలి. ఎంత సేపు వీలైతే అంతసేపు ఆ భంగిమలో ఉండాలి. తరువాత ఇంకోవైపు చేయాలి. రెండు, మూడుసార్లు ఈ ఆసనం వేయాలి.

### చక్రాసనం

ఈ ఆసనం వల్ల ఊపిరితిత్తులు బలోపేతం అవుతాయి. వెన్ను కండరాలు గట్టిపడతాయి. పొట్ట దగ్గర కొవ్వు కరిగిపోతుంది. వెల్లకిలా పడుకోవాలి. కాళ్లను మలిచి పాదాలు నేలపై ఆనించి పెట్టాలి. చేతులను వెనక్కి తీసుకుని చెవుల పక్కన ఆనించాలి. చేతులపై, పాదాలపై బరువును మోస్తూ శరీరాన్ని పైకి లేపాలి. ఈ భంగిమలో బరువు మొత్తం అరచేతులపై, కాళ్లపై పడుతుంది. ఈ ఆసనం ఎంతసేపు వీలైతే అంతసేపు చేయాలి. తిరిగి నెమ్మదిగా యథాస్థానానికి రావాలి.

### ధనురాసనం

ఈ ఆసనం వేయడం వల్ల రక్తసరఫరా మెరుగవుతుంది. కండరాలు బలోపేతం అవుతాయి. ఊపిరితిత్తుల సామర్థ్యం పెరుగుతుంది. నేలపై బోర్లా పడుకోవాలి. నెమ్మదిగా చేతులను వెనక్కి తీసుకోవాలి. కాళ్లను మోకాళ్ల దగ్గర వంచుతూ వెనక్కి లేపాలి. చేతులతో పాదాల దగ్గర పట్టుకోవాలి. గట్టిగా శ్వాసను పీల్చుతూ చేతులతో కాళ్లను లాగాలి. తలను, ఛాతీ భాగాన్ని వీలైనంత పైకి లేపాలి. ఈ ఆసనంలో శరీరం ధనస్సులా వంగాలి. ఆ భంగిమలో ఎంతసేపు వీలైతే అంత సేపు ఉండాలి. తరువాత నెమ్మదిగా సాధారణ స్థితికి రావాలి. ఈ ఆసనాన్ని రెండు, మూడుసార్లు చేయాలి.

### పశ్చిమోత్తానసనం

పొట్ట దగ్గర కొవ్వు కరగడానికి ఈ ఆసనం ఉపయోగపడుతుంది. జీర్ణశక్తిని పెంచుతుంది. వెన్నుకండరాలు బలోపేతం అవుతాయి. కాళ్లు చాపి, దగ్గరగా పెట్టి రిలాక్స్‌గా కూర్చోవాలి. నెమ్మదిగా రెండు చేతులు పైకెత్తి శ్వాసను గట్టిగా పీల్చి ముందుగా వంగాలి. మోకాళ్లు వంగకుండా చేతులతో కాలి వేళ్లను అందుకోవాలి. కాసేపు అదే భంగిమలో ఉండి తిరిగి యథాస్థానానికి చేరుకోవాలి.

### శలభాసనం

ఈ ఆసనంతో బలహీనత, నిస్సత్తువ దూరమవుతాయి. ఒత్తిడి దూరమవుతుంది. శరీరం తేలికవుతుంది. ఇమ్యూనిటీ పెరుగుతుంది. నేలపై బోర్లా పడుకోవాలి. పొట్ట, ఛాతీ భాగం నేలను తాకుతూ ఉండాలి. కాళ్లు చాపి పెట్టుకోవాలి. మోకాళ్ల దగ్గర వంచకూడదు. తరువాత నెమ్మదిగా రెండు కాళ్లు పైకి లేపాలి. అదే సమయంలో తల భాగం పైకి లేపాలి. ఛాతీ భాగం ఎంత వీలైతే అంత పైకి లేపాలి. ఈ భంగిమలో కనీసం పది సెకన్ల పాటు ఉండాలి. నెమ్మదిగా యథాస్థానానికి రావాలి.

### బకాసనం

తల, మెడ భాగాలకు రక్తప్రసరణ మెరుగవుతుంది. శ్వాసక్రియ రేటు పెరుగుతుంది. వెన్ను బలోపేతం అవుతుంది. జీర్ణశక్తి పెరుగుతుంది. కాళ్లపై కూర్చుని రెండు చేతులు నేలపై ఆనించాలి. నెమ్మదిగా చేతులపై బరువును మోస్తూ, బ్యాలెన్స్‌ను నియంత్రించుకుంటూ కాళ్లు పైకి లేపాలి.ఎంతసేపు ఉండగలిగితే అంతసేపు భంగిమలో ఉండాలి.

### విపరీత కరణి

నరాల వ్యవస్థకు సాంత్వన చేకూరుతుంది. ఇమ్యూనిటీ బలోపేతం కావడానికి ఈ ఆసనం సహాయపడుతుంది. తలనొప్పి, ఒత్తిడి దూరమవుతాయి. వెల్లకిలా పడుకోవాలి. కాళ్లు రెండు నెమ్మదిగా పైకి లేపాలి. 90 డిగ్రీల కోణంలో ఉండేలా కాళ్లను పెట్టాలి. మోకాళ్లు వంగకూడదు. అరచేతులు నేలపై అనించి ఉండాలి. ఎంతసేపు వీలైతే అంత సేపు భంగిమలో ఉండి నెమ్మదిగా యథాస్థానానికి రావాలి.

# ఈ 5 ట్రిక్స్ ఫాలో అయితే చాలు..
# వాకింగ్ లో ఎక్కువ కేలరీలు బర్న్ చేయవచ్చు..!

వాకింగ్ నేటి కాలపు అత్యుత్తమ వ్యాయామం అనడంలో అతిశయోక్తి లేదు. ఇది గుండె ఆరోగ్యం నుండి కీళ్లను బలంగా ఉంచడం వరకు ఎన్నో రకాలుగా ప్రయోజనాలు చేకూర్చుతుంది. ఈ కారణంగా ప్రతి రోజూ వాకింగ్ ను తమ విధిగా మార్చుకున్న వారు చాలా మందే ఉన్నారు. వీరిలో బరువు తగ్గాలనే కారణంతో వాకింగ్ చేసేవారు ఎక్కువ. వాకింగ్ ద్వారా కేలరీలు బర్న్ అయితే బరువు కూడా తగ్గుతారు. అయితే సాధారణంగా అందరూ చేసే వాకింగ్ లోనే 5 టిప్స్ ఫాలో అవ్వడం వల్ల సాధారణం కంటే ఎక్కువ కేలరీలు బర్న్ అవుతాయి. ఆ టిప్స్ ఏంటో తెలుసుకుంటే..

### వేగం..

వాకింగ్ చేసేటప్పుడు వేగాన్ని దృష్టిలో ఉంచుకోవాలి. చురుగ్గా నడవడం వల్ల గంటకు ఈజీగా 5 నుండి 6 కిలోమీటర్లు నడవచ్చు. ఇది హృదయ స్పందన రేటును పెంచుతుంది. కండరాలకు పని పెడుతుంది. దీని వల్ల కేలరీలు బర్న్ కావడమే కాదు.. జీవక్రియ కూడా మెరుగుపడుతుంది. రోజంతా శరీరం చురుగ్గా ఉండటంలో సహాయపడుతుంది. వాకింగ్ చేసేటప్పుడు చేతులను ముందుకు వెనక్కు స్వింగ్ చేయడం వల్ల మరింత మంచి ఫలితాలు ఉంటాయి.

### పొజిషన్..

నడిచేటప్పుడు పొజిషన్ గమనించుకోవడం చాలా ముఖ్యం. శరీరాన్ని నిటారుగా ఉంచి ముందుకు చూస్తూ నడవాలి. భుజాలు, వీపు వంచేసి చేతులను వేలాడగదీస్తూ నడిస్తే ప్రయోజనం ఉండదు. ఇది కండరాల సామర్థ్యాన్ని మెరుగుపరచదు.



అదే నిటారుగా నడిస్తే వీపు, భుజాలు మాత్రమే కాకుండా కాళ్లు, పాదాలు, చీలమండలు కూడా ఒక ఫర్ఫెక్ట్ మోడ్ లోకి వస్తాయి. ఇలా నడిస్తే శరీరంలో కేలరీలు బాగా ఖర్చు అవుతాయి.

### సాఫీగా వద్దు..

నడిచేటప్పుడు సాఫీగా ఉన్న ప్రదేశంలో నడవకండి. దీనికి బదులు ఎత్తు, పల్లం ఉన్న ప్రాంతాలను ఎంపిక చేసుకోండి. ఇది శరీరానికి మంచి వ్యాయామాన్ని ఇస్తుంది. ఎత్తు ఉన్న ప్రాంతంలో నడిచేటప్పుడు కండరాలకు శ్రమ పెరుగుతుంది. కేలరీలు బాగా ఖర్చు అవుతాయి. పల్లం ఉన్న ప్రాంతాలకు రాగానే కండరాలకు పని తగ్గుతుంది. అవి కొద్దిసేపు రిలాక్స్ అవుతాయి. అదే విధంగా శరీరం బాగా బ్యాలెన్స్‌గా మారుతుంది.

### టెక్నాలజీ...

టెక్నాలజీని ఆరోగ్యపరమైన విషయాల కోసం వాడుకోవాలి. ఇప్పట్లో ప్రతి స్మార్ట్ ఫోన్, స్మార్ట్ వాచ్ లో వాకింగ్ స్టెప్ కౌంట్ ఉంటుంది. చాలా రకాల ఫిట్ నెస్ యాప్ లు కూడా ఉన్నాయి. గూగుల్ ఫిట్ లాంటి ట్రాకింగ్ చిట్కాలు ఫాలో అవ్వాలి. హార్ట్ పాయింట్స్ ను గమనించుకోవాలి. రోజూ ఎన్ని అడుగులు వేయాలో.. ఎంత సమయంలో గోల్ ను చేరుకుంటున్నారో, ఎన్ని కేలరీలు ఖర్చు అవుతున్నాయో వీటిలో చూసుకోవచ్చు. ఇది ఆరోగ్యం మెరుగ్గా ఉంచుకోవడంలో సహాయపడుతుంది.

### హైడ్రేట్..

వాకింగ్ చేసే వారు హైడ్రేట్ గా ఉండాలనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. వాకింగ్ కు కొన్ని నిమిషాల ముందు నీరు, కొబ్బరి నీరు, గ్లూకోజ్ వాటర్ వంటివి పుష్కలంగా తాగాలి. ఒక్కరే దూరంగా వాకింగ్ వెళ్తుంటే మీ వెంట ఒక చిన్న సిప్పర్ బాటిల్, అందులో నీళ్లు లేదా నిమ్మరసం నీళ్లు వంటివి ఉంచుకోవాలి. వాకింగ్ మధ్యలో అలసటగా అనిపిస్తే చిన్న బ్రేక్ తీసుకుని నీటిని తాగి మళ్లీ కొనసాగించవచ్చు. ఇది కేలరీలు బర్న్ చేయడానికి మరింత గొప్పగా సహాయపడుతుంది.
(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)

# చిన్న వయసులోనే పెద్ద వారిలా కనబడుతున్నారా?
# ఈ నాలుగు అలవాట్లే కొంప ముంచుతున్నాయ్..!

వయసు కాలంతో పాటూ పెరుగుతూ ఉంటుంది. దీని వల్లే ఎలాంటి వారు అయినా వృద్ధాప్యాన్ని తప్పించుకోలేరు. కానీ కొందరు ఆహారం, జీవనశైలి జాగ్రత్తలు తీసుకుంటూ వయసు పెరిగినా సరే కుర్రాళ్లలా ఉత్సాహంగా , ఆరోగ్యంగా ఉంటారు. ఒకసారి పెద్దవాళ్లను గమనిస్తే అన్ని పనులు చేసుకుంటూ చురుగ్గా ఉంటారు. ఎంత దూరం అయినా ఆయాసపడకుండా చలాకీగా నడుస్తుంటారు. కానీ ఇప్పటి తరం వాళ్లు మాత్రం 30,40 ఏళ్లకే చాలా వయసైపోయినట్టు ఫీలవుతుంటారు. ఏ పనినీ చురుగ్గా చెయ్యలేరు. పైపెచ్చు కాళ్ల నొప్పులు, నడుము నొప్పులు, అలసటతో పాటూ చాలా అనారోగ్య సమస్యల గురించి ప్రస్తావిస్తుంటారు. అయితే ఈ సమస్యలకు రోజువారీ జీవితంలో ఉన్న 4 అలవాట్లే కారణమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అవేంటో తెలుసుకుంటే..

### ఆహారం..

చర్మం ముడుతలు పడటం, జుట్టు బూడిద రంగులోకి మారడం, శరీరంలో శక్తి తగ్గినట్టు ఉండటం వృద్ధాప్యం లక్షణాలు. ఇవి ఇప్పట్లో 30,40 ఏళ్ల మధ్య ఉన్నవారిలో కూడా కనిపిస్తున్నాయి. తీసుకునే ఆహారం చర్మాన్ని ప్రభావితం చేస్తుంది. చక్కెర ఎక్కువగా ఉన్న ఆహారం తీసుకోడం వల్ల శరీరం లోపలి కణాల జీవితం చాలా తొందరగా ముగుస్తుంది. ఇది మాత్రమే కాకుండా అనారోగ్యకరమైన ఆహారాలు తీసుకోవడం వల్ల ఊబకాయం, మధుమేహం, గుండె జబ్బులు వంటి సమస్యలు కూడా వస్తాయి.
అందుకే ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. సమతుల్య ఆహారం, పోషకాలు అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలి. పండ్లు, కూరగాయలు, ప్రొటీన్ అధికంగా ఉండే ఆహారాలు తీసుకుంటే ఆరోగ్యంగా, యవ్వనంగా ఉండవచ్చు.

### అలవాట్లు..

చాలామందికి ధూమపానం, మద్యపానం అలవాట్లు ఉంటాయి. వీటిని నేటి తరం వారు ఫ్యాషన్ లో భాగం చేశారు. ధూమపానం చర్మాన్ని దెబ్బతీస్తుంది. గుండె జబ్బులు, ఊపిరితిత్తుల క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది. మద్యపానం కాలేయానికి హాని కలిగిస్తుంది. ఇలాంటి వారి చర్మం, శారీరక స్థితి సాధారణ వ్యక్తుల కంటే ఎక్కువ వయసు ఉన్నట్టు కనిపిస్తుంది.

### శారీరక శ్రమ..

ఎక్కువసేపు కూర్చోవడం, ఎక్కువగా కూర్చుని చేసే వల్ల దీర్ఘకాలిక వ్యాధులు



వస్తాయి. మానసికంగా అలసిపోయేవారి శరీరం తొందరగా వృద్ధాప్యానికి లోనవుతుంది. ఇది ఊబకాయం, గుండెజబ్బులు, మానసిక అనారోగ్యం ప్రమాదాన్ని పెంచుతుంది.
క్రమం తప్పకుండా రోజూ అరగంట నుండి గంట సేపు వ్యాయామం చేస్తుండాలి. నడక, సైక్లింగ్,యోగా వంటివి భాగం చేసుకోవాలి.

### ఒత్తిడి..

నేటికాలం వారు ఎక్కువగా ఒత్తిడితో కూడిన జీవితాన్ని గడుపుతున్నారు. దీనివల్ల ఒత్తిడి హార్మోన్ అయిన కార్టిసాల్ విడుదల అవుతుంది. ఇది ఇతర వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది.
ఒత్తిడి హార్మోన్ ను నియంత్రించాలంటే ధ్యానం,యోగా చక్కని పరిష్కారాలు. అలాగే రోజులో వీలైనంత ప్రశాంతంగా, నవ్వుతూ ఉండటానికి ప్రయత్నించాలి. ఇది వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదింపజేస్తుంది.
(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)

# టమోటా జ్యూస్‌తో చెడు కొలెస్ట్రాల్‌కు చెక్.. మనో ఉల్లాసం కూడా..!



ఇప్పుడు ప్రతి ఒక్కరి జీవితం ఉరుకులు పరుగులే.. దీంతో రోజువారీ జీవనశైలిలోనూ, ఆహార అలవాట్లలోనూ మార్పులతో పలు సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇటువంటి సమస్యల్లో కొలెస్ట్రాల్ ఒకటి. కొలెస్ట్రాల్ పెరగడం వల్ల హృద్రోగ సంబంధ సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. గుండెపోటు రావడం గానీ, రక్తనాళం లోపల కొలెస్ట్రాల్ పెరగడం వల్ల శరీరంలోని వివిధ భాగాలకు రక్త ప్రసరణ మందగిస్తుంది. దీంతోపాటు శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరిగిపోవడంతో కండ్లు, చర్మంతోపాటు ఇతర అవయవాలు దెబ్బ తినవచ్చునని వైద్య నిపుణులు చెబుతున్నారు. కనుక ప్రతి ఒక్కరూ కొలెస్ట్రాల్ ను అదుపులో పెట్టుకోవడం చాలా అవసరం అని వైద్యులు అంటున్నారు. కొలెస్ట్రాల్ నియంత్రణకు రోజువారీగా వ్యాయామం చేయడంతోపాటు మంచి ఆహారం కూడా తీసుకోవాలి.
ఇప్పుడు 30 ఏండ్లలోపు యువత కూడా గుండె పోటు సమస్యలు ఎదుర్కొంటున్నారు. కొలెస్ట్రాల్ పెరగడం వల్ల చాతిలో నొప్పి వస్తూ ఉంటుంది. ఇది ఊబకాయానికి.. అటుపై గుండెపోటుకు దారి తీస్తుంది. ఇటువంటి పరిస్థితులను అధిగమించడానికి ఈ జ్యూస్ చక్కని పరిష్కార మార్గం అని అంటున్నారు. శరీరంలో పెరిగిపోతున్న చెడు కొలెస్ట్రాల్‌ను కరిగించడానికి టమోటాలు చాలా బాగా ఉపకరిస్తాయని చెబుతున్నారు. టమోటాల్లో ఏ విటమిన్, కాల్షియం, గామ్మా ఎమైనోబుట్రియక్ యాసిడ్ వంటి మినరల్స్ ఉంటాయి. టమోటాల్లో ఉండే నీరు, మినరల్స్ వల్ల.. టమోటాలతో తయారు చేసిన జ్యూజ్ తాగడం వల్ల కొలెస్ట్రాల్ అదుపు చేయొచ్చు. హృద్రోగ సమస్యలు నివారించడంతోపాటు మానసికంగా ఉల్లాసం కలుగుతుందని, ఆరోగ్యం మెరుగవుతుందని వైద్య నిపుణులు అంటున్నారు. రోజూ ఒక కప్పు టమోటా రసం తాగితే శరీరంలో పది శాతం కొలెస్ట్రాల్ కంట్రోల్ చేయొచ్చు. టమోటాలోని యాంటీ యాక్సిడెంట్ 'లైకోపిన్'.. కొలెస్ట్రాల్ ను కంట్రోల్ చేయడంలో బాగా ఉపకరిస్తుందని ఓ అధ్యయనంలో తేలింది. ఒక రోజు 25 మి.గ్రా కంటే ఎక్కువ లైకోఫిన్ తీసుకుంటే శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గడంతోపాటు మంచి కొలెస్ట్రాల్ కూడా పెరుగుతుందని ఆ అధ్యయనం సారాంశం. కొన్ని టమోటాలు, నీటిని కలిపి మిక్స్ చేసి తాగాలి. అందులో ఉప్పు గానీ, చక్కెర గానీ కలుపకుండా తాగాలి. టమోటా సూప్ చేసుకుని తాగితే చాలా మంచిదని వైద్య నిపుణులు అంటున్నారు.

# నేటిధాత్రి TELUGU DAILY

నిష్పక్షపాత వార్తా నిజమాపం

వసంతాల అక్షరోద్యమం

20 YEARS ANNIVERSARY








ఆదివారం 28-07-2024 పేజీ : 14 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 20 సంచిక : 100 రూ.॥ 6.00





# వ్యాపారం బంగారం!

## ధర తగ్గిందా... ధర అమ్మకం పెరిగిందా!




- బంగారం తగ్గుదల నిజమా!
- సుంకం తగ్గిస్తే తగ్గిందెంత!
- ఈ పదేళ్లలో పెరిగిందెంత!
- ఆ వ్యత్యాసంతో పోలిస్తే ఊరట ఎంత!
- ఎన్డీయే అధికారంలోకి వచ్చిన నాడు 20 వేలు.
- పదేళ్లలో పెరిగింది నాలుగు రెట్లు!
- సుంకం తగ్గిస్తే జరిగిన మేలు 3 వేలు!
- లాభం ఎవరికి! నష్టం ఎవరికి!!
- ట్రేడింగ్ వర్గాలు చెబుతున్న మాటలేమిటి!
- వాస్తవ పరిస్థితులు ఎలా వున్నాయి!
- వేలకు వేలు తగ్గితే వ్యాపారాలకు ఇబ్బంది వుండదా!
- బంగారం మీద లాభం లేకుండా అమ్మకాలుంటాయా!

హైదరాబాద్,నేటిధాత్రి: సామాన్యుల జీవితాలలో బంగారం ఒక అందని ద్రాక్ష. సంపన్నుల జీవితాలకు బంగారం ఒక సంపద. సామాన్యుడు ఎంత కష్టపడినా సంపాదనలో రూపాయి ఆదా కాని రోజులివి. ఇలాంటి సమయంలో ధరలు తగ్గుతాయని, సుంకాలు తగ్గించామని చెప్పడం కొనుగోలు పెంచాలన్న తపనే తప్ప మరొకటి కాదు. పేద ప్రజలకు అందుబాటులో కి తెచ్చిన దాంట్లో నిజం లేదు. సుంకం తగ్గిందని జనాలు ఎగబడినా అంతర్జాతీయ మార్కెట్ పేరుతో పైసాకు పైసా వసూలు చేసే వ్యాపారుల తగ్గించి అమ్మకాలు చేయడం అంటే ఒంటె పెదవులకు నక్క ఆశపడినట్లే వుంటుంది. కూలీ ధర రూపాయి కూడా పెరగని, నిత్యం పెరుగుతున్న ధరలతో సతమతమౌతున్న సగటు వ్యక్తి జీవితంతో బంగారం ఆటలాడుకుంటోందంటే అతిశయోక్తి కాదు. పాలకులు ఎప్పుడూ ఎటువైపు నిలుస్తారని ప్రశ్నిస్తే ఎవరైనా టక్కున చెప్పే సమాధానం ఒక్కటే...సంపన్నులకు మేలు చేసే పాలకులే తప్ప పేదలకు న్యాయం చేసే పాలకులు ఎప్పుడూ వుండరు. పైకి మాత్రం పేదల గురించి, పేదరికం గురించి రాజకీయ నాయకులు, పాలకులు గొప్పగా చెబుతారు. పేదల జీవితాలు బంగారు మయం చేస్తామంటారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ప్రజలు ఇదే మాట వినీవినీ విసిగిపోయారు. గత పదేళ్లలో మన దేశ ప్రగతి ఎంత మేర పెరిగిందంటే కాగితాలపై లెక్కలు గొప్పగా వుంటాయి. క్షేత్ర స్థాయిలో ప్రజల జీవితాలు దుర్భరంగా వుంటాయి.

సరిగ్గా పదేళ్ల క్రితం దేశ ఆర్థిక పరిస్థితికి ఇప్పటికీ ఎంతో తేడా వుంది. పురోగతి ఎంతో వేగవంతమైంది. ఇది పాలకులు చెప్పే మాట. ట్రిలియన్ డాలర్ల ఎకానమీలో పైపైకి ఎగబాకుతున్నామని ఓ వైపు చెబుతారు. దేశంలో ఇప్పటికీ 85 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నామని ప్రకటిస్తారు. దేశం అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన నుంచి అభివృద్ధి చెందిన దేశాలతో సమానంగా నిలుస్తుందంటున్నా పేదరికం ఇంకా ఎందుకు పెరుగుతోంది! ఉపాధి అవకాశాలు ఎందుకు సన్నగిల్లితున్నాయి. సగటు వ్యక్తి జీవన ప్రమాణాలు ఎందుకు పడిపోతున్నాయి. ఇవి అడిగే రాజకీయ నాయకులు ఎవరూ వుండరు. ప్రతి పక్షంలో వున్నప్పుడు ఒక మాట. పాలక పక్షం కాగానే మరో మాట. ఎన్నికల ముందు ఒక మాట. గెలిచాక మరో మాట. ఎన్నికల ముందు పేదల జపం. ఎన్నికలయ్యాక సంపన్నులతోనే సహవాసం. ఇంతకన్నా చెప్పుకోవడానికి గొప్పగా లేని రాజకీయంలో పేదల ఎప్పుడూ సమిధలే..అందుకే ఈ కష్టాలు. వ్యాపారం బంగారంగానే ఎప్పుడూ సాగుతుంది. మన దేశంలో ధర ఎప్పుడు తగ్గుతుందా! కొనుగోలు చేసుకుందామని ఆశపడే మధ్యతరగతి లేదు. బంగారం ధరలు సగానికి పైగా తగ్గినా కొనుగోలు స్థమత వారిలో లేదు. ఇప్పుడు బంగారం మీద సుంకం తగ్గించిన ప్రభుత్వం పేద ప్రజల మీద ప్రేమతో కాదు. అమ్మకాలు లేక మురిగిపోతున్న నిల్వలను వదిలించుకోవాలనుకుంటున్న వ్యాపారుల కోరిక మేరకు జరిగింది. అంతే గాని ప్రజల మీద కేంద్ర ప్రభుత్వానికి పుటుక్కున ప్రేమ పుట్టుకొచ్చి కాదు. మనం బాగా గమనిస్తే దశాబ్ద కాలం క్రితం వరకే బంగారం లెక్కలు పరిగణలోకి తీసుకుందాం.

2014 బంగారం ధర రూ. 20 వేలు వుంది. ఈ పదేళ్లలో బంగారం ధర విపరీతంగా పెరిగిపోయింది. దాదాపు నాలుగు రెట్లు పెరిగింది. ఇక 2000 సంవత్సరంలో బంగారం ధర కేవలం రూ. 4వేలు వుండేది. పదిహేను సంవత్సరాలలో అది అపుడింత, అప్పుడింత అన్నట్లు పెరిగేది. కానీ ఇప్పుడు ఇష్టానుసారం ఎప్పుడూ పెరుగుతూ, అప్పుడప్పుడు తీపి రుచి చూసినట్లు తగ్గుతుంది. కాదు తగ్గించినట్లు ప్రకటిస్తారు. మరుసటి రోజే పెంచేస్తారు. తగ్గించిన రోజు స్టాక్ లేదంటారు. ఇదంతా మార్కెట్‌ను గుప్పిట్లో పెట్టుకొని లక్షల రూపాయల వ్యాపారం సాగించే బులియన్ మార్కెట్ చేసే మాయాజాలం. ఇవన్నీ సామాన్యుడి అవసరం లేదు. తెలియవు. ఇప్పుడున్న పరిస్థితులలో బంగారం కొనాలన్న ఆలోచన చేయడం లేదు. పైగా ఒక వేళ ఏళ్ల తరబడి దాచుకున్న సొమ్ముతో బంగారం కొనుగోలు చేసుకున్నా కొత్త చట్టాలు బయపెడుతున్నాయి. ఇప్పుడున్న పరిస్థితులలో బంగారం కొనుగోలు చేస్తున్నారంటే సంపాదనా పరులు బ్యాంకులను నమ్ముకోలేక బంగారం కొనుగోలు చేస్తున్నారు. దేశంలో ఇప్పటివరకు వున్న రియల్ రంగం ఒక్కసారిగా కుదేలైంది. చిరువ్యాపారాలు కనుమరుగౌతున్నాయి. బంగారం కొనుగోలు చేసే వాళ్లు లేకపోతున్నారు. దాంతో కేంద్రం పేదల మీద ప్రేమ కురిపించింది. మన లోతుగా ఆలోచిస్తే బంగారం విషయంలో కేంద్ర ప్రభుత్వం పిల్లి మొగ్గలు వేసిందనే చెప్పాలి. మొదట్లో బంగారం కొనుగోలుపై నిఘా పెంచింది. కొనుగోలు దారులైన వాళ్లు టాక్స్‌లు ఎగ్గొట్టి బంగారం కొనుగోలు చేసి తప్పించుకుంటున్నారన్న నిర్ణయానికి వచ్చింది. తప్పు చేశామని భావించి మళ్ళీ బంగారు బాండ్ల పథకం తెచ్చింది. అదీ సఫలీకృతం కాలేదు. ఇప్పుడు బంగారం కొనుగోళ్ళ మీద తీవ్ర ప్రభావం పడుతోంది. బులియన్ మార్కెట్ తలకిందులౌతోంది. తాజాగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ తో స్టాక్ మార్కెట్ నష్టాలతో ముగిసింది. ఇది పైకి చెప్పే మాట. ఇక్కడ రెండు తిరకాసు అంశాలుంటాయి. స్టాక్ మార్కెట్ దూసుకుపోతే సామాన్యుడికి ఒరిగేదేమీ వుండదు. దేశమంతటా ఒకే పన్ను విధానం అమలు చేస్తున్నారన్న భ్రమలో ప్రజలను నెట్టేస్తున్నారు. కానీ అది వాస్తవిక దృక్పథంలో అమలు కావడం లేదు. అదే నిజమైతే బంగారం, వెండి ధరలు రాష్ట్రానికో రకంగా ఎందుకుంటున్నాయి. వీటిని ఎవరూ పట్టించుకోరు. అడిగే తీరిక ఎవరికీ లేదు. సమాధానం చెప్పాల్సిన వాళ్లు చెప్పరు. ఇటీవల ఓ విషయం వెలుగులోకి వచ్చింది. దేశంలో గతంలో వ్యాపారులు చెల్లించే ఆదాయ పన్ను ఎక్కువగా వుండేది. గతంలో ముప్పై ఐదు శాతానికి పైగా వుండేవి. వ్యక్తిగత ఆదాయ పన్నుల శాతం తక్కువగా వుండేది. ఇప్పుడు వ్యాపార వర్గాలు చెల్లిస్తున్న ఆదాయ పన్ను కన్నా వ్యక్తిగత ఆదాయ పన్ను విపరీతంగా పెరిగింది. అంటే వ్యక్తిగత ఆదాయ పన్ను విషయం మార్పులు తెచ్చి పన్నులు పెంచారు. వ్యాపార వర్గాల పన్నులు తగ్గించారు. వ్యక్తిగత ఆదాయ పన్నుల వసూలు గణనీయంగా వసూలు చేస్తున్నారు. ఇలాంటి సమయంలో సామాన్యుల జీవితాలు కుదేలౌతున్నాయే తప్ప వికసించడం లేదు.

కేంద్ర ప్రభుత్వం గొప్పగా వికసిత భారత్ అని చెబుతున్న మాట డొల్ల అన్నది ఇక్కడే తేలిపోతోంది. కాలం మారుతున్నా కొద్ది ధరలు పెరగడం సహజం. కానీ అవి విపరీతంగా పెరగడం పాలకుల నిర్లక్ష్యం కనిపిస్తుంది. ప్రజల మీద పన్నుల బారం వడ్డన కనిపిస్తుంది. సగటున నెలకు రూ.20 వేలు సంపాదించుకునే వ్యక్తి ఆదాయంలో సగం ఇంటి కిరాయిలకే సరిపోతోంది. నిత్యావసరాల కొనుగోలుకు మిగతా సొమ్ము ఆవిరౌతోంది. పిల్లల స్కూల్ ఖర్చులు, ఆరోగ్య సమస్యలకు ఖర్చులు అదనం. అంటే అప్పులు. వాటిని పెంచుకుంటూ పోతున్నారు. రుణ గ్రస్థులౌతున్నారు. ఇప్పటికీ మన దేశంలో 80 శాతం మహిళల మీద కనీసం గ్రాము బంగారం లేని వాళ్లున్నారు. చాలీ చాలని కూలీతో అర్ధాకలితో జీవితం సాగిస్తున్నారు. ఇలాంటి వారి జీవితాలను ప్రభావితం చేయాల్సిన పాలకులు వ్యాపార వర్గాల మేలు కోరుకుంటూ పోతున్నాయి. వారికి కొమ్ము కాస్తున్నాయి. సగటు వ్యక్తి జీవితాలు త్రిశంకు స్వర్గంలో వేలాడుతున్నాయి. ఇలాంటి సమయంలో కూడా బంగారం ధరలు తగ్గితే మేలు జరిగేది ట్రేడింగ్ వర్గాలకే కాని సామాన్యులకు కాదు. నిజం మాట్లడడానికి ఎవరికీ నోరు రాదు. ఆర్థిక నిపుణులకు ఇవి పట్టవు. ధర తగ్గిందా...అమ్మకం పెరిగిందా! అనేది చెప్పడానికి పెద్ద చదువులు అవసరం లేదు. ట్రేడ్ మార్కెట్ గురించి పెద్దగా అవగాహన అవసరం లేదు. కానీ పాలకులు ఎప్పుడూ మసిపూసి మారేడు కాయ చేస్తారు. బంగారం తగ్గుదల నిజమా! మనం నమ్మాల్సిన విషయమేనా! రూపాయి వస్తువు అర్థ రూపాయికి వస్తే సగటు వ్యక్తి తగ్గుదల అనుకుంటాడు. అంతే కానీ రూపాయిలో పైసా తగ్గితే సామాన్యులకు అందుబాటులోకి వచ్చినట్లు కాదు. వారి కలలు నెరవేరేవి కాదు. అందుకే సుంకం తగ్గిస్తే తగ్గిందెంత! అన్న దానిపై గొప్పలు చెప్పుకుంటే మధ్య తరగతి వాళ్లకు చెప్పులు కూడా మిగలవు. ఈ పదేళ్లలో పెరిగిందెంత!ఆ వ్యత్యాసంతో పోలిస్తే ఊరట ఎంత? అన్న దానికి పొంతన లేదు. లాభం ఎవరికి! నష్టం ఎవరికి!! అని చెప్పడానికి ట్రేడింగే తెలియాల్సిన అవసరం లేదు. నిరక్షరాస్యులు కూడా చెప్పగలరు. వాస్తవ పరిస్థితులు చెప్పే ధైర్యం పాలకులకు ఎప్పుడూ వుండదు. అందుకే వేలకు వేలు తగ్గితే వ్యాపారాలకు ఇబ్బంది వుండదా!
బంగారం మీద లాభం లేకుండా అమ్మకాలుంటాయా! అన్నది సామాన్యులకు తెలియదా!!

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి


Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999